కర్నాటక ప్రభుత్వం

# తెలుగు మంజరి

## ప్రథమభాష - తెలుగు

## Telugu First Language

# 9

**తొమ్మిదవ తరగతి**

**Ninth Standard**

భాగం- 1

పరిష్కృత ప్రతి

**(Revised)**

**KARNATAKA TEXT BOOK SOCIETY (R)**
6th Cross, Malleshwaram
Bangalore - 560 003.

©KTBS NOT TO BE REPUBLISHED

# Preface

The Textbook Society, Karnataka has been engaged in producing new textbooks according to the new syllabi which in turn are designed on NCF - 2005 since June 2010. Textbooks are prepared in 12 languages: seven of them serve as the media of instruction. From standard 1 to 4 there is the EVS, mathematics and 5th to 10th there are three core subjects namely mathematics, science and social science.

**NCF - 2005 has a number of special features and they are:**

- connecting knowledge to life activities
- learning to shift from rote methods
- enriching the curriculum beyond textbooks
- learning experiences for the construction of knowledge
- making examinations flexible and integrating them with classroom experiences
- caring concerns within the democratic policy of the country
- making education relevant to the present and future needs
- softening the subject boundaries-integrated knowledge and the joy of learning
- the child is the constructor of knowledge

The new books are produced based on three fundamental approaches namely.

Constructivist approach, Spiral approach and Integrated approach.

The learner is encouraged to think, engage in activities, master skills and competencies. The materials presented in these books are integrated with values. The new books are not examination oriented in their nature. On the other hand, they help the learner in the all round development of his/her personality; thus help him/her become a healthy member of a healthy society and a productive citizen of this great country, India.

The most important objectives of teaching language are listening, speaking, reading, writing and reference work. These skills have been given a lot of importance in all the language textbooks. Along with the inculcation of these

@KTBS NOT TO BE REPUBLISHED

skills, fundamental grammar, opportunities for learners to appreciate beauty and imbibe universal life values have been integrated in language textbooks. When learners master these competencies, they would stop studying textbooks for the sake of passing examinations. In order to help learners master these competencies, a number of paired and group activities, assignments and project work have been included in the textbooks. It is expected that these activities would help learner master communicative skills. Ultimately, it is expected that students master the art of learning to learn and make use of these competencies in real life.

The Textbook Society expresses grateful thanks to the chairpersons, writers, scrutinisers, artists, staff of DIETs and CTEs and the members of the Editorial Board and printers for helping the Textbook Society in producing these textbooks. A few works of some writers and poets have been included in these textbooks. The Textbook Society is extremely grateful to them for giving their consent for the inclusion of these pieces in the textbooks.

**Nagendra Kumar**
Managing Director
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

**Prof G S Mudambadithaya**
Coordinator
Curriculum Revision and Textbook Preparation
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

@KTBS
NOT TO BE REPUBLISHED

# ముందుమాట

దేశకాల పరిస్థితుల్లో శరవేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రపంచీకరణ మన మాటల్ని, ఆలోచనల్ని, చేతల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఈ నేపథ్యంలో విద్యావిధానంలో కూడా కొత్త కొత్త మార్పులు చోటు చేసుకోవడం సహజమూ, అనివార్యమూనూ. జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం [NCF] 2005 విద్యార్థుల్ని ఉత్తమ పౌరులుగా, ఆదర్శమూర్తులుగా తీర్చిదిద్దేందుకు వీలైన రీతుల్లో మార్గదర్శక సూత్రాల్ని నిర్దేశించింది. కాగా పాఠాల ఎన్నికలో, అభ్యాసాల రూపకల్పనలో ఎన్నెన్నో కొత్త పద్ధతుల్ని సూచించింది. తెలుగు మంజరి పాఠ్య పుస్తక రచనా సమితి సభ్యులు ఈ దిశలో చిత్తశుద్ధితో పనిచేశారు.

ఈ పుస్తకంలోని పాఠాలు జీవితానికి దగ్గరగా వాస్తవికతతో కూడివున్నాయి. మనిషిని సన్మార్గంలో ఆలోచించేలా, నడిచేలా ప్రేరేపిస్తాయి. జీవితంలోని వైవిధ్యాన్ని, వైశిష్ట్యాన్ని చాలా బాగా పరిచయం చేసేలా పాఠాలు రూపొందించాం. ఈ పాఠాలు విద్యార్థులకు ఆహ్లాదం, ఆనందం కలిగిస్తాయే కానీ విసుగు కలిగించవు. విద్యార్థులు అభ్యాసాల్ని చక్కగా చదివి వాటికి సమాధానాలు రాస్తే వాళ్ళలో ఆలోచనాశక్తి పెరుగుతుంది. వాళ్ళకు తెలుగు భాషలోని ఇంపుసొంపులు, అందచందాలు అర్థమౌతాయి. వాళ్ళు చక్కని తెలుగు కూడా రాయగలుగుతారు. చిలుక పలుకులు వల్లించడం కాక, తామే ఆలోచించి, తోటి విద్యార్థులతో చర్చించి తమ అభిప్రాయాల్ని తేట తెలుగులో రాసే శక్తి సామర్థ్యాలు పెంపొందించుకుంటారు.

బాల బాలికలు మాతృభాష, మాతృదేశంపట్ల ప్రేమాదరాలు పెంపొందించుకుంటారు. స్వాతంత్ర్యం, సమభావం, సోదరభావం అలవరుచుకొని ఆదర్శపౌరులుగా తయారౌతారు.

తెలుగు మంజరి-9 పాఠ్య పుస్తకాన్ని చక్కగా రూపొందించడంలో అండదండలు అందించిన పాఠ్యపుస్తక రచనాసమితి సభ్యులకు మనసారా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను.

ఈ పాఠ్య పుస్తకానికి పరిశీలకులుగా విచ్చేసిన శ్రీ ఘట్టమరాజు అశ్వత్థ నారాయణ గారికీ, ప్రధాన సమన్వయాధికారి శ్రీ జి. యస్, మూడంబడిత్తాయ గారికీ, కర్ణాటక పాఠ్య పుస్తక సమితి వ్యవస్థాపక నిర్దేశకులు శ్రీ వై.టి.గురుమూర్తి గారికీ, ఉపనిర్దేశకులు శ్రీ బెల్ల శెట్టి గారికీ, కార్యక్రమ సమన్వయాధికారిణి, సహాయ నిర్దేశకురాలు శ్రీమతి చంద్రకళగారికి హృత్పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**డా.ఆర్. దేవన్న**
అధ్యక్షులు
పాఠ్య పుస్తక రచనాసమితి.

@KTBS NOT TO BE REPUBLISHED

# Text Book Committee

**Chairman**

**Dr. R. Devanna,** M.A., Ph. D, Associate Professor, H.O.D, of Telugu, Veerasaiva College, Ballari.

**Members**

1. **Sri. G.R.Venkatesulu,** M.A, M.Phil, Principal, Govt. First Grade College, Kurugodu, Ballari Dist.
2. **Sri. V.Ramanjulu** (Retired Telugu Pandit), Govt. Telugu High School, Doddaballapur, Bengaluru Rural Dist.
3. **Sri. S.Rangaswami Naidu** (Retired), Govt. Telugu High School.O.P.H. Road, Shivaji nagar, Bengaluru.
4. **Sri. B.Sreeramulu,** Govt. Telugu High School, Doddaballapur, Bengaluru Rural Dist.
5. **Sri. V. Sreenivasulu,** Govt. Telugu High School, Doddaballapur, Bengaluru Rural Dist.

**Scrutiniser**

**Sri. Ghattamaraju Aswathanarayana** (Rtd. Professor), 49, Srigiri Colony, Teachers Layout, BSK III Stage, Bengaluru-85

**Artist**

**Sri. Tharakesh,** G.H.S. Bannitalapura, Gundlupete Tq., Chamarajanagara Dist.

**Chief Co-ordinator**

Prof. G.S.Mudambadithaya, Curriculum Revision and Text book preparation, Text Book Society, Bengaluru.

**Chief Advisors**

**Sri. Nagendra Kumar,** Managing Director, Karnataka Text Book Society (R.) Bengaluru -85.

**Smt. C. Nagamani,** Deputy Director, Karnataka Text Book Society (R.) Bengaluru -85.

**Programme Co-ordinator**

**Smt. Chandrakala,** A.D.P.I, Karnataka Text Book Society(R.), Bengaluru -85.

@KTBS
NOT TO BE REPUBLISHED

# ಪರಿಷ್ಕರಣೆ ಕುರಿತು

ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಬಗ್ಗೆ ಪ್ರಕಟಗೊಂಡ ಸಾರ್ವಜನಿಕ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಗಮನಿಸಿ ಮಾನ್ಯ ಮುಖ್ಯಮಂತ್ರಿಯವರೂ ಅರ್ಥಸಚಿವರೂ ಆಗಿರುವ ಶ್ರೀ ಸಿದ್ದರಾಮಯ್ಯನವರು ತಮ್ಮ 2014–15 ರ ಬಜೆಟ್‌ನಲ್ಲಿ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ರಚಿಸುವ ಘೋಷಣೆ ಮಾಡಿದರು. ತಜ್ಞರು ಅನುಸರಿಸಬೇಕಾದ ಮೂಲ ಆಶಯವನ್ನು ಹೀಗೆ ಹೇಳಿದರು: "ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯ, ನೈತಿಕಮೌಲ್ಯಗಳು, ವ್ಯಕ್ತಿತ್ವವಿಕಸನ, ವೈಜ್ಞಾನಿಕ ಮತ್ತು ವೈಚಾರಿಕ ಮನೋಭಾವ, ಜಾತ್ಯತೀತತೆ ಮತ್ತು ರಾಷ್ಟ್ರೀಯ ಬದ್ಧತೆಗಳಿಗೆ ಅನುವಾಗುವಂತೆ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ಪುನರ್ ರಚಿಸಲಾಗುವುದು" – ಇದು ಬಜೆಟ್ ಭಾಷಣದಲ್ಲಿ ಸಾದರಪಡಿಸಿದ ಆಶಯ.

ಆನಂತರ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆಯು ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯವರೆಗಿನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಪರಿಷ್ಕರಣೆಗಾಗಿ 27 ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ದಿನಾಂಕ: 24.11.2014 ರಂದು ಆದೇಶಹೊರಡಿಸಿತು. ಈ ಸಮಿತಿಗಳು ವಿಷಯವಾರು ಮತ್ತು ತರಗತಿವಾರು ಮಾನದಂಡಕ್ಕನುಗುಣವಾಗಿ ರಚಿತವಾದವು. ವಿವಿಧ ಪಠ್ಯವಿಷಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರು, ಅಧ್ಯಾಪಕರು ಈ ಸಮಿತಿಗಳಲ್ಲಿದ್ದಾರೆ. ಈಗಾಗಲೇ ಲಿಖಿತವಾಗಿ ಬಂದಿರುವ ಅನೇಕ ಆಕ್ಷೇಪಗಳು ಮತ್ತು ವಿಶ್ಲೇಷಣೆಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಿ, ತಪ್ಪು ಒಪ್ಪುಗಳ ಬಗ್ಗೆ ನಿರ್ಣಯಿಸಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ ಹೊಣೆಹೊತ್ತ ಈ ಸಮಿತಿಗಳಿಗೆ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪಠ್ಯವಸ್ತುವನ್ನು ಪರಿಷ್ಕರಿಸಿ ನಂತರ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು 24.11.2014ರ ಆದೇಶದಲ್ಲೇ ನೀಡಲಾಗಿತ್ತು. ಆನಂತರ 19.09.2015 ರಂದು ಹೊಸ ಆದೇಶ ಹೊರಡಿಸಿ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪುನರ್ ರಚಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು ನೀಡಲಾಯಿತು. ಹೀಗೆ ಸಮಗ್ರ ಪರಿಷ್ಕರಣೆಗೊಂಡ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು 2016–17 ರ ಬದಲು 2017–18ನೇ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ ಜಾರಿಗೊಳಿಸಲಾಗುವುದೆಂದು ಇದೇ ಆದೇಶದಲ್ಲಿ ತಿಳಿಸಲಾಯಿತು.

ಅನೇಕ ವ್ಯಕ್ತಿಗಳೂ ಸಂಘಟನೆಗಳೂ ಸ್ವಯಂಪ್ರೇರಿತರಾಗಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಮಾಹಿತಿದೋಷ, ಆಶಯದೋಷಗಳನ್ನು ಪಟ್ಟಿಮಾಡಿ ಶಿಕ್ಷಣ ಸಚಿವರಿಗೆ, ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘಕ್ಕೆ ಕಳುಹಿಸಿದ್ದರು. ಅವುಗಳ ಪರಿಶೀಲನೆಮಾಡಿದ್ದಲ್ಲದೆ, ಸಮಿತಿಗಳಾಚೆಗೆ ಅನೇಕ ಸಂವಾದಗಳನ್ನು ಏರ್ಪಡಿಸಿ ವಿಚಾರ ವಿನಿಮಯ ಮಾಡಿಕೊಂಡಿದ್ದೇವೆ. ಪ್ರಾಥಮಿಕ ಮತ್ತು ಪ್ರೌಢಶಾಲಾ ಅಧ್ಯಾಪಕರ ಸಂಘಗಳ ಜೊತೆ ಚರ್ಚಿಸಿದ್ದಲ್ಲದೆ ಪ್ರಶ್ನಾವಳಿ ಸಿದ್ಧಪಡಿಸಿ ಅಧ್ಯಾಪಕರಿಗೆ ಕಳಿಸಿ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ. ಅಧ್ಯಾಪಕರು, ವಿಷಯಪರಿವೀಕ್ಷಕರು ಮತ್ತು ಡಯಟ್ ಪ್ರಾಂಶುಪಾಲರ ಪ್ರತ್ಯೇಕ ಸಭೆಗಳನ್ನು ನಡೆಸಿ ವಿಶ್ಲೇಷಣಾತ್ಮಕ ಅಭಿಮತಗಳನ್ನು ಪಡೆಯಲಾಗಿದೆ. ವಿಜ್ಞಾನ, ಸಮಾಜವಿಜ್ಞಾನ, ಗಣಿತ, ಭಾಷೆ ಸಾಹಿತ್ಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರಿಗೆ ಮೊದಲೇ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಕಳುಹಿಸಿ ಆನಂತರ ಸಭೆ ನಡೆಸಿ ಚರ್ಚಿಸಲಾಗಿದೆ. ಮಹಿಳಾ ಸಂಘಟನೆ ಹಾಗೂ ವಿಜ್ಞಾನ ಸಂಬಂಧಿ ಸಂಸ್ಥೆಗಳನ್ನು ಆಹ್ವಾನಿಸಿ ಚಿಂತನೆ ನಡೆಸಲಾಗಿದೆ. ಹೀಗೆ ಎಲ್ಲಾ ಮೂಲಗಳಿಂದ ಪಡೆದ ಅರಿವಿನ ಆಧಾರದ ಮೇಲೆ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಅಗತ್ಯವಿದ್ದಕಡೆ ಪರಿಷ್ಕರಿಸಲಾಗಿದೆ.

© KTBS NOT TO BE REPUBLISHED

ಬಹುಮುಖ್ಯವಾದ ಇನ್ನೊಂದು ಸಂಗತಿಯನ್ನು ಇಲ್ಲಿ ಹೇಳಬೇಕು. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ (N.C.E.R.T) ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ತೌಲನಿಕವಾಗಿ ಅಧ್ಯಯನ ಮಾಡಿ ಸಲಹೆಗಳನ್ನು ನೀಡಲು ವಿಜ್ಞಾನ, ಗಣಿತ ಮತ್ತು ಸಮಾಜವಿಜ್ಞಾನಕ್ಕೆ ಸಂಬಂಧಿಸಿದಂತೆ ತಜ್ಞರ ಮೂರು ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಲಾಯಿತು. ಈ ಸಮಿತಿಗಳು ನೀಡಿದ ತೌಲನಿಕ ವಿಶ್ಲೇಷಣೆ ಮತ್ತು ಸಲಹೆಗಳನ್ನು ಆಧರಿಸಿ ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟವನ್ನು ಹೆಚ್ಚಿಸಲಾಗಿದೆ. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಿಗಿಂತ ನಮ್ಮ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟ ಕಡಿಮೆಯಾಗದಂತೆ ಕಾಯ್ದುಕೊಳ್ಳಲಾಗಿದೆ. ಜೊತೆಗೆ ಆಂಧ್ರ, ತಮಿಳುನಾಡು, ಮಹಾರಾಷ್ಟ್ರಗಳ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ನಮ್ಮ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಲಾಗಿದೆ.

ಇನ್ನೊಂದು ಸ್ಪಷ್ಟನೆಯನ್ನು ನೀಡಲು ಬಯಸುತ್ತೇನೆ. ನಮ್ಮ ಸಮಿತಿಗಳು ಮಾಡಿರುವುದು ಪರಿಷ್ಕರಣೆಯೇ ಹೊರತು ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸಮಗ್ರ ರಚನೆಯಲ್ಲ. ಆದ್ದರಿಂದ ಈಗಾಗಲೇ ರಚಿತವಾಗಿರುವ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸ್ವರೂಪಕ್ಕೆ ಎಲ್ಲಿಯೂ ಧಕ್ಕೆಯುಂಟುಮಾಡಿಲ್ಲ. ಲಿಂಗತ್ವ ಸಮಾನತೆ, ಪ್ರಾದೇಶಿಕ ಪ್ರಾತಿನಿಧ್ಯ, ರಾಷ್ಟ್ರೀಯ ಸಮಗ್ರತೆ, ಸಮಾನತೆ, ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯಗಳ ಹಿನ್ನೆಲೆಯಲ್ಲಿ ಕೆಲವು ಪರಿಷ್ಕರಣೆಗಳು ನಡೆದಿವೆ. ಹೀಗೆ ಪರಿಷ್ಕರಿಸುವಾಗ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟು ಮತ್ತು ರಾಜ್ಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟುಗಳನ್ನು ಮೀರಿಲ್ಲವೆಂದು ತಿಳಿಸಬಯಸುತ್ತೇನೆ: ಜೊತೆಗೆ ನಮ್ಮ ಸಂವಿಧಾನದ ಆಶಯಗಳನ್ನು ಅನುಸರಿಸಲಾಗಿದೆ. ಸಮಿತಿಗಳು ಮಾಡಿದ ಪರಿಷ್ಕರಣೆಯನ್ನು ಮತ್ತೊಮ್ಮೆ ಪರಿಶೀಲಿಸಲು ವಿಷಯವಾರು ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ಅಭಿಪ್ರಾಯಪಡೆದು ಅಳವಡಿಸಲಾಗಿದೆ.

ಹೀಗೆ ಕ್ರಮಬದ್ಧವಾಗಿ ನಡೆದ ಕೆಲಸಕ್ಕೆ ತಮ್ಮನ್ನು ತಾವು ಸಂಪೂರ್ಣ ತೊಡಗಿಸಿಕೊಂಡ 27 ಸಮಿತಿಗಳ ಅಧ್ಯಕ್ಷರು ಮತ್ತು ಸದಸ್ಯರನ್ನು ಹಾಗೂ ಉನ್ನತ ಪರಿಶೀಲನಾ ಸಮಿತಿಯ ಸಮಸ್ತರನ್ನು ಕೃತಜ್ಞತೆಯಿಂದ ನೆನೆಯುತ್ತೇವೆ. ಅಂತೆಯೇ ಸಮಿತಿಗಳ ಕೆಲಸ ಸುಗಮವಾಗಿ ನಡೆಯುವಂತೆ ವ್ಯವಸ್ಥೆಮಾಡಲು ಕಾರ್ಯಕ್ರಮ ಅಧಿಕಾರಿಗಳಾಗಿ ನಿಷ್ಠೆಯಿಂದ ದುಡಿದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘದ ಎಲ್ಲಾ ಅಧಿಕಾರಿಗಳನ್ನೂ ನೆನೆಯುತ್ತೇವೆ. ಸಹಕರಿಸಿದ ಸಿಬ್ಬಂದಿಗೂ ನಮ್ಮ ವಂದನೆಗಳು. ಅಭಿಪ್ರಾಯ ನೀಡಿ ಸಹಕರಿಸಿದ ಸರ್ವ ಸಂಘಟನೆಗಳು ಮತ್ತು ತಜ್ಞರಿಗೆ ಧನ್ಯವಾದಗಳು.

© KTBS NOT TO BE REPUBLISHED

**(ಎಂ. ಪಿ. ಮಾದೇಗೌಡ)**
ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು

**(ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ)**
ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು
ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು

# ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿಗಳ ವಿವರ

**ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು**

**ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ** : ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

## ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ

**ಅಧ್ಯಕ್ಷರು**

**ಎಸ್. ದೇವೇಂದ್ರ** : ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸ. ಕಲಾ ಕಾಲೇಜು, ಅಂಬೇಡ್ಕರ್ ವೀಧಿ, ಬೆಂಗಳೂರು.

**ಸದಸ್ಯರು**

**ಶ್ರೀ. ಜೈಪಾಲ್ ನಾಯ್ಡು** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, PES ಕಾಲೇಜು, ಬೆಂಗಳೂರು .

**ಶ್ರೀ. ಡಿ. ಭುವನಾನಂದ** : ಸ.ಶಿ, ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ವಿವೇಕನಗರ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ. ರಂಗಸ್ವಾಮಿ ನಾಯ್ಡು** : ನಿವೃತ್ತ ಶಿಕ್ಷಕರು, ಗಂಗಮ್ಮನಗುಡಿ ಬಡಾವಣೆ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ. ವಿ. ಶ್ರೀನಿವಾಸಲು** : ಸಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ದೊಡ್ಡಬಳ್ಳಾಪುರ,

**ಶ್ರೀ. ಈಶ್ವರಪ್ಪ** : ಸ.ಶಿ, ಎ.ಇ.ಎಸ್. ತೆಲುಗು ಪ್ರಾ.ಶಾ, ಕಮ್ಮಗೊಂಡನಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀಮತಿ. ಕೆ.ವಿ.ನಾಗಲಕ್ಷ್ಮಿ** : ಸ.ಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ಶಿವಾಜಿನಗರ ಬೆಂಗಳೂರು

**ಶ್ರೀ. ಎ. ಶ್ರೀನಿವಾಸ** : ನಿವೃತ್ತ ತೆಲುಗು ಶಿಕ್ಷಕರು, BEL ಹಿರಿಯ ಪ್ರಾಥಮಿಕ ಶಾಲೆ, ಜಾಲಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

## ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿ

**ಡಾ. ಆರ್.ವಿ.ಎಸ್ ಸುಂದರಂ** : #498, ಚಿತ್ರಭಾನು ರಸ್ತೆ, ಕುವೆಂಪು ನಗರ, ಮೈಸೂರು.

**ಶ್ರೀ.ಜಿ.ಆರ್.ವೆಂಕಟೇಶ್ವರಲು** : ನಿವೃತ್ತ ಪ್ರಾಂಶುಪಾಲರು, ರಾಘವ ಕಲ್ಯಾಣ ಕಾಲೋನಿ, ಬಳ್ಳಾರಿ.

**ಶ್ರೀ. ಸುಜ್ಞಾನ ಮೂರ್ತಿ** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಹಂಪಿ ಕನ್ನಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಹಂಪಿ, ಬಳ್ಳಾರಿ ಜಿಲ್ಲೆ.

**ಸಲಹೆ ಮತ್ತು ಮಾರ್ಗದರ್ಶನ:**

**ಶ್ರೀ ಎಂ. ಪಿ. ಮಾದೇಗೌಡ** : ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀಮತಿ ಎಂ. ಡಿ. ಉಷಾ** : ಉಪನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

**ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜಕರು:**

**ಶ್ರೀ ಶಂಕರೇ ಗೌಡ. ಎಲ್** : ಸಹಾಯಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

©KTBS NOT TO BE REPUBLISHED

విషయ సూచిక

Q9Q6P2


| క్రమసంఖ్య | పద్యభాగం | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | తెలుగు తల్లి - వేదుల సత్యనారాయణ శాస్త్రి | 1 |
| 2. | విద్యార్థి - కప్పగల్లు సంజీవమూర్తిరావు | 9 |
| 3. | పరబ్రహ్మం - తాళ్ళపాక అన్నమాచార్యులు | 16 |
| 4. | సంక్రాంతి - తుమ్మల సీతారామమూర్తి చౌదరి | 20 |
| 5. | శతక పద్యాలు - కంచెర్లగోపన్న, ధూర్జటి, ఏనుగులక్ష్మణకవి | 28 |
| | గద్యభాగం | |
| 1. | కాశ్మీర దర్శనం - ఆచార్య నాయని కృష్ణకుమారి | 37 |
| 2. | అల్లూరి సీతారామరాజు - మల్లాది కృష్ణానంద్ | 47 |
| 3. | రాణీ రుద్రమ దేవి - మాడపాటి హనుమంతరావు | 53 |
| 4. | రంగస్థలంపై సమయస్ఫూర్తి - స్థానం నరసింహారావు | 63 |
| 5. | జానపద కళారూపాలు - మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి | 71 |


@KTBS NOT TO BE REPUBLISHED

కంఠస్థ పద్యాలు

✯ ఈ గుర్తు ఉన్న పద్యాలను కంఠస్థం చేయండి

శతక పద్యాలు

1. నోచిన తల్లి దండ్రికి
2. కొడుకుల్ బుట్టరటంచు
3. విద్య నిగూఢ గుప్తమగు
4. నీరము తప్తలోహమున

అనునయం

1. అరదము నెక్కి
2. ఇందునిభాస్య!

కాశీవైభవం

1. ఆ మందాకిని యా త్రివేణి
2. ఆనందంబున నర్ధరాత్రముల

ఆక్షేపణ

1. అవనీనాథు
2. ఆదిజుడైన

శ్రీ కృష్ణ రాయబారము

1. చెల్లియొ చెల్లకో
2. జెండాపై కపిరాజు

@KTBS
NOT TO BE REPUBLISHED

***Devotion :***
*Have devotion for duty, scriptures,*
*holy people and God.*

***-Swami Vivekananda***

***Habits :***
*Cultivate regular habits of prayer,*
*meditation and reading inspiring and strengthening literature.*

***-Swami Vivekananda***

# 1. తెలుగు తల్లి

-వేదుల సత్యనారాయణ శాస్త్రి

మాతృదేవోభవ అంటే కన్న తల్లే మనకు ప్రథమ దైవమని అర్థం. మన మాతృభూమి కూడ మాతృ మూర్తికి సమానం. జన్మ నిచ్చిన తల్లి, జన్మభూమి, స్వర్గాని కంటేమిన్న. అందుకే మన పెద్దలు ''జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసి'' అన్నారు. కొందరు కవులు భారత దేశాన్ని భారత మాత అనిపిలిస్తే, మరికొందరు వారి జన్మ భూమిని ఆ భాష లేక ప్రాంతం పేరుగల మాతగా స్తుతించి పూజిస్తారు. కర్నాటకలో కన్నడ మాతను కన్నడ తాయి, కన్నడాంబ అంటారు. మనం మన తెలుగు నేలను తెలుగు తల్లి అంటాం.

తెలుగు తల్లి ఔన్నత్యాన్ని, ఘనకీర్తిని ఎందరో కవులు వర్ణించారు. వారిలో వేదుల సత్యనారాయణ శాస్త్రిగారు ప్రముఖులు. వీరు రచించిన 'ముక్త ఝరి' అను సంపుటం నుండి ప్రస్తుత పాఠ్యభాగం 'తెలుగు తల్లి' తీసుకోబడింది. ఇందులో తెలుగు తల్లి బిడ్డల ఘనకీర్తి, తెలుగు ప్రాంతపు సిరిసంపదలు, పాడి పంటలు, నదులు, పుణ్యక్షేత్రాలను గురించి కవి చక్కగా చెప్పారు. తెలుగు తల్లి వాటినన్నిటిని కలిగియున్న భాగ్యవతిగా ఆ కవి సగర్వంగా చెప్పుకున్నాడు.

©KTBS NOT TO BE REPUBLISHED



తే॥ యుద్ధముల వెన్నునీయని యోధులకును
చేతి కెముక లేకిచ్చెడి దాతలకును
శిలకు ప్రాణమ్ము పోసెడి శిల్పులకును
జననియై వన్నె కెక్కె నా తెనుగు తల్లి! 1

తే॥ పంట పొలములకును పాడి పశువులకును
జీవ నదులకు పర్వత శ్రేణులకును
దివ్యక్షేత్రములకు పుణ్యతీర్థములకు
ఉనికి పట్టయి వెలిసె నా తెనుగు తల్లి! 2

తే॥ తెనుగు శిల్పుల హస్త కౌశలము చాటు
గుళ్ళతో గోపురాలతో గుహలతోడ
కాలిడిన తావు చిత్రాలశాల గాగ
నను పరవశుని జేయు నా తెనుగు తల్లి! 3

ఆ॥ తెలుగు నేలపైన తిరుగాడు నప్పుడు
తెలుగుమాట నోటఁబలికినపుడు
తెలుగు వారి కథలు తలపోసినప్పుడు
పొంగిపోదు గర్వమునను నేను! 4

తే॥ తీరి బంగారు పండెడు తెలుగునేల
తేట నీటితో ప్రవహించు తెలుగు నదులు
తెలుగు వాసిని ప్రకటించు తెలుగు గిరులు
తలచుకొన్నంత నామేను పులకరించు! 5

@KTBS NOT TO BE REPUBLISHED

**కవి పరిచయం :**

వేదుల సత్యనారాయణ శాస్త్రిగారు 1900 సంవత్సరంలో గోదావరి మండలమున జన్మించారు. వీరు సంస్కృతాంధ్ర భాషలలో గొప్ప పండితులు. తొలుత ఉన్నత పాఠశాలలో పనిచేసి తరువాత కావలి కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా విశిష్ట సేవలందించారు. శతావధానిగా పేరు పొందిన కవి. వీరి ఖండ కావ్యం 'దీపావళి'. దీనితో పాటు కొన్ని నాటకాలు, కథలు, 'ముక్త ఝురి' అను భావకవితా సంపుటిని కూడా రచించారు. ఈయన రచనలు సరళంగాను, భావస్ఫోరకంగాను ఉంటాయి. వీరు 'గౌతమీ కోకిల' అను బిరుదును పొందారు.

## పాఠ్యభాగ సారాంశం:

వీరులు యుద్ధంలో శత్రువుల నెదుర్కొని వీరోచితంగా పోరాడుతారు. విజయమో వీర స్వర్గమో పొందెదరు గాని, శత్రువులకు భయపడి వెనుదిరిగి పారి పోరు. అలా శత్రువులకు వీపు చూపని వీరులకు, చేతికి ఎముకే లేదేమో అనే విధంగా ధారాళంగాను, ఉదారతతోను దానంచేయు దాతలకును,శిల్పకళానై పుణ్యంతో జీవకళలు ఉట్టిపడే విధంగా శిల్పాలను చెక్కెడి మహా శిల్పులకును మాతయై తెలుగు తల్లి కీర్తి పొందింది.

ముక్కారు పంటలు పండే పొలాలకు, పాలిచ్చే పశువులకు, అన్ని కాలాలలోను ప్రవహించే జీవనదులకు, వన్యజీవులకు నిలయమై మనకు వన్య సంపద నిచ్చెడి గొప్ప కొండలకు, కోనలకు; పవిత్ర దేవాలయాలకు, పుణ్య స్థలాలకు నిలయమై తెలుగు తల్లి వెలసివుంది.

తెలుగు శిల్పుల, చిత్రకారుల కళానైపుణ్యాన్ని చాటి చెప్పెడి దేవాలయాలు, గుహలు వీటన్నింటితో నా తెలుగు తల్లి నన్ను పరవశుని చేస్తున్నది.

తెలుగు నేలపై తిరుగాడునప్పుడు, తెలుగు మాట మాట్లాడునప్పుడు; తెలుగు వారి భక్తి, స్నేహం, ఉదారత, త్యాగశీలతను చాటి చెప్పెడి కథలను జ్ఞాపకం చేసుకొన్నప్పుడు నేను గర్వంతో ఉప్పొంగి పోతాను అని కవి తన మధురానుభూతిని తెలుపుచున్నారు.

తెలుగు నేలలో బంగారం లాంటి పంటలు పండెడి పొలాలను, నిర్మలమైన నీటితో ప్రవహించే నదులను, తెలుగు వారి ఘనకీర్తిని ప్రకటించు ప్రసిద్ధమైన కొండలను తలచుకొన్నప్పుడెల్ల నా శరీరం పులకరిస్తుందని కవి తన అనుభవాన్ని చెప్పుతున్నారు.

©KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

### I కొత్త పదాలు, జాతీయాలు.

వెన్నునీయని, యోధులు, చేతికెముకలేకిచ్చెడి, పాడి పశువులు, శ్రేణి, ఉనికిపట్టు, హస్తకౌశలము, పరవశం, తలపోయు, వాసి

### II పదాలకు అర్థాలు.

వెన్ను = వీపు; యోధుడు = వీరుడు; అవని = భూమి; వన్నెకెక్కు = కీర్తి పొందు; శ్రేణులు = వరుసలు; దివ్యక్షేత్రం = పుణ్యస్థలం; హస్తకౌశలము = చేతినైపుణ్యము, నిపుణత; పరవశం = వొళ్ళు మరచిపోవుట; తలపోయుట = ఆలోచించుట; వాసి = ఖ్యాతి; గిరులు = కొండలు; మేను = శరీరం; పులకరించు = ఆనందించు.

III **పర్యాయ పదాలు.**

| | | |
|---|---|---|
| యుద్ధము | - | రణం, పోరు, కదనం, సమరం |
| జనని | - | మాత, తల్లి, అమ్మ |
| పర్వతము | - | కొండ, గిరి నగం, అద్రి |
| హస్తము | - | చేయి, కరం |
| వాసి | - | గొప్ప, కీర్తి, ఖ్యాతి |

IV **ప్రకృతి - వికృతి**

| | | |
|---|---|---|
| చిత్రము | - | చిత్తరువు |
| గర్వము | - | గరువము |
| ప్రాణము | - | పానము |
| పశువు | - | పసరం |
| కథ | - | కత |

V **సమాసాలు.**

| | | |
|---|---|---|
| పంట పొలములు | : | పంటలు పండేపొలాలు - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| పాడి పశువులు | : | పాడియిచ్చే పశువులు - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| పర్వత శ్రేణులు | : | పర్వతముల యొక్క శ్రేణులు - షష్ఠీ తత్పురుష సమాసము |
| జీవనదులు | : | జీవం గల నదులు - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| దివ్యక్షేత్రం | : | దివ్యమైన క్షేత్రం - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| పుణ్యతీర్థములు | : | పుణ్యం ఇచ్చే తీర్థములు - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| హస్త కౌశలము | : | హస్తము యొక్క కౌశలం - షష్ఠీ తత్పురుష సమాసము |

VI **వివరణాత్మక అర్థాలు**

1. చేతికెముక లేకిచ్చెడి : చాలా ఉదారంగా దానం చేయుట. సాధారణంగా ఏవస్తువునయినా పట్టుగా పట్టుకోవాలంటే చేతి ఎముకలు గట్టిగా నుండాలి. దానికి కండరాలు, నరాలు తోడ్పడి వస్తువును గట్టిగా పట్టుకోగలవు. లేకుంటే వస్తువు సులభంగా పట్టు వీడిపోతుంది. దాన ధర్మాలలో కొందరు పిసినారితనంతో పట్టు బట్టుతారు. కొందరు వారి చేతికి ఎముకే లేదేమో నన్నంత ధారాళంగా దాన ధర్మాలు చేస్తారు. అలాంటివారిని చేతికి ఎముక లేకిచ్చెడి దాతలంటారు.

NOT TO BE REPUBLISHED @KTBS

2. **శిలకు ప్రాణమ్ము పోసెడి శిల్పులు :** శిలలు నిర్జీవములు. శిల్పులు ఆ శిలలను మానవులు, పక్షులు, జంతువుల ఆకారంలో మలిచి అవి ప్రాణమున్నంత గొప్పగా చెక్కుతారు. అలాంటి గొప్ప శిల్పులను శిలకు ప్రాణమ్ము పోయు శిల్పులని వర్ణిస్తారు.

3. **జీవనదులు :** కొన్ని నదులు అన్ని కాలాలలోను ప్రవహిస్తుంటాయి. అలాంటి నదుల్ని మనం జీవనదులని అంటాము.

4. **బంగారు పండే నేల :** లోహములలోకెల్ల విలువైనది, శ్రేష్ఠమైనది బంగారం. ఉత్తమమైన దానిని బంగారంతో పోల్చడం పరిపాటి. సాధారణంగా భూముల్లో పంటలు పండుతాయి. కాని బాగా సాగు చేయబడిన సారవంతమైన భూముల్లో మేలు రకం పంటలు పండి అధిక దిగుబడి నిస్తాయి. అలాంటి భూముల్ని బంగారం పండే భూములు అని అంటారు.

## VII ఈ క్రింది వానిని జతపరచండి.

| | |
|---|---|
| అ. వెన్ను చూపని | తెలుగు నేల |
| ఆ. శిలకు ప్రాణము పోయు | నా తెలుగు తల్లి |
| ఇ. శిల్పుల | యోధులు |
| ఈ. బంగారు పండెడి | శిల్పులు |
| ఉ. వన్నెకెక్కె | హస్తకౌశలము |

@KTBS NOT TO BE REPUBLISHED

## VIII క్రింది ఖాళీలను పూరించండి.

అ. జననియై __________ నా తెనుగు తల్లి.

ఆ. జీవనదులకు __________ శ్రేణులకును.

ఇ. తెనుగు శిల్పుల __________ చాటు.

ఈ. తేట నీటితో __________ తెలుగు నదులు.

ఉ. తెలుగు వాసిని __________ తెలుగు గిరులు.

## IX సంధులు.

అ. ప్రాణమ్మువోసెడి = ప్రాణమ్ము + పోసెడి - గ,స,డ,ద, వాదేశ సంధి.

ఆ. నోట బలికిన = నోటన్ + పలికిన - సరళాదేశ సంధి.

ఇ. చేతి కెముక = చేతికి + ఎముక - ఇకార సంధి.

**X కింది సందర్భాలను వివరించండి.**

1. ఉనికి పట్టయి వెలిసె నా తెనుగు తల్లి!
2. పొంగి పోదు గర్వమునను నేను!
3. తలచు కొన్నంత నామేను పులకరించు!

**XI ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబులు రాయండి.**

1. వీరుడు ఏమి చేస్తాడు?
2. శిల్పి దేనికి ప్రాణం పోస్తాడు?
3. తెలుగు నేలలో ఏమి పండుతుంది?
4. తెలుగు కొండలు దేనిని ప్రకటిస్తాయి?
5. తెలుగు దాతలు ఎలాంటివారు?

**XII ఈ క్రింది ప్రశ్నలకు రెండు, మూడు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. తెలుగు తల్లి ఎవరికి జననిగా వన్నెకెక్కింది?
2. తెలుగు తల్లి దేనికి ఉనికి పట్టు?
3. కవి ఎందుకు పరవశుడవుతున్నాడు?
4. తెలుగు నేలపై గర్వపడే సందర్భాలు ఏవి?
5. తెలుగు గడ్డలో మేను పులకరించు సందర్భాలు ఏవి?

**XIII గుంపునకు చెందని పదాన్ని గుర్తించండి.**

1. తనయుడు, తల్లి, తండ్రి, గ్రామపెద్ద, సోదరి
2. కొండలు, గుట్టలు, అడవులు, దాతలు
3. గుడి, బడి, ఆలయము, గోపురం
4. శిల్పి, శిల్పం, ఉలి, శిల, పులి
5. యుద్ధం, కత్తి, కలం, డాలు

© KTBS NOT TO BE REPUBLISHED

## XIV ఈ క్రింది పదాలను సొంత వాక్యాలలో రాయండి.

వన్నెకెక్కు, ఉనికి పట్టు, పుణ్యతీర్థము, పరవశం చెందు, తలపోయు, పులకరించు,

## XV విద్యార్థులకు సూచనలు.

1. వేదుల సత్యనారాయణ శాస్త్రిగారి ఇతర రచనల్ని చదవండి.
2. తెలుగు తల్లి గూర్చి ఇతర కవుల కవితలను చదివి, మీకు నచ్చిన వాటిని బాగానేర్చుకోండి.

## XVI ఉపాధ్యాయులకు సూచనలు.

1. దేశ, రాష్ట్రభక్తి కవితలను పిల్లలకు అంద జేయండి.
2. ఆ కవితలను, గీతాలను చదివే విధానం వారికి తెలియ జేయండి.
3. దేశ భాషలందు తెలుగు లెస్సఅని శ్రీ కృష్ణ దేవరాయలు చెప్పిన పద్యాన్ని వివరించండి.

    తెలుగదేలయన్న దేశంబు తెలుగేను<br>
    తెలుగు వల్లభుండ తెలుగొ కండ<br>
    ఎల్ల నృపులు గొలువ ఎరుగవే బాసాడి<br>
    దేశ భాషలందు తెలుగు లెస్స.

4. విదేశీయులు తెలుగు భాషను ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని అనడంలో అర్థాన్ని పిల్లలకు వివరించండి.

©KTBS NOT TO BE REPUBLISHED

## XVII భాషాక్రీడ.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| శ్రీ | కృ | ష్ణ | దే | వ | రా | య | లు | స | తె |
| రా | బ | డి | వ | న | జ | య | భే | రి | నా |
| మ | శ | కం | కి | ధి | రా | శో | నా | గ | లి |
| చం | ప | క | మా | ల | జ | ద | ర | మ | రా |
| ద్రు | గ | ణ | ప | తి | న | గ | దు | ప | మ |
| డు | ము | ఉ | లు | న | రేం | ద్రు | డు | ద | కృ |
| న | న్న | య | శి | ల్పి | ద్రు | శ | కు | ని | ష్ణ |
| ఏ | క | ల | వ్య | డు | డు | శ్రీ | శ్రీ | స | డు |

ఈ దిగువ ఇవ్వబడిన ఆధారాలతో వాటికి సంబంధించిన జవాబులను పైనున్న గళ్ళలో గుర్తించి రాయండి.

**ఉదా : ఈయన పార్వతీ తనయుడు : గణపతి**

1. ఈయన తెలుగులో ఆదికవి ________________
2. రాజమహేంద్రవరమును పాలించిన రాజు ________________
3. శిల్పాలు చెక్కేవానిని ________________ అంటారు.
4. గురువుగారి విగ్రహం ముందు విలువిద్య నేర్చిన వాడు ________________
5. ఈయన తగువులు పెట్టేవాడు ________________
6. వివేకానందుని చిన్నప్పటి పేరు ________________
7. సంగీతంలో సప్తస్వరాలు ________________
8. న,జ,భ,జ,జ,జ,ర గణాలు గల పద్యం ________________
9. ఈయనను వికట కవి అంటారు ________________
10. దోమను ________________ అనికూడ అంటారు.
11. పోతన ఆరాధ్య దైవం ________________
12. విజయనగర రాజులలో ప్రముఖుడు ________________
13. ప్రథమా విభక్తి ప్రత్యయములు ________________
14. శ్రీ కృష్ణుని కన్న తల్లి ________________
15. ఆదాయం ఇంకొక విధంగా ________________
16. శ్రీ కృష్ణుని పెంచిన తల్లి________________
17. శ్రీ రంగం శ్రీనివాస రావుగారి పొట్టి పేరు ________________
18. ఇంగ్లీషులో క్యాష్ తెలుగులో ________________
19. ఈయన కౌరవులకు మేనమామ ________________
20. బలరాముని ఆయుధం ________________
21. విజయం సాధించిన వారు వాయించేది ________________

*********

@KTBS NOT TO BE REPUBLISHED

# 2. విద్యార్థి

-కప్పగల్లు సంజీవ మూర్తిరావు

N4K5E5

"మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ". అని పెద్దలంటారు. అంటే తల్లిదండ్రులు, గురువులు దైవ సమానులని అర్థం. పై వాక్యానుసారంగా నాటి విద్యార్థులు ఉదయం లేవగానే తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి తదుపరి పళ్ళుతోమి, స్నానం చేసేవారు. తరువాత చక్కగా ముస్తాబై పలక బలపం చేతబట్టి బడికి వెళ్ళి, గురువులకు నమస్కరించి, వారి ఆశీస్సు లందుకొని వారు చెప్పించగా దైవ ప్రార్థన చేసి పాఠాలు చదువుకొనేవారు.

నేటి విద్యార్థులు తల్లిదండ్రులంటే భయభక్తులు లేక బడిలోని గురువులను లెక్క చేయకున్నారు. ఈ పాఠ్యభాగ రచయిత యైన కప్పగల్లు సంజీవ మూర్తి రావుగారు "నాటి-నేటి" విద్యార్థుల నడవడికను, విద్యా విధానాన్ని గురించి చక్కగా వివరించారు.

## నాడు

తే॥ ఉదయమున లేచి పితరుల పదము లంటి
జలక మొనరించి, నొసటిపైఁదిలకముంచి
పలక బలపము చిట్టి చేతుల ధరించి
తరలు చుండెను బడికి విద్యార్థి నాడు. 1

తే॥ తరలి ప్రత్యక్ష దైవతా గురుని కెరగి
అతఁడె చెప్పింప దేవునిస్తుతి యొనర్చి
ఓనమాలతో మొదలిడి జ్ఞాన నిధిగ
వెలయ నక్షరాభ్యాసంబు సలుపుచుండె 2

తే॥ దానఁగ్రమముగ గురుభక్తి దైవభక్తి
తల్లి దండ్రుల నసురక్తి ధర్మరక్తి
తనకు నలవడ మానవత్వంబు నతఁడు
పూర్ణముగ నంది ధన్యతఁబొనరుచుండె 3

తే॥ పాపభీతియు పుణ్య భావమున మతియు
సత్య వాక్శీలతయు దీనజనులఁగృపయు
కష్ట సహనంబును బరోపకార రతియు
ఎపుడుఁదననైజ గుణములై యెసఁగ నెసఁగె 4

NOT TO BE REPUBLISHED

తే॥ తాను దొలు దొల్త నార్య సంతానమనుట
జ్ఞప్తిఁబాయక దాని యౌన్నత్యమట్లె
నిలుపు కొఱకెట్టి త్యాగంబు సలుపనేని
సర్వదా సిద్ధపడుచుండె జంకు మాని. 5

తే॥ ఇహము నందు మహాత్ముల హితము వడసి
పరము నందు దేవతల యాదరము వడసి
సకల విధముల జన్మము సార్థకముగఁ
దనరు గుఱితోఁజిజరించె విద్యార్థినాఁడు. 6

## నేడు

తే॥ మొదట తల్లిని బీడించి పోరుపెట్టి
తక్క కదియిది కడుపార మెక్కి యవల
మోయ లేనన్ని పొత్తముల్ మోసి కొనుచుఁ
దడఁబడుచు నెట్లొ మెలమెల్ల బడికి వెడలు. 7

తే॥ అందు తన భాషకే మాత్ర మనువు పడని
ఫక్కి మొదలిడు నక్షరాభ్యాసమునకు
వారలొకయేఁటనే నేర్వ వచ్చు దాని
నిక్కి మూఁడేండ్ల కేనియు నేర్వలేఁడు 8

తే ॥ ఇంత చదువుట యుద్యోగ చింతఁగాని
జ్ఞాన మార్జించు వాంఛ సుంతయును గాదు.
జీవితోద్దేశమే యిట్లు చెదరి పోవ
ఆర్య సంస్కృతి నింకెట్టు లందఁగలఁడు? 9

తే ॥ మాఱుకాలంబుతోఁదాను మాఱవలయు
టెంత తప్పనిదైన, రవంత యేని
యెప్పుడార్య ధర్మంబు పై దృష్టి నొకటి
తప్పకిడి సాగుఁగాత విద్యార్థినేడు! 10

NOT TO BE REPUBLISHED @KTBS

## కవి పరిచయం :

"విద్యార్థి" అను ప్రస్తుత పాఠ్య భాగాన్ని రచించిన కవి కప్పగల్లు సంజీవ మూర్తి రావుగారు. ఇతడు 20వ శతాబ్దానికి చెందిన వారు. సంస్కృతాంధ్ర భాషల్లో గొప్ప పండితులు. బళ్ళారిలో మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పని చేశారు. కవితా రచనలో ఈయనది అందెవేసిన చేయి. వీరు శ్రీ రాఘవేంద్ర గురుసార్వభౌమ చరితము, మేఘు ప్రతి సందేశ గీతము, నవ్యగాథాల హారి, భారత నారీ ధన్య, సుమ కరండము మొదలైన కావ్యాలను రచించారు. వీరి రచనలలో 'విజయాభిమన్యు' నాటకం వీరి జీవిత కాలంలో పలుమార్లు ప్రదర్శింపబడింది. ఈయన 'కవి భూషణ' అనే బిరుదు పొందారు.

## పాఠ్యభాగ సారాంశం :

1. నాటి విద్యార్థి ఉదయాన్నే లేచి తల్లి దండ్రుల పాదాలకు నమస్కరించేవాడు. తర్వాత స్నానం చేసి నుదుటి పై బొట్టు పెట్టుకొని చక్కగా ముస్తాబయి పలక బలపం చేత బట్టి బడికి వెళ్ళేవాడు.
2. బడికి వెళ్ళి గురువులకు నమస్కరించి అచట వారు చెప్పింపగా దైవ ప్రార్థన చేసి, పిదప ఓనమాలతో మొదలిడి అక్షరాభ్యాసం చేసేవాడు.
3. అందువల్ల అతనికి క్రమముగా గురుభక్తి, దైవభక్తి, తల్లి దండ్రులయందు అనురక్తి మొదలగు సద్గుణాలు అలవడేవి. కనుకనే ఆ విద్యార్థి జన్మ ధన్యమయ్యేది.
4. మనసునందు పాప భీతియు, పుణ్య భావము, సత్య వాక్శీలత, దీన జనులపై దయ, కష్టములందు ఓర్పు, పరోపకార చింతన మొదలగునవి అతనికి సహజగుణాలై వుండేవి.
5. తాను మొదట ఆర్య సంతాన మనే మాట జ్ఞప్తియందుంచుకొని దాని గొప్పదనాన్ని నిల్పేందుకు ఎంతటి త్యాగానికైనాసిద్ధపడేవాడు.
6. ఈలోకంలో పెద్దల మేలును, పరలోకమందు దేవతల ఆదరణ పొంది అన్ని విధాల జన్మ సార్థకమయ్యే ధ్యేయంతో నాటి విద్యార్థి నడచు కొనేవాడు.
7. నేటి విద్యార్థి తల్లిని పీడించి కడుపు నిండ మెక్కి మోయలేనన్ని పుస్తకాలు మోసికొని తడ బడుతూ బడికి వెళ్తాడు.
8. బడిలో తన భాషకేమాత్రం సరిపడని విధంగా అక్షరాభ్యాసం చేస్తాడు. ఒక్క సంవత్సరంలో చదివే ఆచదువును మూడు సంవత్సరాలకు గాని నేర్చుకోలేడు.
9. ఇంతగా చదువుట ఉద్యోగ సంపాదనకేగాని, జ్ఞానసముపార్జనకు గాదు. తన జీవితోద్దేశమే ఇట్లుండగా ఆర్య సంస్కృతికి అర్హుడెట్లవుతాడు?
10. నేటి విద్యార్థి కాలం మారుటతో బాటు తాను కూడ మారుట తప్పని సరియైనను ఆర్య ధర్మంపై కూడ కొంత దృష్టి సారించవలెను.

© KTBS NOT TO BE REPUBLISHED

# అభ్యాసాలు

## I కొత్త పదాలు.

తరలు, స్తుతి, అనురక్తి, నైజగుణములు, పాయక, ఔన్నత్యము, జంకు, ఇహము, హితము, పరము, పొత్తము, అనువుపడని, వాంఛ, ఆర్జించుట, రవంత

## II అర్థాలు.

తరలు చుండెను = వెళ్ళుచుండెను; స్తుతి = ప్రార్థన; అనురక్తి = ప్రేమ; నైజగుణములు = సహజగుణాలు; పాయక = వదలక; ఔన్నత్యము = గొప్పదనము; సిద్ధపడు = పూనుకొను; జంకు = భయము; ఇహము = ఈలోకము; పరము = పరలోకము; ఆదరము = దయ; హితము = మేలు; వడసి = పొంది; మెక్కుట = తినుట; పొత్తము = పుస్తకము; వాంఛ= కోరిక; అందగలడు = పొందగలడు; అజ్ఞత = మూఢత్వము; రవంత = కొంచెం; దృష్టి = చూపు.

## III ప్రకృతి - వికృతి

| ప్రకృతి | | వికృతి |
|---|---|---|
| దైవము | - | దెయ్యము |
| భక్తి | - | బత్తి |
| ప్రొద్దు | - | పొద్దు |
| త్రాగి | - | తాగి |
| పుస్తకము | - | పొత్తము |
| భాష | - | బాస |

## IV వ్యతిరేక పదాలు.

| | | |
|---|---|---|
| జ్ఞానము | X | అజ్ఞానము |
| ధర్మము | X | అధర్మము |
| పుణ్యము | X | పాపము |
| ఉపకారము | X | అపకారము |
| కష్టము | X | సుఖము |
| ఇహము | X | పరము |
| హితము | X | అహితము |

@KTBS NOT TO BE REPUBLISHED

**V కింది పదాలలో సరైన దాన్ని గుర్తించండి.**

| | | |
|---|---|---|
| విద్యార్థి, | విద్యార్తి, | విధ్యార్థి |
| సార్తకము, | సార్దకము, | సార్థకము |
| అబ్యాసము, | అభ్యాసము, | అభ్యాశము |
| సంస్కృతి, | సంసృతి, | సంస్క్రృతి |
| దర్మంబు, | ధర్మంబు, | దరమంబు |

**VI కిందివానిలో గుంపునకు చెందని పదాన్ని గుర్తిచండి.**

| | | |
|---|---|---|
| బడి | గుడి | మడి |
| చిలుక | పలక | గిలక |
| భక్తి | శక్తి | ముక్తి |
| తల్లి | చెల్లి | పిల్లి |
| వనము | గుణము | గణము |

**VII కింది పదాలను జతపరచి రాయండి.**

1. పితరుల - హితమువడసి ( )
2. నొసటిపై - పీడించి ( )
3. మహాత్ముల - మోసికొనుచు ( )
4. తల్లిని - పదములంటి ( )
5. పొత్తముల్ - తిలకముంచి ( )

**VIII సంధులు.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| పదములంటి | - | పదములు | + | అంటి | ( ఉకార సంధి) |
| జలకమొనరించి | - | జలకము | + | ఒనరించి | (ఉకార సంధి) |
| తిలక ముంచి | - | తిలకము | + | ఉంచి | (ఉకార సంధి) |
| అక్షరాభ్యాసము | - | అక్షర | + | అభ్యాసము | (సవర్ణ దీర్ఘ సంధి) |
| సలుపుచుండె | - | సలుపుచు | + | ఉండె | (ఉకార సంధి) |
| పరోపకారము | - | పర | + | ఉపకారము | (గుణ సంధి) |
| మహాత్ములు | - | మహా | + | ఆత్ములు | (సవర్ణదీర్ఘ సంధి) |

NOT TO BE REPUBLISHED @KTBS

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| విద్యార్థి | - | విద్య | + | అర్థి | | (సవర్ణదీర్ఘ సంధి) |
| మూడేండ్లు | - | మూడు | + | ఏండ్లు | | (ఉకార సంధి) |
| జ్ఞానమార్జించు | - | జ్ఞానము | + | ఆర్జించు | | (ఉకార సంధి) |
| ప్రొద్దెక్కి | - | ప్రొద్దు | + | ఎక్కి | | (ఉకార సంధి) |
| జీవితోద్దేశము | - | జీవిత | + | ఉద్దేశము | | ( గుణసంధి) |

**సమాసాలు.**

| | | | | |
|---|---|---|---|---|
| విద్యార్థి | - | విద్యను అర్థించువాడు | - | ద్వితీయా తత్పురుషం |
| గురుభక్తి | - | గురువునందు భక్తి | - | సప్తమీ తత్పురుషం |
| దైవభక్తి | - | దైవమందుభక్తి | - | సప్తమీ తత్పురుషం |
| తల్లిదండ్రులు | - | తల్లియును, తండ్రియును | - | ద్వంద్వ సమాసం |
| పాపభీతి | - | పాపమువలన భీతి | - | పంచమీ తత్పురుషం |
| ఆర్యసంతానము | - | ఆర్యుల యొక్క సంతానము | - | షష్ఠీతత్పురుషం |
| మూడేండ్లు | - | మూడుఅనుసంఖ్యగలఏండ్లు | - | ద్విగు సమాసం |
| ఉద్యోగచింత | - | ఉద్యోగం కొరకు చింత | - | చతుర్థీతత్పురుషం |
| జీవితోద్దేశము | - | జీవితము యొక్క ఉద్దేశము | - | షష్ఠీ తత్పురుష సమాసం |

**IX కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి**

1. ఉదయమున లేచి __________ పదములంటి
2. పలక బలపము __________ __________ ధరించి
3. అతడు చెప్పింప __________ యొనర్చి
4. __________నందు __________ హితము వడసి
5. మోయ లేనన్ని __________ మోసికొనుచు
6. నిక్కి మూడేండ్ల కేనియు __________
7. ఆర్య సంస్కృతి నింకెట్లు __________

**X కింది సందర్భాలను వివరించండి.**

1. తరలు చుండెను బడికి విద్యార్థి నాడు
2. ఎపుడు తన నైజ గుణములై యెసగ నెసగె
3. నిక్కి మూడేండ్ల కేనియు నేర్వలేడు

NOT TO BE REPUBLISHED © KTBS

**XI కింది ప్రశ్నలకు ఒకటి / రెండు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. నాటి విద్యార్థి ఉదయం లేవగానే ఎవరికి మొక్కేవాడు?
2. నాటి విద్యార్థి బడిలో మొదట ఏమి నేర్చు కొనేవాడు?
3. నాటి విద్యార్థి ఇహమందు ఎవరి హితము పొందేవాడు?
4. నేటి విద్యార్థి దేని కోసం చదువు చున్నాడు?

**XII కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో జవాబులు రాయండి.**

1. నాటి విద్యార్థి ఎలా బడికి వెళ్ళేవాడు?
2. నాటి విద్యార్థి ఎలా ధన్యత పొందేవాడు?
3. నాటి విద్యార్థి దేనికి సిద్ధ పడేవాడు?
4. నేటి విద్యార్థి ఎలా బడికి వెళ్తాడు?
5. నేటి విద్యార్థి దేని పై దృష్టి సారించాలి ? ఎలా?

**XIII కింది ప్రశ్నలకు వివరంగా జవాబులు రాయండి.**

1. నాటి విద్యార్థి బడికి వెళ్ళి అక్షరాభ్యాసం చేసే విధానం తెలుపండి.
2. నాటి విద్యార్థి నైజ గుణాలు తెల్పి, అతడు దేనికి సిద్ధ పడేవాడో తెలుపండి.
3. నేటి విద్యార్థి బడికి వెళ్ళడం, చదువు కోవడం గురించి రాయండి.

**XIV ఉపాధ్యాయులకు సూచనలు.**

1. ఉపాధ్యాయులు గురుకుల పాఠశాలలు, వీధి బడులను అచ్చటి విద్యాభ్యాసాన్ని పిల్లలకు తెలపాలి.
2. విద్యార్థులకు నేటి చదువులకు నాటి చదువులకు భేదాన్ని తెలియ జేయాలి.

**XV విద్యార్థులకు సూచనలు.**

1. విద్యార్థులు పూర్వ కాలపు విద్యావిధానాన్ని గురువులను అడిగి తెలుసుకోవాలి.
2. దేశభక్తి గీతాలను, ప్రార్థనా శ్లోకాలను, శతక పద్యాలను నేర్చుకోవాలి.

******

NOT TO BE REPUBLISHED @KTBS

# 3. పరబ్రహ్మం

-తాళ్ళపాక అన్నమాచార్యులు

C9J3Z3

ఈ లోకం బ్రహ్మస్వరూపం అని అన్నమయ్య భావన. లోకంలో అనేకమైన మార్పులు రావచ్చు. కాని బ్రహ్మం ఒక్కటే స్థిరంగా ఉండేది.

[అన్నమయ్య కాలం నాటి సామాజిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ పాటను అర్థం చేసుకోవాలి.]

ఈ పాఠ్య భాగంలో పరబ్రహ్మం అంతటా వ్యాపించి ఉందని, కుల భేదాలూ ఉచ్చనీచ భేదాలూ లేవని అన్నమయ్య ప్రబోధించాడు.

తందనాన ఆహి తందనాన పురె
తందనాన భళా - తందనాన ||తంద||

బ్రహ్మమొకటె పర బ్రహ్మమొకటె పర
బ్రహ్మమొకటె పర బ్రహ్మమొకటే

కందువగు హీనాధికములిందు లేవు
అందరికి శ్రీహరే - అంతరాత్మ
ఇందులో జంతుకులమంతా నొకటే
అందరికి శ్రీహరే - అంతరాత్మ ||తంద||

నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే
అండనే బంటు నిద్ర అదియు నొకటే
మెండైన బ్రాహ్మణుడు - మెట్టు భూమి యొకటే
చండాలుడుండేటి సరిభూమి యొకటే ||తంద||

అనుగు దేవతలకును - అల కామసుఖ మొకటే
ఘన కీట పశువులకు కామసుఖ మొకటే
దినమహోరాత్రములు తెగి ధనాఢ్యున కొకటే
నొనర నిరుపేదకును వొక్కటే అవియు ||తంద||

NOT TO BE REPUBLISHED ©KTBS

కొరలి శిష్టాన్నములు గొను నాక లొకటే
తిరుగు దుష్టాన్నములు తిను నాక లొకటే
పరగ దుర్గంధములపై వాయు వొకటే
వరుస బరిమళముపై వాయు వొకటే ||తంద||

కడగి యేనుగు మీద గాయు యెండొకటే
పుడమి శునకము మీద బొలయు నెండొకటే
కడు బుణ్యులను బాపకర్ములను సరిగావ
జడియు శ్రీ వేంకటేశ్వరుని నామమొకటే ||తంద||

**కవి పరిచయం :**

తాళ్ళపాక అన్నమయ్య 15వ శతాబ్దానికి [1408-1503] చెందినవాడు. ఆయన కడప జిల్లా తాళ్ళపాక గ్రామంలో జన్మించాడు. తెలుగులో తొలిసారిగా వాడుక భాషలో, తెలుగు నుడికారాలతో జానపద బాణీలలో కీర్తనలు రాశాడు.

అన్నమయ్య 'పదకవితా పితామహుడు' గా ప్రసిద్ధి చెందాడు. ఆయన వేంకటేశ్వరుని భక్తుడు 12 కు పైగా శతకాలు రచించాడు. సుమారు 32 వేల సంకీర్తనలను రచించాడని ప్రసిద్ధి. అన్నమయ్య రాజాస్థానాలకు దూరంగా ఉండి వైష్ణవ మతాన్ని ప్రచారం చేసి, సర్వ మానవ సమానత్వాన్ని ప్రబోధించాడు.

పాఠ్యభాగ సారాంశం :

బ్రహ్మంతో నిండిన ఈ లోకంలో భేదాలు లేవు. వేటినీ వేరు చేసి చూడకూడదు. ఇందులో హెచ్చు తగ్గులు లేవు. ప్రాణులంతా ఒకటే. అందరికి శ్రీ హరే అంతరాత్మ. రాజు నిద్రా, బంటు నిద్రా ఒకటే. తనకే జ్ఞానం ఉందనుకునే బ్రాహ్మణుడు, చెప్పులు కుట్టే చండాలుడు తిరిగే నేల ఒకటే. దేవతలకైనా పశు పక్ష్యాదులకైనా కామ సుఖం ఒకటే. పగలూ, రాత్రి ధనవంతుడికీ, పేదవాడికీ ఒకటే. రక రకాల రుచులతో భోజనం చేసేవాడి ఆకలీ, దొరికింది తినే వాడి ఆకలీ ఒకటే. దుర్వాసనను మోసే గాలీ, సువాసనను మోసేగాలీ ఒకటే. ఏనుగు మీద కాసే ఎండా, కుక్కమీద కాసే ఎండా ఒకటే. పుణ్యాత్ములనీ, పాపాత్ములనీ సమానంగా కాపాడే శ్రీ వేంకటేశ్వరుని నామం ఒకటే.

@KTBS NOT TO BE REPUBLISHED

# అభ్యాసాలు

**I కొత్త పదాలు.**

ఆహి, భళా, అనుగు, జడియు, పురె, కొరలు, కందువగు

**II అర్థాలు.**

ఆహి, పురె, భళా = ఆశ్చర్యార్థకాలు; అనుగు =ముఖ్యమైన; కందువగు = తెగలుగా ఉన్న; మెట్టు = ఎత్తైన ; కొరలి = పొంది; జడియు = నీరు;

**III పర్యాయ పదాలు.**

| | | |
|---|---|---|
| బ్రాహ్మణుడు | = | విప్రుడు, ద్విజుడు, భూసురుడు |
| దేవతలు | = | అమరులు, సురులు, వేలుపులు |
| పరిమళము | = | సువాసన, సుగంధం |
| ఏనుగు | = | గజము, కరి, ఇభము |

**IV నానార్థాలు.**

| | | |
|---|---|---|
| కులం | = | వంశం, జాతి, గుంపు |
| రాజు | = | భూపాలుడు, చంద్రుడు, ఇంద్రుడు |
| శ్రీ | = | లక్ష్మి, విషము, సాలెపురుగు |

**V ప్రకృతి - వికృతులు**

| | | |
|---|---|---|
| బ్రహ్మ | - | బొమ్మ, బెమ్మ |
| శ్రీ | - | సిరి |
| నిద్ర | - | నిదుర, నిద్దుర |

**VI సంధులు.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| హీనాధికము | - | హీన | + | అధికము | → | సవర్ణదీర్ఘ సంధి. |
| శిష్టాన్నములు | - | శిష్ట | + | అన్నములు | → | సవర్ణదీర్ఘ సంధి. |
| అంతరాత్మ | - | అంతర | + | ఆత్మ | → | సవర్ణదీర్ఘ సంధి. |

@KTBS
NOT TO BE REPUBLISHED

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ధనాఢ్యుడు | - | ధన | + | ఆఢ్యుడు | → | సవర్ణదీర్ఘ సంధి. |
| కులమంతా | - | కులము | + | అంతా | → | ఉకార సంధి. |
| వేంకటేశ్వరుడు | - | వేంకట | + | ఈశ్వరుడు | → | గుణ సంధి. |

**VII సమాసాలు.**

| | | | | |
|---|---|---|---|---|
| ఘనకీటకములు | - | ఘనమైన కీటకములు | → | విశేషణ పూర్వపద కర్మధారయం |
| దుర్గంధం | - | చెడుదైన గంధం | → | విశేషణ పూర్వపద కర్మధారయం |
| అహోరాత్రములు | - | అహస్సును, రాత్రియును | → | ద్వంద్వసమాసం |

**VIII ఖాళీలను నింపండి.**

1. అందరికీ శ్రీ హరే __________
2. మెండైన బ్రాహ్మణుడు __________ యొకటే.
3. పరగ దుర్గంధములపై __________.
4. వరుస __________ వాయువొకటే.
5. పుడమి __________ బొలయు నెండొకటే.

**IX ఒక వాక్యములో సమాధానాలు రాయండి.**

1. ఎవరెవరు నిద్రించు నిద్ర ఒక్కటే?
2. దిన మొవ్వ్యారాత్రములు ఎవరెవరికి ఒక్కటే?
3. ఎండ ఎవరెవరికి ఒక్కటే?
4. 'పదకవితాపితామాహుడు' ఎవరు?

**X కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. అన్నమయ్య భావాలను వివరించండి.
2. అన్నమయ్య భాషలోని ప్రత్యేకతను తెలుపండి.

******

NOT TO BE REPUBLISHED ©KTBS

# 4. సంక్రాంతి

- తుమ్మల సీతారామమూర్తి చౌదరి

U3N7W1

మన పండుగలలో కెల్ల పెద్ద పండుగ సంక్రాంతి. ఈ పండుగ హేమంత ఋతువులో వస్తుంది. అప్పటికి పంటలన్నీ పండి ధాన్యం రైతుల ఇళ్ళకు చేరుతుంది. చెరువులు, కొలనులలో నీరు బాగా తేటబారి ఉంటుంది. గుమ్మడి, తంగేడు లాంటి పసువురంగు పూలు బాగా పూచి అందంగా కనబడుతాయి. సూర్యుడు దక్షిణాయనం నుండి ఉత్తరాయనంలోకి అనగా ధనుస్సు రాశిని దాటి మకర రాశిలోనికి ప్రవేశించే రోజును మకర సంక్రాంతిగా మనపెద్దలు గుర్తించారు. సంక్రాంతి పండుగను మనం మూడు రోజులు పాటు జరుపు కొంటాం. సంక్రాంతి కంటె ముందు రోజు భోగి పండుగ, రెండవరోజు సంక్రాంతి, ఆ మరుసటి రోజు కనుమ లేక పశువుల పండుగగా జరుపుకొంటాం. భోగి పండుగ నాడు వేకువనే లేచి భోగి మంటలు వేస్తారు. ఇండ్లలో పాతబడిన వస్తువులను పారవేసి, వాటి స్థానంలో కొత్తవాటి నుంచుతారు. సంక్రాంతి పండుగ నాడు నూతన వస్త్రాలను ధరించి, బంధు మిత్రులతో కలసి, క్రొత్తగా పండిన ధాన్యంతో పొంగలి వండుతారు.

ఆ పొంగలిని దేవునికి నైవేద్యంగా పెట్టి మొక్కుతారు. గతించిన పెద్దలను ఆరాధిస్తారు.

పొంగళ్ళు పెట్టుటవల్ల ఈ పండుగను పొంగలి పండుగ అని, పెద్దలను ఆరాధించుటచే (పెద్దల) పెద్ద పండుగ అని అంటారు. పంటలన్నీ పండి, ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకొనే వైభవాన్ని కవి తుమ్మల సీతారామ మూర్తి చౌదరి కనులకు గట్టినట్లు మకర సంక్రాంతి లక్ష్మి రాకను ఈ పాఠ్య భాగంలో వివరించారు.



@KTBS NOT TO BE REPUBLISHED

సీ॥ కొసరి నూరిన పచ్చి పసుపుఁబూత మొగాన
గుమ్మడి పూ దుమారమ్ము నద్ది
కండ రేగడ నారబండి కన్పండువై
పొలుచు మిర్యపు బండుఁబొట్టు వెట్టి
వలిపెమ్మునకు నొక్కవాసి హెచ్చయి నట్టి
నును మంచు తెర చీర నూలు గొల్పి
బంతిపూవులకు చేమంతి నెయ్యము గూర్చి
కబరీ భరమ్ము చక్కన కుదిర్చి

తే॥ పంట కళ్ళాలు మును బరాబరులు సేయ
గూడకట్టిన తెలిమబ్బు గొడుగు నీడ
కదలి వచ్చెను భాగ్యాల కడలి వోలె
మకర సంక్రాంతి లక్ష్మి హేమంత వీధి 1

సీ॥ నెల దప్పినట్టి కోడలి చేత నొక యత్త
భోగి పొంగలి పూజ పూర్తి చేసె
పుట్టినింటికి వచ్చినట్టి కూతు గులాబి
చెక్కిళ్ళ నొకతల్లి చెణకి పుణికె
మాఱువడ్డించెడి మరదలి కెంగేలు
పిసికి వల్దనె నొక్కపెంకి బావ
వంగి ముగ్గులు దిద్దు వధువుపై నీర్చల్లె
గదివీడి చనునొక్క గడుసు మగడు

తే॥ అపుడె వచ్చిన ప్రియుని సోయగము గనుచు
దలుపు చాటున నొక్క పైదలి చెమర్చె
మధుర మధురాను రాగ సామ్రాజ్యపీఠి
జగము కొలువుండె మకర ధ్వజంబునెత్తి 2

సీ॥ లేగటి పాలలో గ్రాగి మాగిన తీయ
తీయ కప్పుర భోగి పాయసంబు
చవులూరు కరివేప చివురాకుతో గమ

©KTBS
NOT TO BE REPUBLISHED

గమలాడు పైర వంకాయ కూర
తరుణ కుస్తుంబరీ దళమైత్రిమై నాల్క
త్రుప్పుడుల్చెడు నక్క దోస బజ్జి
క్రొత్త బెల్లపుదోడికోడలై మరగిన
ముదురుగుమ్మడిపండు ముదురుపులుసు

తే ॥ జిడ్డుదేరిన వెన్నల గడ్డ పెరుగు
గరగరిక జాటు ముంగారు చెరకు రసము
సంతరించితి విందు భోజనము సేయ
రండు రండని పిలిచె సంక్రమణ లక్ష్మి 3

సీ॥ లేబొట్టతో బిసాళించు నామునకు న
క్కోరు దూడలు వెండికొండలయ్యె
నిముసానకొక సారి నిండు నక్షయ పాత్ర
గాసిచే సాతాని గజ్జె విప్పె
కల్లపెల్లాని రంగము పెట్టె, గాకలీ నాదము
నాదమ్ము పంట యేనాది జంట
ప్రాజీర విడి పేదపడతి క్రొత్తలు దాల్చి
సూచించె శిశిరర్తు సుదతిరాక

ఆ॥ క్రొత్త కుసుమ కూడు కుత్తుగ బంటిగా
బిచ్చగాని కుక్క పెచ్చురిల్లె
చేవ తసిపి వేడ్క చెలువంబు కావరం
బగ్గలించె నుత్తరాయనమున. 4

**కవి పరిచయం:**

తుమ్మల సీతారామ మూర్తి చౌదరిగారు 1901 వ సం॥ న గుంటూరు మండలంలో జన్మించారు. ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా సేవలు అందించారు. చక్కని పాండిత్యంతో బాటు గ్రామీణ జీవనం, వ్యవసాయ రంగంలో చక్కని అవగాహనను పొందగలిగారు. ఈయన ధర్మజ్యోతి, రాష్ట్రగానం, పరిగపంట మున్నగు కావ్యాలు రచించారు. గాంధీజీ ఆత్మకథను పద్యకృతి గావించారు. ప్రస్తుత పాఠ్య భాగం 'సంక్రాంతి' 'పరిగ పంట' అను కృతి నుండి గ్రహింపబడింది.

© TBS NOT TO BE REPUBLISHED

**పాఠ్యభాగ సారాంశం :**

మకర సంక్రాంతి లక్ష్మి రూపు రేఖల్ని, ఆమె రాకను కవి మన కళ్ళకు గట్టి నట్లుగా చిత్రీకరించారు. ఆమె ముఖం నున్నగా నూరిన కొత్త పసుపు పూతతోను, ఆపూతపైగుమ్మడి పూవుల పుప్పొడి రేణువులు అద్దినట్లున్నది. మంచి రేగడి నేలలో పండి, కన్నుల పండువగా కనబడే మిరపపండు నుదుట బొట్టుగా అమరింది. పలుచని తెల్ల వస్త్రము కంటె కొంత దట్టమయిన తెల్లని మంచు చీర కట్టుకొన్నట్లున్నది. బంతి పూలను, చేమంతి పూలను చేర్చి కూర్చి తనకొప్పులో ముడిచింది. పంట కళ్ళాలను ఒబ్బిడి చేయడానికి పలుచని మబ్బుల గొడుగు నీడలో సంపదల సముద్రంవలె మకర సంక్రాంతి లక్ష్మి హేమంత వీధిలో కదలి వచ్చింది.

గర్భవతియైన తన కోడలి చేత ఒక అత్త భోగి పొంగలి పూజ పూర్తి చేయించింది. పండుగకు పుట్టినింటికి వచ్చిన తన కుమార్తె గులాబీల లాంటి చెక్కిళ్ళను ఒక తల్లి ఆనందంతో నొక్కింది. తనకు మారు వడ్డిస్తున్న మరదలి చేయి పట్టి తోసి చాలు, ఇక వద్దు అని ఒక బావ వారించాడు. కొత్తగాపెళ్ళయిన ఒక వధువు తన ఇంటి ముందు ముగ్గు వేస్తుంటే ఆమె గడసరి భర్త ఇంటినుండి బయటకు వెళ్తూ ఆమెపై నీళ్ళు చల్లాడట. అప్పుడే పండుగకై వచ్చిన ప్రియుని తలుపు చాటునుండి చూచి ఒక యువతి అతని అందాన్ని గమనిస్తూ నిలిచింది. తీయ తీయని అనురాగాల సామ్రాజ్యంలో ప్రపంచం మన్మథుని మకర ధ్వజం కింద కొలువు తీరినట్లుంది. అంటే ప్రేమాను రాగాలతో విలసిల్లుతోంది.

సంక్రాంతి పండుగ వేళకు పంటలన్నీ ఇల్లు చేరాయి. పండుగ నాడు రకరకాల వంటలు వండి విందు భోజనానికి రమ్మని మకర సంక్రాంతి లక్ష్మి పిలుస్తున్నది.

లేత పాలతో బాగా కాచి తీయ తీయగా కర్పూరము, ఏలకుల లాంటి సుగంధ ద్రవ్యాలతో చేసిన పాయసము, లేత కరివేపాకుతో గమ గమలాడే నాలుక నూరించు పైర వంకాయ కూర, (పైర వంకాయ అంటే వంగ తోటలో తొలుతగా కాచిన వంకాయలు) కొత్తిమీర ఆకుతో గలసి నాలుకకు బట్టిన తుప్పును వదలించే నక్క దోసకాయ బజ్జీలు, కొత్త బెల్లంతో కలిపి వండిన ముదురు గుమ్మడికాయ చిక్కని పులుసు, గడ్డపెరుగు, తాజా చెరకు రసం, ఇవన్నీ వడ్డించాను. విందు భోజనానికి రండు రండు అని మకర సంక్రాంత లక్ష్మి పిలుస్తున్నది.

ఆవు దూడలు వాటి లేత పొట్టల నిండుగా పాలు లాగి అలా మత్తుగా నిలబడి ఉన్నాయి. అవి తెల్లగా మెరుస్తూ వెండి కొండల వలె ఉన్నాయి. అక్షయ పాత్రకు ఊరి ప్రజలు విరివిగా భిక్ష పెట్టడంచే అది నిముషాని కొకసారి నిండిపోతుండేది. ఇక చాలను కొన్న సాతాని అయ్యవారు తన తలపైనుండి అక్షయ పాత్రను దించి, కాళ్ళగజ్జలు విప్పి తనపాటను ఆపేశాడు. ఏనాది జంట కల్ల పెల్లాని రంగము పెట్టి కాకలీ నాదము చేసి వినోదం కలిగించింది. చాల పేద స్త్రీలు కూడ పాత చీరలను విడచి కొత్త చీరలను కట్టుకొన్నారు అంటే ప్రకృతిలో ప్రతి వృక్షం పండుటాకులు రాల్చి, కొత్త చిగుళ్ళు తొడిగే శిశిర ఋతువు రాకను సూచిస్తున్నది. క్రొత్త బియ్యంకూడు బాగా తిన్న బిచ్చగాని కుక్క పెచ్చురిల్లింది. చలికి వణికే జీవకోటికి వెచ్చదనాన్నిచ్చే సూచన ఉత్తరాయనమున కన్పించింది.

© KTBS NOT TO BE REPUBLISHED

# అభ్యాసాలు

## I  కొత్త పదాలు.

కొసరి, దుమారము, కన్పండువ, వలిపెము, కబరీభరము, బరాబరులు, భాగ్యాల కడలి, చెణకి పుణికె, సోయగము, మకర ధ్వజము, త్రుప్పు, గరగరిక, నాము, అక్షయ పాత్ర, పెచ్చురిల్లె, చేవ, చెలువంబుకావరం

## II  పదాలకు అర్థాలు.

కొసరి = ప్రేమతో; పూదుమారము = పుప్పొడి; వలిపెము = పలుచని తెల్లవస్త్రము; కబరీ బరము = కొప్పు; భాగ్యాల = సంపదల; కడలి = సముద్రం; సోయగము = అందం; పైదలి = స్త్రీ; మకర = మొసలి; మకరధ్వజము = మొసలి చిత్రం గల జెండా (ఇది మన్మథుని జెండా); చవి = రుచి; పైరవంకాయ = వంగతోటలో తొలిసారిగా కాసిన వంకాయలు; కుస్తుంబరి = కొత్తిమిర; అక్షయ పాత్ర = ఎంత తీసుకున్నా తరిగి పోకుండా ఆహారాన్నిచ్చే పాత్ర. సాతాని అయ్యవారు తన తలపై పెట్టుకొని పాటలు పాడుచు భిక్షం సేకరించే పాత్ర; ప్రాజీర = పాతచీర; సుదతి = అందమైన పలువరుసకలది. (ఈ సందర్భంలో చెట్ల లేత చిగుళ్ళు అని అర్థం.)

## III  పర్యాయ పదాలు.

నెయ్యము - స్నేహము, మైత్రి, చెలిమి

పువ్వు - పుష్పం, విరి, కుసుమం, ప్రసూనం

కడలి - సముద్రం, సాగరం, జలధి

కర్పూరము - సారము , ఘనసారము

మగడు - భర్త, పెనిమిటి, పతి

## IV  ప్రకృతి - వికృతులు

భాగ్యము - బాగ్గెము

లక్ష్మి - లచ్చి

కర్పూరము - కప్పురము

స్నేహం - నెయ్యం

భోజనము - బోనము

క్రొత్త - కొత్త

## V  సంధులు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| చవులు | + | ఊరు | = | చవులూరు | - | సవర్ణదీర్ఘ సంధి |
| చివురు | + | ఆకు | = | చివురాకు | - | ఉత్వసంధి |

NOT TO BE REPUBLISHED ©KTBS

పుట్టిన + ఇల్లు = పుట్టినిల్లు - అకారసంధి
మధుర + అనురాగ = మధురానురాగ - సవర్ణదీర్ఘ సంధి
ఉత్తర + ఆయనము = ఉత్తరాయనము - సవర్ణదీర్ఘ సంధి

**VI సమాసాలు.**

పచ్చిపసుపు = పచ్చిదైన పసుపు - విశేషణ పూర్వ పద కర్మధారయ సమాసం
లేబొట్ట = లేతదైన పొట్ట - విశేషణ పూర్వ పద కర్మధారయ సమాసం
వెండి కొండలు = వెండివైన కొండలు - విశేషణ పూర్వ పద కర్మధారయ సమాసం
యానాది జంట = యానాదుల యొక్క జంట - షష్ఠీ తత్పురుష సమాసం

**VII ఈ క్రింది వానిని జతపరచి రాయండి.**

| అ | ఆ |
|---|---|
| 1. కన్పండువై పొలచు | మఖర ధ్వజము నెత్తి |
| 2. పంట కళ్ళాలు మును | పైర వంకాయ కూర |
| 3. జగము కొలువుండె | ముంగారు చెరకు రసము |
| 4. గమగమలాడు | మిర్వంపుపండు బొట్టు |
| 5. గరగరిక చాటు | బరాబరులు సేయ |

**VIII ఖాళీలను పూరించండి.**

1. నిముసానికొకసారి నిండు __________ పాత్ర.
2. బంతి పూలకు __________ నెయ్యముగూర్పి.
3. గూడుకట్టిన __________ గొడుగునీడ.
4. ముదురు __________ ముదురుపులుసు.
5. జిడ్డుదేరిన వెన్నల __________ పెరుగు.
6. సాతాని __________ విప్పె.

**IX ఈ ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబులు రాయండి.**

1. మకర సంక్రాంతి లక్ష్మి ఏ వీధిలో వచ్చింది?
2. సూర్యుడు ఏరాశిలోనికి ప్రవేశించిన రోజును సంక్రాంతిగా గుర్తించారు?
3. పైర వంకాయ అనగానేమి?
4. సాతాని అయ్యావారు ఎందుకు గజ్జె విప్పాడు?
5. ముంగారు చెరకు రసం ఎలా ఉంటుంది?
6. విందు భోజనానికి రమ్మని ఎవరు పిలిచారు?

@KTBS NOT TO BE REPUBLISHED

7. సంక్రాంతి లక్ష్మి ఏయే పూలను కొప్పున ధరించింది?

8. మకర సంక్రాంతి పండుగ ఏ ఋతువులో వస్తుంది?

9. బిచ్చగాని కుక్క ఎందుకు పెచ్చరిల్లింది?

10. సంక్రాంతి పండుగతో ఏ ఆయనం ప్రారంభమవుతుంది?

**X ఈ ప్రశ్నలకు రెండు మూడు వాక్యాల్లో జవాబులు రాయండి.**

1. భోగి పొంగలి పూజ ఎవరు ఎవరిచే చేయించారు?
2. మకర సంక్రాంతి లక్ష్మి ఎందుకు, ఎలా వస్తున్నట్లుంది?
3. పుట్టి నింటికి వచ్చిన కుమార్తెను తల్లి ఎలా లాలించింది?
4. పైర వంకాయకూర ఎలా ఉంది?
5. ఆవుదూడలు ఎలా కనబడుతున్నాయి?
6. 'సంక్రాంతి' పాఠ్య భాగం ఏ కావ్యం నుండి గ్రహింప బడింది?

**XI ఈ క్రింది ప్రశ్నలకు వివరంగా జవాబులు రాయండి.**

1. మకర సంక్రాంతి లక్ష్మి ఆకారాన్ని కవి ఎలా వర్ణించాడు?
2. విందు భోజనానికి సంక్రాంతి లక్ష్మి ఇచ్చిన వంటల వివరాలను రాయండి.
3. సంక్రాంతి పండుగ సంబరాలను తెలపండి.
4. సంక్రాంతి పండుగ ఆచరణలోని విశేషాలను తెలపండి.

XII కింది సందర్భాలను వివరించండి.

1. కదలి వచ్చెను భాగ్యాల కడలి వోలె
2. తలుపు చాటున నొక్క పైదలి చెమర్చె
3. రండు రండని పిల్చె సంక్రమణ లక్ష్మి

**XIII విద్యార్థులకు సూచనలు.**

1. మన పండుగల పేర్లను పట్టి చేయండి. ఆ పండుగలు ఏ నెలలో, ఏ ఋతువులో వస్తాయో తెలుసుకోండి. ఆయా పండుగల ఆచరణలో గల విశేషాలను తెలుసుకోండి.
2. సాంప్రదాయ పండుగలకు, జాతీయ పండుగలకు గల వ్యత్యాసమేమి? మన జాతీయ పండుగల ఆచరణా విధానాన్ని తెలుసుకోండి.
3. ఉపాధ్యాయుల సహాయంతో మన తెలుగు నెలలు, ఋతువులు, ఒక్కొక ఋతువు యొక్క విశేషాలను పట్టి చేయండి.

©KTBS NOT TO BE REPUBLISHED

**ప్రణాళికా కార్యం.**

మనప్రాంతం, మన దేశంలోనే కాకుండా ఇతర ప్రాంతాలు, ఇతర దేశాలలో జరుపుకొనే పండుగలు, ఆ పండుగల విశేషాలు, పండుగలు జరుపుకొనే విధానాల వివరాలను సేకరించండి.

## XIV భాషా క్రీడ.

గళ్ళలో ఇవ్వబడిన పండుగలను గుర్తించి పట్టిక రాయండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ను | జా | రం | శ్రీ | మ | హా | శి | వ | రా | త్రి |
| వి | న | శ్రీ | కృ | ష్ణ | జ | న్మా | ష్ట | మి | భో |
| నా | ర | రా | ష్ణ | అ | ఈద్ | దీ | క్రి | స్మ | సు |
| య | క | మ | జ | ట్ల | ద | పా | మొ | సం | క |
| క | చ | న | యం | త | శ | వ | హ | క్రాం | ను |
| చ | తు | వ | తి | ద్దె | రా | ళి | రం | తి | మ |
| వి | ర్థ | మి | చం | ద్ర | మా | న | ఉ | గా | ది |
| తి | శి | నూ | త | న | సం | వ | త్స | రా | ది |

1. ఉగాది
2. ------------
3. ------------
4. ------------
5. ------------
6. ------------
7. ------------
8. ------------
9. ------------
10. ------------
11. ------------
12. ------------
13. ------------
14. ------------
15. ------------

********

*What we want are Western science coupled with Vedanta,*
*Brahmacharya as the guiding motto.*
*and also Shradha and faith in one's own self.*

*Don't look back – look forward, you have infinite energy,*
*infinite enthusiasm, infinite daring, and infinite patience*
*– then alone can great deeds be accomplished.*

***-Swami Vivekananda***

@KTBS NOT TO BE REPUBLISHED

# 5. శతక పద్యాలు

-కంచెర్ల గోపన్న, ధూర్జటి, ఏనుగు లక్ష్మణ కవి

A4E2P6

కవులు సమాజానికి చక్కని నీతులు చెప్పడానికి, సంఘంలోని లోప దోషాలను ఎత్తి చూపడానికి, భక్తిని ప్రకటించడానికి శతకాలను రచించారు. శతకం అంటే నూరు పద్యాలు కలది అని అర్థం. కొందరు కవులు వందకంటే ఎక్కువ పద్యాలను రచించారు. మరి కొందరు కొన్ని వందల పద్యాలను రచించారు. సామాన్యంగా శతకాలకు మకుటం ఉంటుంది. తెలుగులో దాశరథి శతకం, సుమతి శతకం, భాస్కర శతకం మొదలగునవి ప్రసిద్ధములు, సంస్కృతంలో భర్తృహరి రచించిన సుభాషిత త్రిశతిని ఏనుగు లక్ష్మణ కవి, పుష్పగిరి తిమ్మన, ఎలకూచి బాలసరస్వతి తెలుగున కనువదించారు. ఈ పద్యాలకు మకుటం ఉండదు. శతక పద్యాలు నీతి దాయకమై, ప్రపంచ జ్ఞానాన్ని పెంచి మనో వికాసానికి తోడ్పడుతాయి. విద్యార్థులు శతక పద్యాలను చదివి అర్థం జేసుకొని కంఠస్థం చేయడం మంచిది. ఇపుడు మనం కంచెర్లగోపన్న రచించిన దాశరథి శతకం నుండి 3 పద్యాలు, ధూర్జటి మహాకవి రచించిన శ్రీ కాళ హస్తీశ్వర శతకము నుండి 3 పద్యాలు, ఏనుగు లక్ష్మణ కవి అనువదించిన సుభాషిత రత్నావళి నుండి 4 పద్యాలను చదువబోతున్నాము.

NOT TO BE REPUBLISHED @KTBS

చం. సిరిగల నాడు మైమరచి చిక్కిన నాడు దలంచి పుణ్యముల్
పొరిబొరి సేయనైతినని పొక్కిన గల్గునె గాలి చిచ్చుపై
గెరలిన వేళ దప్పిగొని కీడ్పడు వేళ జలంబు గోరి త
త్తరమునఁద్రవ్వినన్ గలదె దాశరథీ! కరుణాపయోనిధీ! 1

* ఉ. నోచిన తల్లిదండ్రికి దనూభవుడొక్కడె చాలు మేటి చే
జాచని వాడు, వేరొకడు చాచిన లేదన కిచ్చు వాడు, నో
రాచి నిజంబు కాని పలుకాడని వాడు, రణంబులోన మేన్
డాచని వాడు భద్రగిరి దాశరథీ! కరుణా పయోనిధీ! 2

ఉ. నేనొనరించు పాపము లనేకములైనను నాదు జిహ్వకుం
బానక మయ్యె మీ పరమ పావన నామము దొంటి చిల్క రా
మా! నను గావుమన్న తుది మాటకు సద్గతిఁ జెందె గావునన్
దాని ధరింప గోరెదను, దాశరథీ! కరుణాపయోనిధీ! 3

**-కంచెర్లగోపన్న**

శా. ఏ వేదంబు పఠించె లూత భుజగంబే శాస్త్రము ల్చూచె, దా
నే విద్యాభ్యసనంబొనర్చె గరి, చెంచే మంత్ర మూహించె, బో
ధావిర్భావ నిదానముల్ చదువులయ్యా? కావు! నీపాదసం
సేవాసక్తియె కాక జంతు తతికిన్ శ్రీ కాళహస్తీశ్వరా! 4

శా. రాజుల్మత్తులు, వారి సేవ నరక ప్రాయంబు, వారిచ్చు నం
భోజాక్షీ చతురంతయాన తురగీ భూషాదు లాత్మవ్యథా
బీజంబుల్, తదపేక్ష చాలు పరితృప్తిన్ పొందితిన్, జ్ఞానల
క్ష్మీజాగ్రత్పరిణామ మిమ్ము, దయతో శ్రీకాళహస్తీశ్వరా! 5

✻ మ. కొడుకుల్ బుట్టరటంచు నేడ్తురవివేకుల్ జీవన భ్రాంతులై
కొడుకుల్ పుట్టరె కౌరవేంద్రున కనేకుల్ వారిచే నేగతుల్
వడిసెన్ పుత్రులులేని యాశుకునకున్ వాటిల్లెనే దుర్గతుల్
చెడునే మోక్షపథం బపుత్రకునకున్ శ్రీకాళహస్తీశ్వరా! 6

- ధూర్జటి

✻ ఉ. విద్య నిగూఢ గుప్తమగు విత్తము, రూపము పూరుషాళికిన్
విద్యయశస్సు, భోగకరి, విద్య గురుండు విదేశ బంధుడున్
విద్య విశిష్ట దైవతము, విద్యకు సాటి ధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము, విద్య నెరుంగని వాడు మర్త్యుడే ? 7

శా. ఆకాశంబున నుండి శంభుని శిరంబందుండి శీతాద్రి సు
శ్లోకంబైన హిమాద్రి నుండి భువి, భూలోకంబు నందుండి య
స్తోకాంబోధి, పయోధినుండి పవనాంధోలోకమున్ జేరె గం
గా కూలంకష పెక్కు భంగులు వివేక భ్రష్టసంపాతముల్ 8

✻ ఉ. నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చు నా
నీరమె శుక్తిలో బడి మణిత్వము గాంచు సమంచిత ప్రభం
బౌరుష వృత్తు లిట్లధము మధ్యము నుత్తము గొల్చు వారికిన్ 9

NOT TO BE REPUBLISHED ©KTBS

తే. మొదలు జూచిన కడుగొప్ప పిదప కురుచ
యాది కొంచము తర్వాత నధిక మగుచు
తనరు దినపూర్వ పరభాగ జనితమైన
ఛాయ పోలిక కుజన సజ్జనుల మైత్రి.

-ఏనుగు లక్ష్మణ కవి.

## కవుల పరిచయం.

### 1. కంచెర్ల గోపన్న

గోల్కొండను పరిపాలించిన తానీషావద్ద మంత్రులుగా నుండిన అక్కన్న, మాదన్నల మేనల్లుడే కంచర్ల గోపన్న. ఈయన భద్రాచలం తాసిల్దారుగా పనిచేశాడు. తానీషాగారి అనుమతి లేకుండా ఆరు లక్షల రూపాయల వ్యయంతో శ్రీరామాలయాన్ని నిర్మించాడు. అందుకు శిక్షగా తానీషా గోపన్నను బంధించి చెరసాలలో నుంచాడు. రామ లక్ష్మణులే స్వయంగా వచ్చి తానీషాకు ఇవ్వవలసిన ధనం చెల్లించి కంచెర్ల గోపన్నను చెర నుండి విడిపించినట్లు చారిత్రక కథలున్నాయి.

జైలులోనున్నపుడు శ్రీరామ భక్తుడయిన గోపన్న శ్రీరామ చంద్రుని తలచు కొంటూ దాశరథి శతకాన్ని రాశాడు. అప్పటి నుండి గోపన్న రామదాసుగా ప్రసిద్ధిగాంచాడు. ఈయన కవిత్వం భక్తిరసపూరితమై ఉంటుంది.

### 2. ధూర్జటి

16వ శతాబ్దమున శ్రీకృష్ణ దేవరాయల వారి ఆస్థానమున నుండిన అష్టదిగ్గజాలలో ధూర్జటి ఒకరు. ఈయన పరమ శివభక్తుడు. ధూర్జటి కవిత్వం కొంత ప్రౌఢముగాను, మధురభావాలతోను, వర్ణనలతోను చదవడానికి ఆసక్తికరంగా ఉంటుంది. సాహితీ సమరాంగణ సార్వభౌముడైన శ్రీ కృష్ణ దేవరాయలు వీరి కవిత్వాన్ని మెచ్చుకొంటూ "స్తుతమతియైన యాంధ్ర కవి ధూర్జటి పల్కుల కేల గల్గెనో ఈ యతులిత మాధురీ మహిమ" అనే చాటువును చెప్పారట. దీనిని బట్టి ధూర్జటి మహాకవి గొప్పతనం అర్థమవుతుంది. ఈయన శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం, శ్రీకాళహస్తీశ్వర శతకాలను రచించాడు. ఇవి రెండును చాల ప్రజాదరణ పొందిన రచనలు.

### 3. ఏనుగు లక్ష్మణ కవి

ఇతడు 18వ శతాబ్దమునకు చెందిన కవి. వీరి పూర్వీకులలో ఒకరు గజపతులనుండి ఏనుగును బహుమతిగా పొందుట వల్ల వీరి ఇంటిపేరు 'ఏనుగు' అయ్యింది. లక్ష్మణ కవి పెద్దాపురం సంస్థానంలో ఆస్థాన కవిగా ఉండేవాడు. సంస్కృతంలో భర్తృహరి రచించిన సుభాషితత్రిశతిని ఈయన సుభాషిత రత్నావళి పేరుతో తెనిగించాడు. ఇతని అనువాదం సరళంగాను, మధురంగాను ఉంటుంది. తన కృతిని సోమేశ్వర స్వామికి అంకితమిచ్చాడు. విశ్వామిత్ర చరిత్రము, రామ విలాస ప్రబంధము నృసింహ దండకము మొదలైనవి ఇతని ఇతర కృతులు.

### పాఠ్యభాగ సారాంశం :

ఓ రామా! సిరి సంపదలు కలిగియున్న రోజులలో ధన గర్వంతో కన్ను మిన్ను గానక ప్రవర్తించి పుణ్యములు చేయక, ఆ సిరిసంపదలు పోయినపుడు అయ్యో! నేను సిరి సంపదలున్న నాడు పుణ్య

NOT TO BE REPUBLISHED @KTBS

కార్యములు, దాన ధర్మములు చేయక పోతినని చింతించుటచే ప్రయోజన మేమున్నది? దాహం వేసినపుడు, అగ్నికి గాలితోడై సర్వమును దహించునపుడు నీటి కొరకు బావిత్రవ్వుటకు ప్రయత్నించినట్లు అజ్ఞాన కృత్యమగును.

ఓ రామా! పుత్ర సంతానమునకై చక్కనినోము నోచిన తల్లిదండ్రులకు కుమారుడు ఒక్కడైనను చాలు. అతను పదుగురిలో మేటియైన వాడు, వేరొకరి వద్ద చేయి చాచి యేదియు యాచించని వాడు, ఒకవేళ వేరొకరు తననుండి యేదైనా కోరినచో లేదనకుండా ఇచ్చేవాడు, నోరు తెరచి మాటలాడినచో సత్యమేకాని అసత్యములు పలుకని వాడు, యుద్ధంలో పిరికి తనంతో పారిపోక పోరాడేవాడు అలాంటి కుమారుడే తల్లిదండ్రులకు నోములపంట.

ఓ కరుణా సముద్రుడవైన దశరథ పుత్రా!రామచంద్రా! పూర్వం ఒక చిలుక తన చివరి కాలంలో "రామా! నను కాపాడు" అని అన్నందుకు దానికి ముక్తినిచ్చితివి. నేను ఎన్నో పాపములు చేసియున్నను నాకాతారక మంత్రమే తీయని పానకమయింది. కావున నేను గూడా నిత్యం నీ నామ స్మరణ గావించి ముక్తి పొంద కోరాను.

శ్రీ కాళ హస్తిలో వెలసిన ఓ ఈశ్వరా! నీచే మోక్షమును పొందిన సాలెపురుగు ఏ వేదములు చదివింది? పాము ఏ శాస్త్రాలు చూసింది? ఏనుగు ఏ చదువులు చదివింది? చెంచు తిన్నడు ఏ మంత్రాలు వల్లించాడు? గురుకులాలలో గురువులు నేర్పిన చదువులే చదువులా! అయ్యా! కాదు. నీపాద సేవాసక్తియే ప్రాణికోటికి చదువు సంధ్యలు.

ఓ శ్రీకాళహస్తీశ్వరా! రాజులు భోగభాగ్యాలతో మదించి యుంటారు. వారిచ్చే కానుకలు తీసుకోవడం, వారిని సేవించడం నరకానికి సమానం. వారిచ్చే భూషణాలు, గుర్రాలు, పరివారసేవ, పల్లకీల సేవలు అన్నీ మనస్సుకు బాధ కలిగిస్తాయి. ఆ అనుభవాలపై నాకు ఇష్టం పోయింది. జీవితంలో తృప్తి చెందాను. మోక్షమార్గం తప్పిపోకుండేటట్లు నాకు ఆత్మ జ్ఞానాన్ని ప్రసాదించు తండ్రీ!

శ్రీ కాళహస్తీశ్వరా! ఎందరో తెలివి తక్కువవారు జీవితంపై భ్రాంతితో వారికి కొడుకులు పుట్టలేదని బాధపడతారు. ధృతరాష్ట్రునకు నూరు మంది కొడుకులు పుట్టలేదా! వారివలన ఆయనకు మోక్షం కలిగిందా? కొడుకులే లేని శుక మహర్షికి దుర్గతులు కలిగాయా? మోక్షమార్గమున నడచుకొనే వారికి కొడుకులు లేనంత మాత్రాన మోక్షం కలుగక పోదు.

విద్య ఎవరికీ కన పడని సంపద. విద్య మనిషి వ్యక్తిత్వాన్ని వికసింప చేస్తుంది. విద్య కీర్తిని ఇస్తుంది. భోగ భాగ్యాల్నిస్తుంది. విద్య మనకు అన్ని వేళల్లో దారిచూపేదీపం. విదేశాలలో ఉన్న వేళలో బంధువులాంటిది. విద్య దేవతలలో కెల్ల విశిష్టమైనది. ఎప్పుడూ మనతో ఉంటుంది. విద్యకు సాటియైన ధనం ఈ ప్రపంచంలో మరొకటి లేదు. విద్యను మహారాజులు కూడా గౌరవిస్తారు. ఇట్టి విద్యను నేర్చుకోని వ్యక్తి మానవుడు కాజాలడు.

గంగ ఆకాశం నుండి శివుని తలమీదికి, శివుని తలపైనుండి హిమాలయాలకు, హిమాలయాలనుండి భూమి మీదికి, భూమి నుండి సముద్రానికి, సముద్రం నుండి, పాతాళానికి చేరింది. అదే విధంగా తెలివి తక్కువవాళ్ళు ఎన్నోవిధాలుగా దారి తప్పి తమ ఉనికిని పోగొట్టుకొంటారు.

నీరు వేడిగావుండే లోహంపై పడితే తక్షణం ఆవిరై పోతుంది. ఆ నీరే తామరాకుపై పడితే ముత్యంలా నిలిచి ప్రకాశిస్తుంది. అదేనీరు ముత్యపు చిప్పలో పడితే నవరత్నాల్లో ఒకటైన ముత్యంగా మారి ప్రకాశిస్తుంది. అదేవిధంగా నీచ, మధ్యమ, ఉత్తమ ప్రభువులను సేవించే వారికి గతులు ప్రాప్తిస్తాయి.

©KTBS NOT TO BE REPUBLISHED

ఉదయం మన నీడను చూస్తే అది చాల పొడవుగా వుంటుంది. క్రమంగా మధ్యాహ్న మయ్యేసరికి అది చిన్నదైపోతుంది. మధ్యాహ్నం తర్వాత నీడ మొదట చాల పొట్టిగా వుంటుంది. క్రమంగా సాయంకాలానికి చాలా పొడవుగా పెరుగుతుంది. అదే విధంగా చెడ్డవారి స్నేహం ఉదయం నీడవలె మొదట చాల గొప్పగా వుంటుంది. క్రమంగా అది సన్నగిల్లి పోతుంది. మంచి వారి స్నేహం మొదట అంతగొప్ప అని పించదు. కాని క్రమంగా అన్యోన్యత పెరిగి సాయంకాలం నీడలా ఆ స్నేహం చాలాకాలం కొనసాగుతుంది.

## అభ్యాసాలు

### I కొత్త పదాలు.

మైమరచు, చిక్కిన నాడు, పొక్కిన, కెరలు, తత్తరమున, జిహ్వ, మత్తులు, చతురంతయానం, తురగము, భ్రాంతి, విత్తము, భోగకరి, విశిష్ట నృపాలుడు, మర్త్యుడు, శంభుడు, శీతాద్రి, పవనాంధోలోకము, తప్తలోహము, నళినీ దళము, శుక్తి, కుజనులు, భంగి, పేట, సద్గతి, నరకము.

### II పదాలకు అర్థాలు.

సిరి = సంపద, లక్ష్మి; కలనాడు = సంపద కలిగిన కాలంలో; మైమరచి = ఒళ్ళుమరచి; కర్తవ్యం మరచి; చిక్కిన నాడు = శరీర శక్తి, సంపదలు తగ్గినపుడు; పొక్కిన = పశ్చాత్తాప పడిన; చిచ్చు = అగ్గి; భద్రగిరి = భద్రుడు తపస్సు చేసిన కొండ; దాశరథీ = దశరథ మహారాజ కుమారా! రామా! కరుణాపయోనిధీ = దయాసముద్రుడా!; నోచిన = నోమునోచిన (భక్తితో మొక్కిన); తనూభవుడు = కుమారుడు; మేటి = గొప్పవాడు; నోరాచిన = నోరుతెరచి మాట్లాడిన; రణము = యుద్ధం; మేను = శరీరం; ఒనరించు = చేయు; నాదు = నాయొక్క; జిహ్వకు = నాలుకకు; పానకము = తీయనైన పానీయం; తుదిమాట = చివరిమాట; సద్గతి = మంచిగతి, మోక్షం; లూత = సాలెపురుగు; భుజంగము = పాము; కరి = ఏనుగు; మత్తులు = మదించిన వారు; నరకపాయము = నరకమునకు సమానం; అంబోజాక్షి = తామర రేకుల వంటి కన్నులు గల స్త్రీ; తురగము = గుర్రం; భూషలు = ఆభరణాలు; ఆత్మవ్యథ = ఆత్మకు బాధ; ఆపేక్ష = కోరిక; అవివేకులు = తెలివి లేనివారు; భ్రాంతి = భ్రమ; కౌరవేంద్రుడు = కౌరవ చక్రవర్తి, ధృతరాష్ట్రుడు; గతుల్ = సద్గతి, దుర్గతి అను రెండు జీవన గతులు; మోక్షపథం = మోక్షమార్గము; అపుత్రకుడు = పుత్రులు లేని వాడు; శ్రీ కాళహస్తీశ్వరా = శ్రీ కాళహస్తిలో వెలసిన ఈశ్వరా!; నిగూఢ గుప్తం = రహస్యంగా దాచబడినది; విత్తము = ధనం; యశస్సు = కీర్తి; భోగకరి = భోగ భాగ్యాలిచ్చేది; విశిష్టదైవతము = గొప్పమహిమ కల దేవత; ఇలన్ = భూమిపై; నృపాలుడు = రాజు; మర్త్యుడే = మనుష్యుడా?; శంభుని = ఈశ్వరుని; శిరము = తల; శీతాద్రి = చల్లని కొండ, హిమలయ పర్వతం; పయోనిధి = సముద్రం; పవానాంధోలోకం = పాతాళ లోకం; భంగులు = విధాలు; వివేక భ్రష్ట సంపాతముల్ = వివేకములేని వారి పాట్లు; వివేకము = తెలివి; భ్రష్ట = కోల్పోయిన; సంపాతముల్ = పాట్లు (పడు బాట్లు) ; తప్తలోహమున = ఎర్రగా కాగినలోహంపైన; అనామకమై = పేరు లేకుండా; ముత్యమట్లు = ముత్యం మాదిరి; నళినీ దళము = తామరాకు; తనర్చు = ప్రకాశించు; శుక్తి = ముత్యపు చిప్ప; మణిత్వము గాంచు = మణి యగును; సమంచిత ప్రభన్ = తగిన కాంతితో; పౌరుష = పురుషులకు సంబంధించిన; అధమ = నీచ; మధ్యమ = మధ్యరకం; ఉత్తమ = మేలైన, మంచి; కొల్చు = కొలిచెడి, సేవలు చేసెడి.

NOT TO BE REPUBLISHED © KTBS

## III వివరణలు.

శ్రీ కాళహస్తి = శ్రీ అంటే సాలెపురుగు, కాళ అంటే సర్పము, హస్తి అనగా ఏనుగు. పూర్వం ఒక శివలింగం సేవలో సాలె పురుగు, పాము, ఏనుగు ఒకటిగ మోక్షం పొందెనట. అప్పటి నుండి ఆపుణ్యక్షేత్రానికి శ్రీ కాళహస్తి అని పేరు. శ్రీకాళహస్తి ఆంధ్ర ప్రదేశ్ లోని చిత్తూరు జిల్లాలో తిరుపతికి 40 కి.మీ దూరంలో వెలసి వుంది.

నరక ప్రాయము = భూలోకం పైన స్వర్గ, నరకలోకాలున్నాయని మన నమ్మకం. పుణ్యం చేసిన మనుషులు మరణానంతరం స్వర్గానికి పోతారట, పాపంజేసిన వారు నరకానికి పోయి అచట నరకయాతనలు అనుభవిస్తారట. ఇచట రాజుల సేవ నరకానికి సమానం అనే అర్థంతో నరక ప్రాయం అని అన్నారు.

గతి = గతి అంటే మార్గం. మోక్షమార్గము నొందుటను సద్గతి అంటారు. పుత్రుడు అంటే పున్నామ నరకము నుండి రక్షించేవాడని అర్థం. ఈ భ్రాంతితో కొడుకులు పుట్ట లేదని కొందరు అవివేకులు చింతిస్తారు. ధృతరాష్ట్రునికి నూరు మంది పుత్రులుండి కూడ అతని కంటె ముందే వారు చనిపోయారు. వారివల్ల ధృతరాష్ట్రునికి సద్గతు లెక్కడుంటాయి? కడుపుకోత మాత్రం మిగిలింది. శుకమహర్షికి పుత్రులు లేకున్నా అతనికి స్వర్గ ప్రాప్తి కలిగింది. పుత్రులు లేనంత మాత్రాన సద్గతి కలుగక పోదు.

## IV పర్యాయ పదాలు.

దైవతము - దేవుడు - వేల్పు - సురుడు

నృపాలుడు - రాజు - నరేశుడు - భూమీశుడు

కరి - ఏనుగు - గజము - దంతి - హస్తి

గుర్రం - తురగం - హయం - అశ్వం

కొడుకు - తనయుడు - సుతుడు - పుత్రుడు

## V ప్రకృతి - వికృతి

శ్రీ - సిరి

మోక్షము - మోచ్చము

వ్యథ - వెత

విద్య - విద్దె, విద్దియ

## VI సంధులు.

పలుకు + ఆడు = పలుకాడు - ఉకార సంధి

ముష్కర + అధముడు = ముష్కరాధముడు - సవర్ణదీర్ఘ సంధి

@KTBS NOT TO BE REPUBLISHED

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| కౌరవ | + | ఇంద్రుడు | = | కౌరవేంద్రుడు | - | గుణసంధి |
| లేదనక | + | ఇచ్చువాడు | = | లేదనకిచ్చువాడు | - | అకార సంధి |
| చెంచు | + | ఏమంత్రము | = | చెంచేమంత్రము | - | ఉకార సంధి |

**VII క్రింది ఖాళీలను నింపండి.**

1. కొడుకులు __________ నేడ్తు రవివేకుల్.
2. చెడునే __________ బపుత్రకునకున్.
3. భద్రగిరి దాశరథీ __________ .
4. నోచిన తల్లి దండ్రికి తనూభవు __________ చాలు.
5. విద్య గురుండు, __________ బంధుడున్.
6. ఆ నీరమె శుక్తిలో బడి __________ గాంచు.

**VIII జతపరచి రాయండి.**

| | | |
|---|---|---|
| 1. | విద్య | తనూభవుడొక్కడు చాలు |
| 2. | నీరము తప్తలోహమున | కడుగొప్ప |
| 3. | శ్రీ కాళహస్తి | నిగూఢ గుప్తమగు విత్తము |
| 4. | నోచిన తల్లిదండ్రికి | అనామకమై నశించును |
| 5. | మొదలు జూచిన | పుణ్యక్షేత్రం |

**IX ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.**

1. శ్రీ కాళహస్తీశ్వర శతకాన్ని రాసిన కవి ఎవరు?
2. రాజుల సేవ ఎట్టిది?
3. అవివేకులు ఎందుకు ఏడుస్తారు?
4. పుత్రులు లేనివారికి మోక్షం దొరకదా?
5. దాశరథి శతకాన్ని ఎవరు రాశారు?
6. ఉదయం నీడ ఎలా ఉంటుంది?
7. విద్య ఎలాంటి ధనం?
8. గంగ ఆకాశం నుండి ఎచ్చటికి దూకింది?
9. తామరాకుపై బడిన నీరు ఎట్లుంటుంది?
10. మంచి వారి స్నేహాన్ని కవి దేనితో పోల్చారు?

@KTBS NOT TO BE REPUBLISHED

## X ఈ క్రింది ప్రశ్నలకు 4 లేక 5 వాక్యాల్లో జవాబులు వ్రాయండి.

1. విద్య మనకు ఏమేమి ఇస్తుంది?
2. అధమ, మధ్యమ, ఉత్తమ ప్రభువులను సేవించే వారి స్థితి ఎట్లుంటుంది?
3. కొడుకు ఒక్కడైనను వాడు ఎలాంటి వాడై వుండాలి?
4. చెడ్డవారి, మంచివారి స్నేహాన్ని ఎలాపోల్చి చెప్పారు?
5. సిరి సంపదలున్నపుడు పుణ్యము చేయక పోయినచో అది మరల సాధ్యంకాదు ఎట్లు?
6. కొడుకులు లేకున్నా మోక్షం లభిస్తుందని ఎలా చెప్పగలరు?
7. జంతుజాతికి చదువుకంటె ఏదిగొప్ప? ఎట్లు?
8. రాజుల సేవ ఎటువంటిది? ఎందుకు?
9. కొడుకులు కలిగిన ధృతరాష్ట్రుని పరిస్థితి ఎట్టిది?
10. శతకం అనగానేమి? మీకు తెలిసిన కొన్ని శతకాల పేర్లు రాయండి.

## XI కింది సందర్భాలను వివరించండి.

1. నను గావుమన్న తుది మాటకు సద్గతిం జెందె
2. ఆ శుకునకున్ వాటిల్లెనే దుర్గతుల్?
3. విద్య నెరుంగని వాడు మర్త్యుడే?
4. పౌరుష వృత్తు లిట్లధము మధ్యము నుత్తము గొల్చు వారికిన్

## XII ఈ పదాలను మీ సొంత వాక్యాల్లో ఉపయోగించి రాయండి.

1. మైమరచి 2. తత్తరమున 3. చేజాచని వాడు 4. పరితృప్తి
5. పూజితము 6. విశిష్ట దైవతము 7. సేవాసక్తి

## XIII గుంపునకు చెందని పదాలను గుర్తించండి.

1. విద్య, కలం, పుస్తకం, ధనం, విద్యార్థి
2. బావి, చెరువు, నది, సముద్రం, ఉద్యానవనం
3. కడవ, పాము, ఏనుగు, సింహం, పులి
4. మోక్షం, సంపదలు, ఆభరణాలు, వాహనాలు
5. పద్యం, పాఠం, గద్యం, సేద్యం, నాటకం

© KTBS NOT TO BE REPUBLISHED

**XIV విద్యార్థులకు సూచనలు, (ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.)**

1. శ్రీ కాళహస్తిలో సాలెపురుగు, పాము, ఏనుగు మోక్షము పొందిన కథ.
2. తిన్నడు శివుని మెప్పించిన కథ.
3. భద్రాచలంలో శ్రీరామచంద్రుడు వెలసిన కథ.

**XV. ఉపాధ్యాయులకు సూచనలు.**

1. సందర్భానుసారంగా అప్పుడప్పుడు శతక పద్యాలను చెప్పి, వివరించండి.
2. గ్రంథాలయాలనుండి గాని లేక కొని గాని శతకాలను పిల్లలకు అందజేయండి.

**XVI ప్రణాళికా కార్యం.**

1. శ్రీ కాళహస్తి, తిరుపతి, ధర్మస్థళ, మీరు సందర్శించిన పుణ్యక్షేత్రాలను గురించి రాయండి. చిత్రాలను సేకరించి అతికించండి.
2. మీ తెలుగు పాఠ్యపుస్తకంలోని ప్రతి పాఠ, పద్య భాగాల రచయిత, కాలము, బిరుదులు, వారి ఇతర రచనలను అంకణాళ పట్టికలో రాయండి.

********

This is the first lesson to learn: be determined not to curse anything outside, not to lay the blame upon anyone outside, but stand up, lay the blame on yourself. You will find that is always true. Get hold of yourself.

***- Swami Vivekananda***

@KTBS
NOT TO BE REPUBLISHED

H9X3Q9

# గద్యభాగం

## 1. కాశ్మీర దర్శనం

- ఆచార్య నాయని కృష్ణకుమారి.

(భారత దేశంలో కాశ్మీరం సుప్రసిద్ధ ప్రదేశం. కొండలపైన చాలా ఎత్తున ఉన్న సుందర నందనవనం. ఎత్తుగానున్న కొండ శిఖరాలు, ఏపుగా పెరిగిన చెట్లు, తీగలు, పూలు, మంచు, సెలయేళ్ళు, తోటలున్న ఆహ్లాదకరమైన ప్రకృతి యాత్రికులను ఆకర్షిస్తుంటుంది. 1967 లో రచయిత్రి కాశ్మీర సందర్శనం చేసి రచించిన 'కాశ్మీర దీపకళిక' లో నుంచి గ్రహించిన ప్రస్తుత పాఠం 'కాశ్మీర దర్శనం' కాశ్మీర విశేషాలను కన్నులకు కట్టినట్లు వివరిస్తుంది.)

అతి ప్రాచీన కాలం నుండి పేరు ప్రతిష్ఠలు వహించిన కాశ్మీర భూమిని చూడబోతున్నామనే ఆతురత మా నరనరాల్లో నిండి ఉంది. బస్ ముందుకు సాగుతుండగా చల్లని ప్రభాత పవనం ఒంటిని తాకుతూ కన్నతల్లి స్పర్శలా హాయినీ, ఉపశమనాన్నీ కలిగిస్తోంది. కనిపించీ కనిపించనట్లున్న ఆ పర్వత శిఖరాలు మనస్సును ఏదో అవ్యక్తభావంలో నింపుతున్నవి. చుట్టు నేల అంతా రాతిమయం. మోదుగ చెట్లు, అడవి తంగేడు, చీమచింత జాతికి చెందిన చెట్లు ఎక్కడ చూచినా కుప్పలు తెప్పలుగా దృష్టిపథంలో పడి వెనక్కు జారిపోసాగినాయ్. రోడ్డుకు రెండు ప్రక్కలా గ్రామఫోను పువ్వుల చెట్లూ, తుంగ దుబ్బులూ ! అక్కడ కనిపించే రాళ్ళన్నీ గుండ్రంగా నునుపుదేలి ధూసర వర్ణ శోభితాలయి ఉన్నాయి. కొండవాగుల్లోని నీళ్ళు ఎర్రగా మరగగాచిన చిక్కని ఇరాన్ హోటల్లోని టీ రంగులో ఉన్నాయి. కొండలపై యెత్తున ఎక్కడో వర్షం పడి యెర్రమట్టితో సహా కిందికి జాలువారే నీళ్ళ శోభ! కనుచూపు మేరలో ప్రకృతి శోభ తప్ప మరొకటి కనిపించరాని దారిలో మధ్య మధ్యన అక్కడక్కడా మిలటరీ హెడ్క్వార్టర్స్ అడ్డుతగిలేవి.

దాదాపు మధ్యాహ్నం కావస్తోంది. జమ్మూ చేరుకున్నాము. ఎండ మండుతోంది. ఈ కనపడే కొండల అవతల మంచు తొడుగు మనుషుల్ని గడగడలాడించే చలి కాగా, ఇవతల చిరాకు పెట్టే ఎండ.

జమ్మూనగరం కొండల మీద ఉంది. నగరానికి ఒక ప్రక్కగా కొండవాలు. చీనాబ్ నదికి ఉపనది అయిన 'తవి' ఈ లోయలో ప్రవహిస్తూ ఉంటుంది. అగమ్యంగా కనిపించే ఈ ఎర్రని కొండల వరుసలు దాటితే సుశ్యామలమై ముగ్ధ ప్రకృతి చేత విభూషితమైన కాశ్మీరం కనిపిస్తుంది.



© KTBS NOT TO BE REPUBLISHED

జమ్మూలో మా భోజన కార్యక్రమం ముగిసింది. ఊరు మరీ పెద్దది కాకపోయినా అన్ని సౌకర్యాలు ఉన్న ఊరు. హోటళ్ళలో భోజనం బాగానే ఉంది. అన్నం బదులు చపాతీలూ, కూరల్లో చప్పడితనమూ ఇక్కడ కూడా ఉంది. ఈ జాతి మనుషులు బొత్తిగా ఉప్పు, పులుపు తిననివాళ్ళు.

ఇక్కడి జాతి డోగ్రాజాతి. పంచసింధు మైదానాన్నీ, కాశ్మీర్‌లోయను వేరు చేస్తూ మధ్య అగమ్యంగా నిలిచిన పర్వత భూమిని 'దూగర్' అంటారు. ఈ ప్రదేశంలో జనం 'డోగ్రీలు', వీళ్ళ భాష డోగ్రీ భాష. ఇక్కడ హిందువులూ, ముస్లిములూ రకరకాల తెగలవాళ్ళు ఒద్దికగా వసిస్తారట. జమ్మూగా పిలవబడే రాష్ట్రాంతర్భాగానికి చెందిన వీళ్ళంతా సౌమ్యులు. ఇక్కడి మనుష్యుల్లో ఆజాను బాహులూ, దీర్ఘకాయులూ ఎవరూ కనిపించలేదు. వదులుగా సంచి తొడిగినట్లుగా పై నుండి చీలమండల దాకా కప్పే కుర్తా ఒకటి, పైన చిన్న కోటొకటి వీళ్ళు ధరించే దుస్తులు. వీథుల్లో ఆడవాళ్ళు ఎక్కువ కన్పించలేదు. అక్కడొకరూ ఇక్కడొకరూ తళుక్కున మెరవగా వారి మొహాలు అప్పుడే విరిసిన అందమైన తామర పువ్వుల్లా ఉన్నాయి. వాళ్ళందరూ పంక నిర్మగ్న సుందర పద్మాలు. వారు వేసుకొన్న గుడ్డలు 'మహా మురికి'గా కనిపించినాయి.

బస్ బయలుదేరబోతుండగా ఎదురుగా ఓ పెళ్ళి మేళం వస్తున్నట్లుగా మనోహరంగా గంటల ధ్వని, మృదంగనాదమూ, సన్నాయి సుస్వరమూ వినిపించసాగాయి. బస్ బయలుదేరకుండానే ఆ ఊరేగింపు దగ్గరగా వస్తే వీళ్ళ పెళ్ళికొడుకునో, పెళ్ళికూతురినో ఉచిత వేషాలతో ఉన్నవారిని చూడవచ్చును గదా అని కూతూహలం కలిగింది. బస్ బయలుదేరలేదుగాని ఒక విధంగా నా ఆశ నిరాశయింది. అది పెళ్ళిమేళం కాదు. 'మెహర్బాన్' సినిమా బండి. మా చిన్నతనంలో ఎద్దు బండిలో డోలు వాయించుకుంటూ కాగితాలు పంచి పెట్టుకుంటూ సినిమా వాళ్ళు అలాగే తిరిగేవాళ్ళు. ఆ రోజుల్లో ఆ బండి వెంబడి పరిగెడ్తూ అది లేపే దుమ్మును నోరంతా తెరచి మరీ లోపలకు పీల్చుకుంటూ ఆనందిస్తూ, కాగితాలు జమచేసేవాళ్ళం.

బస్ బయలుదేరింది. పైపైకి పోతున్న కొద్దీ 'తవి' నాగుబాములా నాజూకుగా సొంపులు వెలారుస్తూ మెలికలు తిరుగుతూ మమ్మల్ని వెంటాడుతున్నట్లు తోచింది. బస్సు ఒక కొండ మీద నుండి మరో కొండ మీదికి చిత్రంగా మలుపులు తిరుగుతూ పర్వత శరీరం మీద అతి లాఘవంగా మెలికల తోవ వెంట ప్రయాణం సాగిస్తూ చల్లగా సాగిపోవడం మొదలు పెట్టింది. చుట్టూ ఆటవికమైన ప్రకృతిశోభ. అంత ఎత్తున మేఘమండలాన్ని చొచ్చుకుపోతూ భయాన్ని గొలిపే పర్వత శిఖరావళి. దృష్టి ప్రసరించినంత మేరా ఎక్కడ చూచిన ఏపుగా ఎదిగిన దేవదారు వృక్షాలు ఒక్కొక్కటి 60 అడుగుల నుండి 150 అడుగుల ఎత్తువరకూ పెరిగి మనం చూచే చెట్ల మరుగుజ్జుతనాన్ని చాటుతున్నాయి. వాటి మొదళ్ళు బాగా విస్తరించి పైనున్న బెరడు పెచ్చులు పెచ్చులుగా ముదురుగోధుమ రంగుతో శోభిస్తున్నాయి. ఆ చెట్ల వర్తులత్వమూ, వాటి మీద ఆధునిక చిత్రకారుడి క్యూబిక్ ఆర్ట్‌కు మల్లే మెరసే బెరళ్ళవల్ల పొడకడుతున్న మనోహరత్వమూ, ఎంతసేపు చూచినా చూడాలనిపించేటట్లుగా ఉంది. రఘువంశంలో వశిష్ఠుని హోమధేనువు నందిని, దిలీపుణ్ణి పరీక్షించే ఘట్టం జ్ఞాపకం వచ్చింది. పార్వతీదేవి ప్రాణాధికంగా పెంచుకునే దేవదారు వృక్షానికి, ఏదో జంతువు కండూతి ఉపశమనం కోసమై తన శరీరాన్ని రుద్దగా



©KTBS NOT TO BE REPUBLISHED

పట్టెడు బెరడు ఊడిపడిందట. పార్వతి నొచ్చుకొని తన పెంపుడు వృక్షానికి అటువంటి ఆపద ఇక కలుగకుండా సింహాన్ని కాపుంచిందట. రఘువంశాన్ని చదివినప్పుడు కాళిదాసు ఇటువంటి కల్పన చేయడమేమనిపించింది. జగన్మాత పార్వతి చెట్టును పెంచడమూ దానిపై బెరడు కొంత తునికిల పడిన మాత్రాన దానికి కాపలా ఏర్పాటు చేసేంత శ్రద్ధ పూనడమూ ఇదంతా చిన్న పిల్లల కల్పన. ఉత్త 'ఫోన్ ఎలిమెంట్' లాగా ఉంది. కాని కాళిదాసువంటి భావుకుడు చెయ్యవలసిన కల్పనలా లేదనుకునేదాన్ని. కాని ఇప్పుడే చెట్లూ వీటి బెరళ్ళూ చూస్తూ ఉంటే నేనూ నా ఆలోచనా ఎంత అల్పమైనవో తెలిసివస్తున్నవి. ఇటువంటి దేవదారు వృక్షమే నా పెరటిలో ఉంటే జగన్మాత పార్వతీదేవిలా దానికి సింహాన్ని కాపు పెట్టలేనేమోకాని దాన్ని ముట్టుకుని ఇష్టం వచ్చినట్లు బెరళ్ళు ఊడదీసి పిల్లమూకలు దాని చుట్టూ ఆటలాడి అందాన్ని చెడగొట్టకుండా గట్టి చర్యలు తీసుకొని ఉండేదాన్ని. అరచేతి మందాన దోసెడు మేర వ్యాపించిన ఒక్క బెరడు ముక్క ఊడితే ఆ చెట్టు ఉదాత్తతలో ఎంతలోపం. కాశ్మీర దేశ భ్రమణం చేసి ఇంచుమించు ఆ దేశవాసిగా పేరుపొందిన కాళిదాసు అలాకాక ఎలా వ్రాస్తాడు మరి!

జమ్మూ నుండి 75 మైళ్ళ దూరంలో ఉంది ఉదంపూర్. మిలిటరీని మిక్కిలి పటిష్ఠం చేసి దేశరక్షణ చర్యలను చాలా శ్రద్ధగా అమలు జరుపుతున్న ప్రాంతం అది. చుట్టూకొండల మధ్య పర్వతసాను ప్రదేశంలో నెలకొన్న ఊరది. ఆ అందం ఎలా వర్ణించగలను? ఎటుచూచినా గట్లుగట్లుగా కొండల మీద పచ్చని కప్పు. చరియల్లో ఎగుడు దిగుడు నేలను ఎక్కడికక్కడ గట్లు కట్టి పైర్లు పండిస్తున్నారు. పోతున్న బస్సు కిటికీలో నుండి చూస్తూ ఉంటే స్వర్గంలో ఉన్న నందనోద్యానానికి మరకతమణులు తాపిన సోపాన శ్రేణిలా కనిపిస్తున్న పైర్ల అందం!

పైకి చూస్తే ఆకాశం నీలిమలో చెప్పరానంత వర్ణస్వచ్ఛత. భయం గొలిపేంత నీలంగా ఉంది. ఆకాశానికి నిటారుగా యెదిగిన ఈ చెట్లకొనలు ఆకాశమనే మేలి కట్టును పట్టి ఆపి ఉంచే స్తంభాల లాగానూ పరుగుతీస్తున్న దూది మబ్బుల గుంపు అలంకరణార్థం వేలాడుతూ గాలికి కదలాడే మల్లెపూల తోరణాల లాగానూ భ్రమనుగొలుపుతున్నాయి. మా గుంపు, బస్సులో చాలా ఆనందపరవశంగా ఉంది! బస్సుపైపైకి పోతున్న కొద్దీ వాతావరణంలో ఉన్న కొత్తదనం వల్ల, బహుశా అంత ఎత్తు మీద మామూలు మైదానాల మీద లభ్యంకాని విధంగా తేలికగా ఆనందోన్ముఖులుగా ఉన్నాయ్. ఉత్సాహం నిండి పరవశించే మనస్సులు, హాయిగా కరువు తీరా సంతోషాన్నునుభవించాలనీ, ప్రపంచాన్నంతా ఒక నవ్వుల బండిని చేసి అటూ ఇటూ దొర్లించాలనే సమ్మోదపూర్ణమైన ఆలోచనలకు లోనుకావడం మొదలు బెట్టినయ్. ఇదంతా చుట్టూ ఉన్న ప్రకృతి చేసే ఇంద్రజాలమన్న స్ఫురణ కూడా లేకుండా బస్సులో మా వాళ్ళంతా ఎగురుతూ తుళ్ళుతూ కాలం గడుపుతున్నారు.

ఇప్పి యా యా

ఇప్పి ఇప్పి ఇప్పియా ఇప్పియా........

NOT TO BE REPUBLISHED ©KTBS

అన్న ఆంగ్ల జానపద గేయం మనః ప్రేరకమైన పల్లవితో మనోరంజకమైన శబ్ద తరంగాలను సృష్టిస్తూ, బస్సు చేసే శబ్దంతో కలిసిపోసాగింది. అలసట కలిగిన చోట, దప్పిక వేసిన చోట అడ్డువచ్చిన ఏ కుగ్రామంలోనో బస్సు ఆగేది. వేడి టీ ప్రయాణం శ్రమచేత వడలిన దేహాల్లో చురుకుదనం నింపేది. దార్లో ఎక్కడైన టీ ధర ముప్పై పైసలు. ఎక్కడైనా అన్నం తినాలంటే దారుణమైన ధరలు. సాసరు అన్నం ముప్పావలా. చిట్టెడు కూర అర్ధరూపాయి. పప్పు ఖరీదు యాభైపైసలు, కాఫీ అసలు దొరకదు. నెస్కెఫె డెబ్బై అయిదుపైసలు. కాని తిండి మీద లగ్నం కాని మనస్సులు మావి. చుట్టూ ఉన్న ప్రకృతిని చూస్తూ ఆ ఆనందంతో కడుపు నింపుకుంటున్న మాకు వేడి టీ మీద తప్ప ఇతర వస్తువుల మీద ధ్యాస లేదు. తాజా తనంతో రకరకాల పళ్ళు కనిపించినప్పుడు మాత్రం అందరూ ఆశగా ఎగబడే వాళ్ళం. అవి చౌక గూడా!

బస్ ముందుకు పోతున్న కొద్దీ ఉదంపూర్, ఖుద్, బతోనీ, రామ్‌బన్ వంటి పేర్లు గల చిన్న చిన్న గ్రామాలు చకచకా వెనక్కు వెళ్ళి పోతున్నయ్. పర్వత సానుభూముల్లో మిలటరీ వాళ్ళు నిర్మించుకున్న రోడ్లవెంట వేగంగా పరుగులెత్తే మిలిటరీ ట్రక్కులు అంత దూరానికి పిల్లలాడుకునే బొమ్మ కార్లలాగా కనిపించసాగాయి. విశ్వజనకుడైన భగవంతుడు మనసుపడి ఆడుకోవడానికి పేర్చుకొన్న బొమ్మల కొలువులో ఎదుటి సర్వవస్తువులూ పొందికగా తోచి మనసు పులకించింది. ఎంత దూరం చూచినా అదే రమ్య ప్రకృతి. పర్వతశ్రేణి వృక్షసంపదా మేఘపటలీ ఝరీ ప్రవాహం సౌందర్యమూ అంతా అవే దృశ్యాలు. కాని ఏక్షణాన కూడా కంటికి అలసటకానీ, మనస్సులో విసుగుకానీ కలగడంలేదు.

చూస్తుండగానే 'బస్' బనిపాల్ కనుమ దగ్గరికి వచ్చేసింది. 5000 అడుగుల ఎత్తున ఉన్న పిర్ పంజల్ పర్వత శ్రేణి యిదే. చుట్టూ ఎతైన కొండలు. ఒక కొండ శిఖరాన మా బస్సు. అక్కడ నుండి దూరంగా కనబడుతున్న కొండల అంచుల్ని మంచు ముసుగు కప్పేస్తోంది. మంచు తెల్లగా పసిపిల్లల నవ్వులా మంచివాడి మనసులా మెరుస్తుంది. కాని, చిత్రం! ఇంతవరకూ ఈ మంచును చూచి, అనుభవించబోయే ప్రథమానుభవం కోసమే తహతహలాడసాగాను.

గిరిశిఖర సమావిష్ట హిమస్వరూపం విడివిడిగా పొడిపొడిగా కాలు పెడితే దిగిపోయేటట్లుగా వదులుగా పువ్వులరాశి పరచినట్లుగా, కర్పూరపు పొడి చల్లినట్లుగా ఉంటుందని ఊహించే దాన్ని నా ఊహ ఎంత చెదిరిపోయింది? ఈ కొండల చివళ్ళనున్న మంచును చూస్తే ఇది పెళ్ళలుగా గట్టిగా పాలరాతి ముక్కల్లా మెరుస్తోంది. నల్లగా నిగ నిగలాడే కొండ శరీరంపై అంచున తెల్లని పాలరాతిముక్కలు 'ఎమ్‌బాస్' చేసినట్లుగా ఉంది. సాయంత్రం అవడం వల్ల అస్తమిత సూర్యకిరణ రేఖాప్రసారం వల్ల తెల్లదనంలో మరింత స్వచ్ఛత భాసించి కళ్ళు మిరుమిట్లు గొలుపుతున్నాయి. బస్ కిటికిలో నుండి క్రిందికి చూస్తే కొండవాలుల్లో అన్నీ వరిపైర్లు, కొండవాగులో ప్రకృతి సరఫరా చేసియిచ్చిన నీటివనరులే ఆ పంటల కాధారభూతాలవుతున్నయ్. పచ్చని పైర్లశోభ, వాటిమధ్య జిలుగుదారాల్లా మెరుస్తూ చకచకాకదిలే

©KTBS NOT TO BE REPUBLISHED

కొండవాగుల అందమూ అన్నీ కలగలిపి భూవనిత నిర్భర వక్షస్థలాన్ని అధిగమించి హృదయ స్థానంలో కుదురుకున్న ముత్యాలహారానికి కూర్చిన పచ్చల పతకంలా భాసిస్తోందిలోయ. ఆ అందం ప్రతివాడి కంటినీ ఆకట్టుకునేంత శక్తి కలది కాబట్టే ప్రభుత్వం వారు కూడా అక్కడ 'stop and see Beautiful Banihal' అనే బోర్డు కట్టి, సౌందర్య పిపాసువులు కాని వాళ్ళ మనుసుల్ని సైతం అటువైపుకు తిప్పే ప్రయత్నం చేశారు.

రచయిత్రి పరిచయం :

రచయిత్రిగా, కవయిత్రిగా ఆచార్య నాయని కృష్ణకుమారి సుప్రసిద్ధురాలు. భాషా సాహిత్యాలలోను, జానపద సాహిత్యంలోను వీరు విశేష కృషిచేశారు. " తెలుగు జానపద గేయగాథలు" అనే పరిశోధన గ్రంథానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం వారికి డాక్టరేటు డిగ్రీని ప్రదానం చేసింది. 'పరిశోధన' 'పరిశీలన' అనే వ్యాస సంకలనాలు, "అగ్ని పుత్రి"," ఏం చెప్పను నేస్తం", "మానసలీల" అనే కవితా సంకలనాలు, 'కాశ్మీర దీపకళిక' అనే ఉత్తమ యాత్రాగ్రంథంవారి రచనలు.

1930లో జన్మించిన కృష్ణకుమారి గారు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగం ప్రొఫెసరుగా పదవీవిరమణ పొంది ........................................... వీరు సుప్రసిద్ధ భావకవి కళాప్రపూర్ణ నాయని సుబ్బారావు గారి కుమార్తె.

©KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

### I కొత్త పదాలు

ఆతురత, పవనం, స్పర్శ, ఉపశమనం, పథం, నిర్మగ్న, సుశ్యామలం, పంకం, లాఘవం, కండూతి, శ్రేణి, సోపానాలు, దారుణం, సమావిష్టం, భ్రమణం, అవ్యక్తభావం, శిఖరం, ప్రభాతం, ముగ్ధ, ధూసర

### II పదాలకు అర్థాలు

ఆతురత = వేగిరపాటు; పవనం = గాలి; స్పర్శ = తాకిడి; ఉపశమనం = శాంతింపజేయుట; పథం = దారి; దృష్టి = చూపు; సుశ్యామలం = పచ్చనైంది ( పంటలు మొదలైన వాటితో); పంకం = బురద; నిర్మగ్న = మునిగిన; లాఘవం = నేర్పు; కండూతి = దురద; శ్రేణి = వరుస; దేశభ్రమణం = దేశంలో తిరగటం; సోపానాలు = మెట్లు; దారుణం = భయంకరం; తహతహలాడటం = వేగిర పడటం; సమావిష్టం = బాగా కూర్చున్న (లేక) అమరిన; పతకం = బిళ్ళ (లాకెట్టు); అవ్యక్త భావం = వెల్లడి చేయలేని భావం.

## III పర్యాయ పదాలు

| | | |
|---|---|---|
| పవనం | = | గాలి, గాడ్పు, సమీరం |
| పువ్వు | = | పుష్పం, విరి, సుమం |
| కొండ | = | గిరి, అద్రి, పర్వతం |
| పాము | = | సర్పము, భుజగం, ఉరగం |
| శరీరం | = | తనువు, కాయం, మెయి |
| హిమం | = | మంచు, తుహినం, తుషారం |
| భూమి | = | ధరణి, పుడమి, అవని |
| పథం | = | మార్గం, త్రోవ, దారి |
| వృక్షం | = | చెట్టు, మహీరుహం, భూరుహం |

## IV నానార్థాలు

| | | |
|---|---|---|
| వర్షం | = | వాన, సంవత్సరం, దేశం |
| మృదంగం | = | మద్దెల, సద్దు, వెదరు |

## V ప్రకృతి - వికృతులు

| | | |
|---|---|---|
| అటవి | - | అడవి |
| దృష్టి | - | దిష్టి |
| భోజనం | - | బోనం |
| చిత్రం | - | చిత్తరువు |
| ఆకాశం | - | ఆకసం |
| స్తంభం | - | కంబం |
| సంతోషం | - | సంతసం |
| హృదయం | - | ఎద |

©KTBS NOT TO BE REPUBLISHED

## VI సంధులు

| | | | | |
|---|---|---|---|---|
| మధ్యాహ్నం | - | మధ్య + అహ్నం | = | సవర్ణదీర్ఘసంధి |
| శిఖరావళి | - | శిఖర + ఆవళి | = | సవర్ణదీర్ఘసంధి |
| ప్రథమానుభవం | - | ప్రథమ + అనుభవం | = | సవర్ణదీర్ఘసంధి |
| ప్రాణాధికం | - | ప్రాణ + అధికం | = | సవర్ణదీర్ఘసంధి |
| అలంకరణార్థం | - | అలంకరణ + అర్థం | = | సవర్ణదీర్ఘసంధి |
| నందనోద్యానం | - | నందన + ఉద్యానం | = | గుణసంధి |
| ఆనందోన్ముఖులు | - | ఆనంద + ఉన్ముఖులు | = | గుణసంధి |
| జగన్మాత | - | జగత్ + మాత | = | అనునాసిక సంధి |

## VII సమాసాలు

| | | | | |
|---|---|---|---|---|
| పేరుప్రతిష్ఠలు | - | పేరుమరియుప్రతిష్ఠ | - | ద్వంద్వసమాసం |
| పర్వత శిఖరాలు | - | పర్వతముయొక్కశిఖరాలు | - | షష్ఠీతత్పురుష సమాసం |
| మధ్యాహ్నం | - | అహ్నముయొక్క మధ్యభాగము | - | షష్ఠీ తత్పురుష సమాసం |
| దేవదారు వృక్షాలు | - | దేవదారు అనుపేరుగల వృక్షాలు | - | సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం |
| దేశరక్షణ | - | దేశము కొరకు రక్షణ | - | చతుర్థీ తత్పురుష సమాసం |
| సోపాన శ్రేణి | - | సోపానముల యొక్క శ్రేణి | - | షష్ఠీతత్పురుష సమాసం |
| ముత్యాలహారం | - | ముత్యాల యొక్క హారం | - | షష్ఠీతత్పురుష సమాసం |

## VIII వ్యతిరేక పదాలు

ప్రాచీనం X ఆధునికం

అవ్యక్తం X వ్యక్తం

@KTBS NOT TO BE REPUBLISHED

| | | |
|---|---|---|
| అగమ్యం | X | గమ్యం |
| అల్పం | X | అనల్పం, అధికం |
| స్వర్గం | X | నరకం |
| ముందు | X | వెనుక |
| ఎత్తు | X | పల్లం |
| దీర్ఘం | X | హ్రస్వం |
| ఆనందం | X | విషాదం |
| క్రింద | X | మీద |
| శ్రద్ధ | X | అశ్రద్ధ |

## IX కింది మాటలను సొంత వాక్యాలలో రాయండి.

| | | |
|---|---|---|
| కనుచూపుమేర | గడగడ లాడించుట | మెలికలు తిరగడం |
| ఇంద్రజాలం చేయటం | నిగనిగ లాడటం | మిరుమిట్లు గొలపటం |
| ఆకట్టు కోవడం | చకచక | |

## X కింది సందర్భాలను వివరించండి

1. ఒక విధంగా నా ఆశ నిరాశ అయింది.
2. వాళ్ళందరూ పంక నిర్మగ్న సుందర పద్మాలు.
3. మాకు వేడి టీ మీద తప్ప ఇతర వస్తువుల మీద ధ్యాస లేదు.
4. తిండి మీద లగ్నం కాని మనస్సులు మావి.

@KTBS NOT TO BE REPUBLISHED

## XI జత పరచండి

| అ | ఆ |
|---|---|
| 1. కాళిదాసు | a) జమ్మూ |
| 2. పార్వతీదేవి | b) స్వర్గలోకం |
| 3. చీనాబ్ నది | c) రఘువంశం |
| 4. నందనోద్యానం | d) దేవదారువృక్షం |
| 5. డోగ్రాజాతి | e) తవి |

## XII విశేషాంశాలు :

1. కాళిదాసు : ఈయన గొప్ప సంస్కృత కవి. విక్రమార్కుని ఆస్థానంలో ఉన్నాడని ప్రసిద్ధి. ఈ మహాకవి సంస్కృతంలో మాలవికాగ్నిమిత్రం, విక్రమోర్వశీయం, అభిజ్ఞాన శాకుంతలం అనే మూడు నాటకాలను, మేఘదూతం, కుమారసంభవం, రఘువంశం అనే పద్యకావ్యాలు రచించి ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు.

2. నందిని-దిలీపుడు : రఘువంశంలో మనువు సంతతిలోని వాడయిన దిలీప మహారాజు బిడ్డలు లేక కులగురువైన వశిష్ఠుని ఆశ్రమానికి వెళ్ళి తనకు బిడ్డలు లేరన్న విచారం వెల్లడించాడు. దిలీపుడు కామధేనువు శాపానికి గురికావడం వలన సంతానం కలగలేదని, దాని బిడ్డ నందిని తన ఆశ్రమంలో ఉన్నదని, దానిని భక్తితో సేవిస్తే అనుగ్రహిస్తుందని వశిష్ఠుడు చెప్పాడు. దిలీపుడు భక్తి శ్రద్ధలతో నందినిని అడవిలో 21 రోజులు మేపుతూ కాపాడాడు. 22వ రోజున నందిని దిలీపుని పరీక్షించటానికి తనంతతానే సింహాన్ని సృష్టించింది. చివరకు దిలీపుడు తనను సింహానికి ఆహారంగా సమర్పించు కొనటానికి సిద్ధమైతే నందిని సంతోషించింది. దిలీప మహారాజుకు కుమార సంతానాన్ని అనుగ్రహించింది.

## XIII కింది ఖాళీలను పూరించండి.

1. చల్లని ప్రభాత పవనం ఒంటిని తాకుతూ ________________ లా హాయిని, ఉపశమనాన్ని కలిగిస్తోంది.
2. అక్కడక్కడా ________________ అడ్డు తగిలేవి.
3. చీనాబ్ నదికి ఉపనది________________
4. ముగ్ధ ప్రకృతి చేత ________________ ________________ కన్పిస్తుంది.
5. 'డోగ్రీలు' వాడే భాష ________________
6. జమ్మూ నుండి 75 మైళ్ళ దూరంలో ________________ ఉంది.
7. డోగ్రీ స్త్రీల మోహాలు పంక నిర్మగ్న ________________ పద్మాలు.

© KTBS NOT TO BE REPUBLISHED

**XIV కింది ప్రశ్నలకు ఒకటి/ రెండు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. రోడ్డు కిరువైపులా ఏవి వున్నాయి ?
2. జమ్మూలో ఏ జాతి ప్రజలు నివసించేవారు?
3. పంచ సింధూ మైదానాన్నీ కాశ్మీరు లోయను వేరు చేసినదేది?
4. దేవదారు వృక్షాలు ఎంత ఎత్తు ఉన్నాయి?
5. రఘు వంశాన్ని ఎవరు రాశారు?
6. వశిష్ఠుని హోమధేనువు పేరేమి?
7. పార్వతీదేవి ప్రాణాధికంగా పెంచుకున్న వృక్షమేది?
8. దార్లో ఎక్కడైనా టీ ధర ఎంత?

**XV కింది ప్రశ్నలకు మూడు/నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. జమ్మూ ఎక్కడ ఉంది? అక్కడ ఏ నది ప్రవహిస్తున్నది?
2. జమ్మూలో ఏ జాతివారు నివసిస్తున్నారు? వారిని గూర్చి రాయండి.
3. సినిమా బండిని చూచి రచయిత్రి పొందిన అనుభూతిని వివరించండి.
4. దేవదారువృక్షాలను చూచి రచయిత్రి ఏమని భావించింది?
5. ఉదంపూర్ విశాషాలేమిటి?
6. కాశ్మీరు యాత్రికులు టీపై ఎందుకు మక్కువ చూపిస్తారు?

**XVI క్రింది ప్రశ్నలకు పది వాక్యాలకు మించకుండా జవాబులు రాయండి.**

1. కాశ్మీరు విశిష్టత ఏమిటి?
2. కాశ్మీరు లోయను వర్ణించండి.
3. కాశ్మీరు యాత్రా విశేషాలను సంగ్రహించి రాయండి.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

1. యాత్రా చరిత్రలను గురించి విద్యార్థులకు వివరించండి.
2. భారతదేశ భూగోళపటం ఆధారంగా కాశ్మీరానికి సంబంధించిన భౌగోళిక విశేషాలను తెలియ జేయండి.
3. కాళిదాసు రచనలను పరిచయం చేయండి.

**XVII కార్యాచరణం**

ఆహ్లాదకరమైన ఒక పర్యాటక ప్రదేశాన్ని సందర్శించి అందులోని సౌందర్యాన్ని లేఖ ద్వారా మిత్రునికి తెల్పండి.

@KTBS NOT TO BE REPUBLISHED

# 2. శ్రీ అల్లూరి సీతారామరాజు

మల్లాది కృష్ణానంద్

C2R4Q9

[మన దేశంలో ఆంగ్లేయుల పరిపాలనాధికారాన్ని అంతమొందించడానికి విప్లవ జ్యోతిని వెలిగించిన వీర కిశోరాలలో శ్రీ అల్లూరి సీతారామరాజు ప్రముఖుడు. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా సమర శంఖాన్ని పూరించిన అమర వీరుడు శ్రీ అల్లూరి. ఈయన  అసలు పేరు ‘ శ్రీరామరాజు’ ఇంటి పేరు అల్లూరి, అయితే వ్యవహారంలో సీతారామరాజు అనడం సరైనది కాదని అల్లూరిపై పరిశోధన చేసిన వారి అభిప్రాయం.  ఈ విషయం శ్రీ అల్లూరి తన స్వంత దస్తూరీతో రాసిన ఒక లేఖలో కూడా ‘శ్రీరామరాజు’ అని చేవ్రాలు ఉన్నట్లు పరిశోధకులు పేర్కొన్నారు.]



NOT TO BE REPUBLISHED @KTRS

శ్రీ అల్లూరి సీతారామరాజు తండ్రి శ్రీ వెంకట రామరాజు. తల్లి శ్రీమతి సూర్యనారాయణమ్మ. జులై 4, 1897 విశాఖపట్నంకు సమీపంలోని భీముని పట్నంలో పాండ్రంగి గ్రామంలో జన్మించాడు. చదువుకోడానికి అనేక కష్టాలు అనుభవించాడాయన. రాజమండ్రి, భీమవరం, నరసాపురం, విశాఖపట్టణాలలో తన పిన తండ్రి, పెదనాయన యిండ్లలో  ఎన్నో కష్టాలు పడి నాల్గవ ఫారం వరకు చదివాడు.

చదువుతోపాటు గుర్రపుస్వారి, చదరంగం, వ్యవసాయం, సాముగరిడీలలో చిన్న తనం నుండి శ్రీ అల్లూరి మక్కువ చూపేవాడు. అలాగే దైవ భక్తి, పట్టుదల, త్యాగ శీలం, స్వాతంత్ర్య ప్రీతి, జాతీయతా భావాలు కూడా ఆయనలో అధికంగా ఉండేవి. 18 సం. వయస్సులోనే అడవి మార్గంలో కాలినడకన

ఋషికేష్, బదరీనాథ్, కేదార్ నాథ్, గంగోత్రి తదితర పుణ్యక్షేత్రాలు సందర్శించి స్వగ్రామం క్షేమంగా చేరాడు. ఆ తరువాత మరోసారి తల్లికి కూడా చెప్పకుండా కాశి వెళ్ళి సంస్కృత భాష నేర్చుకుని పలు శాస్త్రాలను అధ్యయనం చేశాడు. అలాగే విలువిద్య, గుర్రపు స్వారీ, కత్తిసాము, బల్లెము విసురుట లాంటి యుద్ధ విద్యలు, అశ్వశాస్త్రం, గజశాస్త్రం, జోతిష్యం, హస్తసాముద్రికం, వాస్తు రసాయన శాస్త్రాలు అధ్యయనం చేశాడు.

1917 ప్రాంతంలో విశాఖపట్నం జిల్లాలోని కృష్ణా దేవి పేట వెడుతుండగా చిటికెల భాస్కరుడు అను వ్యక్తితో పరిచయం ఏర్పడి కొంతకాలం ఆ ప్రాంతంలో తపస్సులో నిమగ్నమైనాడు. అటవీ ప్రాంతాల్లోని సామాన్య పేదప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన శాయ శక్తులా శ్రమించాడు. అక్కడివారికి జ్యోతిష్యం, చిన్నపిల్లలకు పాఠాలు చెబుతూ మాన్యం ప్రజల మనసులు దోచుకున్నాడు. మాన్య ప్రజల అమాయకత్వాన్ని నిరక్షరాస్యతను ఆసరాగా తీసుకొని అధికారులు, దోపిడీదారులు చేసే అన్యాయం, మోసాలను అల్లూరి అరికట్టాడు. దాంతో దైవం కన్నా మిన్నగా గిరిజనులు శ్రీ అల్లూరిని ఆరాధించడం మొదలు పెట్టారు.

అరణ్యమంతటా కలయ తిరిగి అనేక రహస్య స్థావరాలను, దారులను తెలుసుకున్నాడు. తెల్లువారుఝామున 3 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అక్కడి ప్రజల సమస్యల పరిష్కారంలో అమాయక గిరిజనులను ఉద్ధరించడానికి అవిశ్రాంతంగా అనేక కార్యక్రమాలు చేపట్టాడు. అల్లూరి కార్యక్రమాలపై పోలీసులు నిఘా ఉంచారు. మాన్యం నుంచి ఈతని మకాం ఎలాగైన మార్పించాలని ఆంగ్లేయాధికారులు నిర్ణయించుకున్నారు.

మాన్యం ప్రాంతానికి రాజు కావాలన్న స్వార్థబుద్ధితో అల్లూరి బ్రిటీషు రాజులను ఎదురిస్తున్నాడని ఏజెన్సీ ప్రాంత అధికారి బ్రిటీషు ప్రభుత్వానికి వర్తమానం పంపాడు. అనేక మంది సాహస వీరులను ముఖ్యంగా గంటందొర, మల్లన్నదొరలను తనకు అత్యంత విశ్వాస పాత్రులుగా ఎన్నుకొని తుపాకి కాల్చడం, కత్తిసాము, ధనుర్విద్యలలో, ఈటెలు ప్రయోగించడంలో వాళ్లకు శ్రీ అల్లూరి తర్ఫీదు ఇచ్చాడు.

బ్రిటీషువారి అధర్మం, అన్యాయం, అక్రమాలను ఎదిరించడానికి అల్లూరి ఆగష్టు 1922 లో విప్లవ శంఖారావం పూరించాడు. ముందుగా చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను దోపిడీకి నిర్ణయించుకున్నారు. తాము వచ్చే సమయాన్ని ముందుగానే తెలపడానికి వీలుగా చీటిరాసి మిరపకాయతో చుట్టి విల్లంబుతో తమ లక్ష్యాన్ని పంపేవారు. దాంతో ఈ చీటి ఎక్కడనుండి - ఎటు నుంచి వచ్చిందో ఆరా తీసేందుకు అధికారులు తల్లడిల్లేవారు. చింతపల్లి పోలీసు స్టేషన్‌పై దాడి చేసి డ్యూటీలోవున్న పోలీసును గుంజుకు కట్టి పదకొండు తుపాకీలు ఇతర ఆయుధాలు దోచుకున్నారు. ఆతర్వాత కృష్ణాదేవి పేట రాజవొమ్మంగి పోలీసు స్టేషన్ల పై దాడి చేసి కొన్ని తుపాకీలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. దాంతో బ్రిటీషు అధికారుల్లో దడ పుట్టింది. గట్టిచర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం పూనుకొంది. ఆతరువాత పెద్ద బలగాలతో బ్రిటిషు పోలీసులు అల్లూరి పై నిఘాఉంచారు. అంతేకాదు పలుమార్లు మోహరించి పట్టుకోవాలని ప్రయత్నించారు. పలుమార్లు విప్లవ వీరులు అటవీ ప్రాంతంలో సంచరిస్తుంటే బ్రిటీషు పోలీసులు దాడి జరిపి పరాజయం పాలయినారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

ఆతర్వాత అల్లూరి సేనలు అడ్డతీగల పోలీసు స్టేషను, రంప చోడవరం పోలీసు స్టేషనుల పై దాడి చేసి అయుధాలను వశపరుచుకొన్నారు. విప్లవ కారులు ఎక్కడున్నారో తెలుసుకోవాలనుకుంటే గూఢచారులను నియమించాల్సిన పన్లేదు నాగురించి ఎప్పటికప్పుడు తెలియ జేస్తుంటాను. యుద్ధం చేయ దలిస్తే 'మాకవరం' దగ్గర కలుసుకోవలసిందిగా అల్లూరి సీతారామరాజు ధైర్యంగా ఆనాటి బ్రిటీషు పోలీసు అధికారులకు లేఖ రాశాడు. అయితే 'మాకవరం' ప్రాంతంలో వుండగా పోలీసు ఇన్స్పెక్టరును వారు పంపారు. అల్లూరి అతన్ని పట్టుకొని కొంత సమాచారం సేకరించి వదలి పెట్టేశాడు.

ఆ నాటి ఏజెన్సీ కమిషనర్ సీతారామరాజును పట్టుకొన్న వారికి పదివేల రూపాయలు, గంటందొరను పట్టి ఇచ్చిన వారికి వెయ్యి రూపాయిలు, మల్లుదొరను పట్టి ఇచ్చిన వారికి వెయ్యిరూపాయిలు ఇతర మాన్యం వీరులను పట్టి ఇచ్చిన వారికి యాభై రూపాయలు చొప్పున బహుమతి ప్రకటించారు.

బ్రిటిషు పోలీసుల దమన నీతి ఫలితంగా ఎందరో మాన్యం వీరులు అమర వీరులయ్యారు. నానాటికి పోలీసుల దాడి అధిక మైంది. పోలీసుల నిఘా, ఎదురు కాల్పులు కూడా ఎక్కువ అయినాయి.

విప్లవ కారులకు మాన్యం ప్రజలు సహాయ సహకారాలు అంద జేస్తున్నారని, బ్రిటీషు అధికారులు వారిని క్రూరంగా హింసించసాగారు. తన వల్ల సామాన్య గిరిజన ప్రజలు అనేక కష్టాలు-హింసలకు గురౌతున్నారని భావించి అల్లూరి ప్రజల బాధలు తొలగించడానికి ఆత్మత్యాగం తప్ప మరోమార్గం లేదని తుదకు నిర్ణయించుకున్నాడు.

ఈ విషయమై 'మంప' గ్రామ మునసబును కలిసి తనను ప్రభుత్వానికి పట్టించిన పదివేల రూపాయలు బహుమతి లభిస్తుందని, ప్రభుత్వానికి తనన అప్ప చెప్పాల్సిందిగా అభ్యర్థించాడు. కాని అలాంటి పనిని తాను నీచంగా భావిస్తున్నానని మునసబు తిరస్కరించాడు.

1923 మే 7న శ్రీ అల్లూరి సీతారామరాజు కొయ్యూరు గ్రామ సమీపంలో ఒక ఏటివద్ద కూర్చుని, పశువుల కాపరి ద్వారా ప్రభుత్వ సైనికులకు తాను అక్కడ కూర్చున్న సంగతిని కబురు పంపాడు. ఆ విధంగా మాన్యం ప్రజలను పోలీసులు బాధించకుండా ఉండేందుకుగాను అల్లూరి స్వయంగా ప్రభుత్వానికి లొంగి పోగా బ్రిటిషు పోలీసు అధికారి మేజర్ గుడాల్ అల్లూరిని దగ్గరలోని చెట్టుకి కట్టి వేసి రివాల్వర్‌తో కాల్చివేశాడు. ఆ విధంగా విప్లవోద్యమ సూర్యుడు అతి చిన్న వయస్సులో 27వ ఏటనే అస్తమించాడు.

## రచయిత పరిచయం.

'అల్లూరి సీతారామరాజు' అను పాఠం 'తెలుగుపెద్దలు' అను పుస్తకము నుండి సంగ్రహించ బడినది. దీనిని రచించినది మల్లాది కృష్ణానంద్. పెద్దల జీవిత చరిత్రలవల్ల వారికాలం, నాటి సామాజిక చరిత్ర స్థితిగతులు ఆచార వ్యవహారాలు ఇలా ఎన్నో తరువాత తరాలవారికి తెలియ జేయాలని 'తెలుగు పెద్దలు' పుస్తకాన్ని వీరు రచించారు.

@KTBS NOT TO BE REPUBLISHED

# అభ్యాసాలు

## I కొత్తపదాలు

వీరకిశోరాలు, సమరశంఖం, చేవ్రాలు, అశ్వశాస్త్రం, హస్తసాముద్రికం, ఈటెలు, తర్ఫీదు, దమనం, నిఘా, మక్కువ

## II అర్థాలు

చేవ్రాలు = చేతిరాత; తర్ఫీదు = శిక్షణ; ఈటెలు = బల్లెములు; దమనం = అణచుట; మక్కువ = ఇష్టం; హస్తసాముద్రికం = చేతిలోని రేఖలను చూసి భవిష్యత్తు చెప్పుశాస్త్రం; సాముగరిడీలు = కత్తి, కర్ర తిప్పుట వగైరా.

## III సొంత వాక్యాలలో రాయండి

| | | |
|---|---|---|
| విప్లవ జ్యోతి | సమరశంఖం | సొంత దస్తూరి |
| సాముగరిడీలు | శాయశక్తులు | ఆరాధించు |

## IV సంధులు

| | | | | |
|---|---|---|---|---|
| మధ్యాహ్నం | = | మధ్య+అహ్నం | = | సవరణదీర్ఘసంధి |
| పరిపాలనాధికారం | = | పరిపాలన+అధికారం | = | సవరణదీర్ఘసంధి |
| గుఱ్ఱపు స్వారి | = | గుఱ్ఱము+స్వారి | = | పుంప్వాదేశసంధి |

## V వ్యతిరేక పదాలు

| | | |
|---|---|---|
| ధైర్యం | x | అధైర్యం |
| సహాయం | x | నిస్సహాయం, అసహాయం |
| హింస | x | అహింస |
| క్రూరం | x | దయ |
| స్వార్థం | x | నిస్వార్థం |

@KTBS NOT TO BE REPUBLISHED

**VI సమాసాలు**

| | | |
|---|---|---|
| దమననీతి | = దమనమైననీతి | = విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| వెయ్యి రూపాయలు | = వెయ్యి అనుసంఖ్యగల రూపాయలు | = ద్విగుసమాసము. |
| ఆత్మత్యాగం | = ఆత్మయొక్క త్యాగం | = షష్ఠీతత్పురుష సమాసం |
| సాముగరిడీలు | = సామును మరియు గరిడీ | = ద్వంద్వ సమాసం |

**VII క్రింది ఖాళీలను పూరించండి**

1. ఆంగ్లేయుల పాలనకు ________________ సమరశంఖాన్ని పూరించిన అమర వీరుడు
2. అల్లూరి సీతారామరాజును ________________ అనికూడా పిలిచేవారు.
3. అల్లూరి సీతారామరాజు ________________ సం.లో జన్మించాడు.
4. అల్లూరి సీతారామరాజు బ్రిటీషు రాజులను ఎదిరిస్తున్నాడని ________________ అధికారి బ్రిటిషు ప్రభుత్వానికి వర్తమానం పంపాడు.
5. ________________ సంవత్సరమున అల్లూరి బ్రిటీషువారికి వ్యతిరేకంగా విప్లవ శంఖారావం పూరించాడు.
6. అల్లూరి సీతారామరాజు లేఖ ద్వారా తాను ________________ గ్రామ సమీపములోవున్న విషయాన్ని బ్రిటీషు అధికారులకు తెలియ పరిచాడు.

**VIII క్రింది ప్రశ్నలకు 1-2 వాక్యాలలో జవాబులు రాయండి.**

1. అల్లూరి సీతారామరాజు అసలు పేరేమి?
2. అల్లూరి సీతారామరాజు మంచి గుణాలను తెలుపండి.
3. అల్లూరి సీతారామరాజు ఏయేవిద్యలను అభ్యసించాడు? ఎలా?
4. మాన్యం ప్రజలు అల్లూరిని దైవం కన్నా మిన్నగా ఎందుకు ఆరాధించారు?
5. మాన్యం ప్రజలు అధికారుల దోపిడీలకు ఎందుకు గురయ్యారు?
6. ఏజెన్సీ ప్రాంత అధికారి బ్రిటిషు ప్రభుత్వానికి పంపిన వర్తమాన మేమి?
7. అల్లూరి సీతారామరాజు విప్లవ శంఖారావం ఏవిధంగా పూరించాడు?

©KTBS NOT TO BE REPUBLISHED

8. బ్రిటీషు అధికారుల దమన నీతిని తెలుపండి.

9. అల్లూరిని కాల్చిన బ్రిటీషు అధికారి ఎవరు?

10. అల్లూరి ప్రభుత్వానికి లొంగి పోవడానికి బ్రిటీషు అధికారులకు కబురు పెట్టిన విధాన మెట్టిది?

## IX. క్రింది ప్రశ్నలకు 3-4 వాక్యాలలో జవాబులు రాయండి.

1. అల్లూరి సీతారామరాజు పినతండ్రి, పెదనాన్న ఇండ్లలో పెరగడానికి కారణాలేవి?
2. అల్లూరి సీతారామరాజు యుద్ధశిక్షణ ఎవరికి ఇచ్చాడు? ఎందుకిచ్చాడు?
3. బ్రిటిషు అధికారులకు విప్లవ కారుల ముట్టడి ఏవిధంగా తెలిసేది?
4. అల్లూరి సీతారామరాజు మాన్యం ప్రజల మనసులను ఎలా దోచుకున్నాడు?
5. చింతపల్లి పోలీస్ స్టేషన్‌పై అల్లూరి సీతారామరాజు చేసిన దాడిని తెలుపండి.

## X. క్రింది ప్రశ్నలకు వివరంగా జవాబులు రాయండి.

1. మాన్యం ప్రజల సమస్యలను, తీర్చడానికి అల్లూరి సీతారామరాజు చేసిన కృషి ఎట్టిది?
2. అల్లూరి సీతారామరాజు ఆత్మత్యాగం తప్ప మరోమార్గం లేదని ఎందుకు నిర్ణయించాడు?
3. 'విప్లవోద్యమ సూర్యుడు' అల్లూరి సీతారామరాజు అస్తమించిన విధానము తెలుపండి.

## XI. విద్యార్థులకు సూచనలు.

భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరులను గురించి తెలుసుకోండి.

## XII. ఉపాధ్యాయులకు సూచనలు.

దేశం కోసం త్యాగం చేసిన మహాను భావులను గూర్చి విద్యార్థులకు తెలియ జేయండి.

విద్యార్థులలో దేశ భక్తిని పెంపొందించండి.

## XIII కార్యాచరణం

1. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన విప్లవ వీరుల జీవన చరిత్రలను సేకరించి రాయండి.
2. విప్లవ వీరుల ఏకపాత్రాభినయం చేయండి.

*****

© KTBS NOT TO BE REPUBLISHED

# 3. రాణీ రుద్రమదేవి

- మాడపాటి హనుమంతరావు

G5K7K8

[ప్రజారక్షణే ప్రభువుల ప్రథమ కర్తవ్యం. ప్రాచీన కాలంలో రాజులు స్వయంగాగాని, వేగులవల్లగాని ప్రజల కష్ట సుఖాలు తెలుసుకొనేవారు. తమ పరిపాలనలోని పొరబాట్లను సరిజేసుకొని ప్రజానుకూలంగా ప్రజారక్షణ గావించే వారు.

మన భారత చరిత్రలో ఎందరో ప్రభువులు మారు వేషాలు ధరించి దేశంలో తిరుగుచు, ధర్మరక్షణ గావించుచు, దేశద్రోహులు గావించు అరాచకములను అణచుచు, ఆపదలో నున్నవారిని రక్షించుచు చక్కగా పరిపాలన గావించారు.

కాకతీయ సామ్రాజ్ఞి రుద్రమదేవి మారువేషము ధరించి అడవిలో దొంగల బారినుండి నవదంపతులను రక్షించు సమయంలో జరిగిన పొరబాటును సరిదిద్దు కొనుటయే ఇందలి కథ. ఇది "మల్లికా గుచ్ఛము" నుండి గ్రహించబడింది.]

***

ఇంచు మించుగ నిప్పటి కాఱువందల యేబది సంవత్సరములకు బూర్వ మొకనాటి సాయంసంధ్యా సమయమున ఓరుగల్లు, అంబాల యను పట్టణములకు నడుమనుండు మహారణ్య ప్రదేశమున నొక పల్లకి యోరుగల్లు ముఖముగా వచ్చుచుండెను. పల్లకియందున్న యువతి ప్రాయశః పదునెనిమిది వసంతర్తువులు జూచియుండ వచ్చును. భర్తయు నామెతో గూడ నశ్వారూఢుడై చనుదెంచు చుండె. ప్రయాణపు బడలిక వారిరువుర యొక్కయు, పల్లకీ బోయల యొక్కయు, ముఖములందే కాక గురుమునందు సైతము స్పష్టముగా గనపడు చుండెను. వేళ సాయంకాలమును, ప్రవేశించిన దరణ్యమును, నగుటచేత నయ్యాశ్వికుడు వేవేగము నడువ బోయల కాజ్ఞాపించుచు దన యశ్వమును వడిగ నడుప హెచ్చరించుచు నా సుందరికి భయము కలుగకుండునట్లు వినోదములగు ముచ్చటల జెప్పుచు బోవసాగెను. బోయలంతకు మున్న వారి కుక్షులలో బ్రవేశించిన మద్యము యొక్క ప్రభావము చేత, వడివడిగ నడుగులిడ దొడగిరి. కాని యాశ్వికుని వాహనము బోయల నడకతో దులదూగలేక మెల్లగ బోవుచుండెను. అస్తమయ భానుడు తన కరముల చేత నావనము నందలి వృక్షాగ్రములకు బంగరు పూతం బూయుచు దుట్టతదకు పశ్చిమ సముద్రమున నంతర్హితుండయ్యెను. వీలైనంత వేగముగ సురక్షిత ప్రదేశము జేర తొందరపడుచుండిన యాతనికి గుఱ్ఱము యొక్క మందగమనము నిరుత్సాహకరముగ నుండినందున నతడు వెనుకబడి చింతించుచు, బల్లకిని ముందు బోనీయ నిష్టము లేక, మెల్లగా నడువుడని బోయలకు గేకవేసి చెప్పెను. కాని వారామాటలు వినిపించుకొనక పల్లకితో బరువిడసాగిరి. వారి యోంకారనినాద వశమున బల్లకిలోనున్న జవ్వనికి గూడ భర్త యొక్క కేకలు వినవచ్చినవికావు. అయినను, నా యువతి భర్త వెనుకజిక్కుటకు విచారించుచు, డోలాందోళిత మానసయై కొంతసేపేమియు జేయ దోచక భర్తవచ్చువఱకు బల్లకినట్లే యాపియుంచ బోయల కాజ్ఞాపించెను. కాని, యరణ్యము భయంకరమైనదియు, దమయేలికకెట్టి భయములేదనియుంజెప్పుచు, బోయలెప్పటియట్లే పోవసాగిరి. కొన్ని నిముసములలో బల్లకికిని, యాశ్వికునకును నొక మైలు దూర మెడమయ్యెను.

@KTBS NOT TO BE REPUBLISHED

అంత రాత్రి పొడసూపెను. అది శుక్లపక్షమగుటచే చంద్రకాంతి స్ఫుటముగ లేక, గ్రుడ్డివెన్నెల కాయుచుండి నందున, నా ప్రయాణీకుల కెంతయు నిరుత్సాహముగ నుండెను. సురయొక్క మైకము దిగినందున బోయలవడియు దగ్గ వారు మెల్ల మెల్లగ నడువ మొదలిడిరి. అట్టి తరుణమున మార్గమున కొక ప్రక్కనుండి పొదనేదియో చప్పుడా సుందరి వీనులకు సోకగా నామె యనుమానముతో నటు నిటు పరికించి చూచెను. కాని యేదియు గన్పట్ట లేదు. తన మనమున సందడించినది రిత్తభ్రమయే యని సమాధానము చేసికొని యా యువతి ధైర్యముతో గూర్చుండిన మరియొక నిమేషమునకు, అక్కటా! మూర్తీభవించిన యమదూతలోయన, నల్లని యాకారములును తదనుగుణములగు వస్త్రములును గలిగిన జనుల గుంపొకటి యాపొదనుండి సాయుధముగ బఱువిడివచ్చి, నిలుడు, నిలుడని బోయల గద్దరించుచు బల్లకి కడ్డముగ నిలిచెను! వెలవెల బోయిన మోములతో బోయలు గత్యంతరముగానక నిలువబడి తమ దొరసాని వైపు విస్మయవిచార మిశితములగు చూడ్కుల బఱచిరి. ఇంక నా సుందరి మానసిక స్థితిని వేఱుగ వర్ణింపవలయునా ? మొదట నీ దృశ్యమామె హృదయమును ఛేదించినట్లుండినను, వెంటనే సహజ దౌర్బల్య మామె యెదను వదలి యా స్థలమును ధీరత్వమాక్రమించెను. కానున్నది గాక మానదని గుండె రాయిచేసికొని యాలేమ ధైర్యమూనియుండు నంతలో, దోపిడికాండ్ర నాయకుడు రెండు దండ ప్రహారములతో బోయలచే బల్లకిని దింపించి యా జవ్వనిని సమీపించెను. అంతవఱికితికర్తవ్యతా మూఢయై యుండిన, యా యువతి యెట్టులో ధైర్యము జిక్కబట్టి గుప్తముగ నుండిన కటారుతో నా దోపిడికాని రొమ్ము గ్రుమ్మజేయి యెత్తెను. నాయకుడును మారిన స్థితిని నిముసమున గ్రహించి, మొలను వ్రేలాడుచుండిన ఖడ్గమును విద్యుద్వేగముతో నూడబెరికి తటాలున దానితో నొక్కబలమగువ్రేటు నా యువతి కోమలకంఠమును గురి చూచి వ్రేయనెత్తెను.



మన కథ జరుగు కాలమున త్రిలింగ రాజ్యమును కాకతిరుద్రమదేవి మహావైభవోపేతముగ నోరుగల్లు నగరము రాజధానిగా జేసికొని పరిపాలించు చుండెను. ఆ పురమునకు దాదాపు పండ్రెండుమైళ్ళ దూరమున నున్న అంబాల యను గ్రామము దేవిగారికి బ్రియతమమగు ప్రదేశముగ నుండుట వలన నోరుగంటికిని నా గ్రామమునకును రాకపోకలు తఱచుగ నుండినను, నా ప్రదేశముల నడుమ నుండిన సాంద్రారణ్య భాగ మొక్కొక్కప్పుడు దారిదోపిడిగాండ్ర కాశ్రయ మిచ్చు చుండుట గూడ సంభవించుచుండెను. గత ప్రకారణాంతమున జెప్పబడిన భయంకర కార్యము జరుగుచుండిన సమయమున నోరుగల్లునుండి వెడలి యంబాల గ్రామోన్ముఖులై వచ్చుచుండిన యిద్దఱాశ్విక భటులు హఠాత్తుగ నా రంగమున వ్రాలిరి. క్రొత్తగా వచ్చుచుండిన వారి స్వల్పసంఖ్య బందిపోటుగాండ్రకేమాత్రమును భయమును గలిగింపక వారిని తమపని యథేచ్ఛముగా జేయనిచ్చెను. వెనుకజెప్పబడిన విధమున నా దోపిడికాండ్రనాయకుడా సుందరి కుత్తుకను గత్తితో దెగవ్రేయ నుంకించుచుండె. మరియొక నిముసమునకా నిర్దోషిణి యగు కోమలి పరలోకగామినియై యుండును. కాని, యాగంతుకులలో నొక్కరుడు వెనుక నుండి యా ఘోర కార్యమునకై కేలెత్తిన యానాయకుని కేలునెత్తినట్టే తటాలున దన పట్టాకత్తి యొక్క తీవ్రమున సమయోచితమును నగు వ్రేటుచే నేలబడ వేయునంతవఱకు నొక్కడేనియు నిట్టిపని జరుగునని యెంచి యుండలేదు. ఇంక రెండవ యాశ్వికుడు తక్కిన బందిపోటుగాండ్రపని చక్కబెట్టసాగెను. నాయకుడు తనకు సంభవించిన యాపదకు దల్లడిల్లుచూ బ్రతుకుజీవుడా యని పిక్క బలము జూపి తన యనుచరులకు మార్గదర్శియయ్యె.

మన కథానాయిక ప్రాణముల గాపాడిన మొదటి యాశ్వికుడందమైన మోమును స్ఫుటమగు తేజమును కలిగి యుండెను. కాని పురుష సౌందర్యమున మాత్రము సంపూర్ణముగ నొనరు మీసములాతని ముఖము నలంకరించియుండలేదు. తన్ను జంప సిద్ధయుగ నుండిన దోపిడికానిని రూపుమాపి ప్రాణదానమొనర్చిన యా రౌతుపై నా సుదతి కృతజ్ఞతావలోకనముల బరచి, స్వీయభావమును వెల్లడింప యత్నించెను. కాని యానందాతిశయమామె నోట మాట వెలువడ నీయలేదు. ముత్తియములవంటి బాష్పకణము లామె కనుదమ్ముల నుండి పరంపరగ వెడలి నునుజెక్కులపై జాఱుచు నప్పటికి దేదీప్యమానముగ వెలుగు చుండిన చంద్రకిరణ ప్రతిఫలనముచే ధగధగ మెరియు చుండెను. ఆమె మనమున వెల్లివిరిసి పారుచుండిన భావములను ముఖమున జదివిన యా యాశ్వికుని హృదయము చాల జాలినొంది నట్లగపడియె.అంత నాతడప్రయత్నముగ ముందడుగిడి యాముద్దియను తన వక్షమున కదిమికొని కన్నీరు గార్చుచుండుటయు, మైలుదూరమున వెనుకబడి యుండిన యా ముద్దరాలి భర్త యా స్థలమునకు వచ్చుటయు కొక్కపరియె సంభవించెను. తస్కర నాయకుని తెగిపడిన హస్తమును, రక్తపుమడువులను, బోయల చిన్నవోయిన మోములను, నాయుధ ప్రాణులగు క్రొత్త మనుష్యుల తెఱంగును నాతనికి జరిగిన కథ చెప్పకయె చెప్పెను. ఆ రంగమును జూచి వివరముల నెరింగిన తోడనే దుఃఖమును కృతజ్ఞతయు నెట్లాతని హృదయమున ముప్పిరిగొనెనో వర్ణించుట యసంభవము.

NOT TO BE REPUBLISHED @KTBS

“యమునా'' యను మాట నోటవెడల నా పురుషుడు తన భార్యను కౌగిలించుకొనెను. యమునయు బ్రాణేశున కెదురుగబోయి, యాతని కంఠమున బాహులతలువైచి వెక్కివెక్కి యేడ్వసాగెను.

యమునాప్రతాపులు “అయ్యా వందనములు మాకమితోపకార మొనర్చిన తమ పవిత్రనామమును మేము వినవేడుచున్నాము''. అంతలో నయ్యాశ్వికుడు కొంత దవ్వేగి యుండినందున నా తడీ ప్రశ్నమున కిచ్చిన ప్రత్యుత్తరమున “రుద్రదే.....'' అనుమాట మాత్రము వినవచ్చెను. అతని పేరు రుద్రదేవుడని వారు నిశ్చయించుకొనిరి.

ప్రతాపుడు సైతము భార్యను మనఃపూర్వకముగ బ్రేమించువాడే! అయినను, ననురాగమున కునికిపట్టులగుస్త్రీలు, పురుషుల నెంత గాఢముగ ప్రేమింపగలరో, పురుషులు స్త్రీల నంత గాఢముగ బ్రేమింపగల్గుట కొన్ని పట్టుల నసంభవము గదా! పురుషుల హృదయము బహు సులభముగ సందియములకు దావొసగును. యమున ప్రాణములు రక్షింపబడిన యానాడు వారింటికి వచ్చి చేరినప్పటి నుండియు బ్రతాపుని యమలిన హృదయమున నేదియో మాలిన్యము ప్రవేశించెను. వస్త్రముపై బడిన మచ్చను గడిగివేయవచ్చును గాని హృదయమున బడిన మచ్చను దుడిచివేయుట దుస్సాధ్యము. ఇతరుని వెలగల ముత్తియమును పొరబాటున బగుల గొట్టితివేని, దానికి బ్రతిగ దన్మూలమగు  ధనమునిచ్చిన నీ నేరము తీరిపోవును. కాని నీవొక్కని మనస్సును జితుకం గొట్టితివేని ప్రపంచమున గల యెట్టి యమూల్యమగు వస్తువు నిచ్చినను నా కొరత దీర్పజాలదు.

దురదృష్టమగు నా నాటి నుండియు ప్రతాపుడు క్రమక్రమముగా విచారాందోళిత మనస్కుడై ప్రవర్తించుచుండెను. భార్యయెదుట నున్నవేళ సంతసము వ్యక్తపరచుచు, నెవ్వరును లేనితరుణమున దీర్ఘవిచార సాగరమున మున్గియుండును. ఈ  స్థితి నానాటికి హెచ్చెను. అంతకు మున్నుదినము ప్రేయసితో  గూడ సాయం సమయములందు, గృహారామమున విహార మొనర్ప నలవాటు పడి యుండిన ప్రతాపుడు ఒకనాడు తలదిమ్ముగ నున్నదనియు మరియొకనాడు గాలి కడు జల్లగ వీచుతున్నదనియు నేవేవో మిషల బన్నుచు విహారములను మానెను.

భర్త మనస్సునకు తాత్కాలిక విశ్రాంతియేని కలిగించునను నాశ జనించి, యామె మిగుల జాలి బుట్టించ నానాటికి తనప్రాణ రక్షణ వృత్తాంతపు బ్రసక్తి దెచ్చి ముష్కరుడగు నాబంది కాంద్ర నాయకుడు తన యుసుబుల గొనబూనిన విధమును, రుద్రదేవుడా దుర్మార్గుని చేతిని నరికి యాబందిపోటు నాయకుని బరుగెత్తించిన విధమును, మనసు కరగునట్లు చెప్పబూన నతని దృక్కులు కొంచెము ప్రసన్నములుగ మారినట్లామెకుదోచెను. కాని తరువాత జవ్వని, రుద్రదేవుని యెడ గృతజ్ఞత జూపునపుడెల్ల నతని హృదయము మరింత భిన్నమైయుండటము నొక్కొక్కప్పుడు రుద్రదేవుని పేరామె పెదవులనుండి వెడలు నప్పుడతడు భార్యముఖమున తనదృష్టి దీక్షణముగ నిల్పి, యామె హృదయాంతరాళము నన్వేషించువాని వలె నగపడుటయు సంభవించుచుండెను. ఈ లక్షణములను బట్టి యమున భర్త హృదయమున గలంచుచున్న విచార కారణమును గొంతవరకు కాదు సంపూర్ణముగ బోల్చుకొనగల్గెను.

NOT TO BE REPUBLISHED @KTBS

ఈ  విధముగ దినములు గడచెను. యమున ప్రాణములు రక్షింపబడిన యా యదృష్టదినము కాదు దురదృష్ట దినము గడచి నేటికి మూడు మాసము లయ్యెను.

ఆ దంపతుల మనోవ్యాకుల మిట్టిదశ నందిన నొక్కనాడకస్మాత్తుగ రుద్రదేవుడని యాదంపతులను కొనిన యయ్యాశ్వికుడు వారియింటికి వచ్చెను. ప్రతాపుడు రుద్రదేవుని రాక వినగానే మనస్తాపమును మరుగుపరచి సగౌరవముగ నతని నెదుర్కొని లోనికిందోడితెచ్చెను. తనకీయబడిన  యాతిథ్యమునకు రుద్రదేవుడు కృతజ్ఞత దెల్పెను. యమున కనబడినపుడయ్యతిథి యామెను గుశల ప్రశ్నముచేసెను. కాని యుత్సాహ పూర్వకముగ బ్రత్యుత్తరము నామెచే బడయజాలడయ్యె. ప్రతాపు డెంత సంతసము జూపినను, నాదంపతుల హృదయ కమలముల యడుగున కరకుగ మెదలు చుండిన కంటకముల నాతడు కనిపెట్టక పోలేదు.

రుద్రదేవుడు వచ్చిననాడే వెడలిపోక దినములు గడుపు చుండిన యాతని యునికి యమున దుఃఖ సముద్రమును క్షోభింప చేయుచుండెను. తుదకామె నాటి దుశ్చేష్ట మూలముగ నాపచ్చని కాపురము పాడై పోవు దినము దెచ్చితివి. ఆ విధముగా మాదాంపత్యసుఖమును దగ్ధముచేసి యంతటితో బోవక, మరల నిటకు వచ్చి మమ్ము వేదించుట నీకు న్యాయామా? సిగ్గులేదా? అని పరుష వాక్యముల బల్కునప్పుడు కనుసన్నచే ప్రతాపుడు భార్యను వారింప నెంతయు యత్నించెను. గాని, యాతని కోరిక నెరవేరదయ్యె.

ఆ మాటలకు రుద్రదేవుడిట్లనెను. అమ్మా ! నేనేల నిందింపబడుచున్నానో యెరుగను. నాడు నిన్ను గాపాడుటయే నే చేసిన  ఘోరపాపమైనచో పరోపకారమాహాత్మ్యమును నాకు గడు జక్కగ బోధించిన దానవైతివి. ఆ నాడు నీ భర్త నా రాకను వేడి నందుననిటు రా సాహసించితిని. తినగూడులేక మీ సత్రమునకు వచ్చిన వాడగాను. నాకును నలుగురను బోషింపదగు స్థితి కలదు. మీకిట్టి యగౌరవ భావమున్నదని నాకు వచ్చిన తోడనే తెలిసి యుండినచో రెండు దినములు మీయింట నుండు వాడను గాను అని యాయతిథి యనుచుండ దనభార్య మూలముగ నయ్యాగంతుకునకు కోప మొదవుట కెంతయు జింతిల్లి ప్రతాపుడు యమునను ముఖము వాచునట్లు చీవాట్లు పెట్టి రుద్రదేవునికి దన భార్య పిచ్చిదనమును బోధించి శాంతింప జేయజూచెను.

NOT TO BE REPUBLISHED ©KTBS

అంతలో జరీ బుటేదారి యల్లిక పనిచే దళదళ మెరయు నల్ల పట్టుబట్టతో జేయబడిన సైనికపు దుస్తులను ధరించి స్థిరకాయుడుగనున్న యొక యాశ్వికుడు మందిర ద్వారము కడకు వచ్చి యచటనున్న ప్రతాపునిజూచి, గుర్రమును దిగి, నమస్కరించి ''అయ్యా మూడు దినముల క్రిందట నిచటికి వచ్చిన మా మహారాజ్ఞి శ్రీ రుద్రమదేవి గారిని వెంటనే దర్శింపవలసియున్నదని గంభీర స్వరముతో బల్కెను. మహారాజ్ఞిగారిచ్చట కేలవత్తు రనుమాట ప్రతాపుని నోట వెడలబోవు చుండు నంతలో, చావడిలో గూర్చుండియున్న రుద్రదేవుడు ద్వారము కడకువచ్చి నిలచెను. అంత నా క్రొత్త యాశ్వికుడు రుద్రదేవుడని మనము వ్యవహరించున్న యా పురుషుని జూచి, వంగి సవినయముగ జోహారొనర్చి యిట్లు విన్నవించెను. ''అమ్మా! మహారాజ్ఞిగారి యానతిప్రకారము రెండు వందల భటులు

వాకిట సిద్ధముగ నున్నారు. దేవిగారికొరకు పల్లకి నాయత్త పరతుమా లేక యశ్వము నాయత్త పరప సెలవా? దేవియాజ్ఞ'' యని మరల నొకమారు జోహారొనర్చి నిలచెను. పల్లకి చాలును. రెండు గడియలలో మనమోరుగల్లు చేరవలెను, జాగ్రత్త. అనిపల్కి రుద్రదేవుడు కాదు, మహారాజ్ఞియగు శ్రీరుద్రమదేవి నుడివెను. అంత నయ్యాశ్వికు డచ్చోటు వాసిపోయెను. ఆ సంభాషణములను వినిన ప్రతాపుడు తత్తర పాటుతో లోనికరిగి యంతకు ముందు తన భార్యచే నిందితమైన వ్యక్తి త్రిలింగ సామ్రాజ్యమునకు మహారాజ్ఞియగు శ్రీరుద్రమదేవి యని యమునకు దెల్పి వెంటనే యామెను గూడగొనివచ్చి, యిరువురును మహారాణిగారి పాదరాజీవములపైబడి తమ యపరాధమును మన్నింప వేడుకొనిరి.

## రచయిత పరిచయము:

మాడపాటి హనుమంత రావుగారు తెలంగాణ ప్రాంతమందు భారత స్వాతంత్ర్య సమర కాలంలో ఆంధ్రభాషోద్యమమున పోరాడిన సాటిలేని మేటి నాయకులు. వీరు హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తియందు నిష్ణాతులు. ఆంధ్రభాషాభివృద్ధికి ఎనలేని సేవ చేసి లెక్కలేనన్ని సమావేశాలు, సభలు నిర్వహించారు.

హనుమంతరావుగారు లక్ష్మణరాయ పరిశోధన మండలి, ఆంధ్రసారస్వత పరిషత్తుల అభివృద్ధికై ఎంతో కృషి చేశారు. హైదరాబాదులో మేయరుగా కూడ వీరు విధులు నిర్వహించారు. ఆంధ్రచంద్రికాగ్రంథమాలను స్థాపించారు. ఆంధ్రప్రదేశ్ విధాన సభాధ్యక్షులుగా కూడా వీరు ప్రజాసేవగావించారు. వీరుగావించిన అశేష సేవను గుర్తించి భారతప్రభుత్వము వీరికి 1955 వ సంవత్సరములో పద్మభూషణ బిరుదమునిచ్చి సత్కరించింది. హనుమంతరావు గారు కేవలము తెలుగులోగాక ఉర్దూ, ఆంగ్లము, సంస్కృత భాషలలో కూడ మహా పాండిత్యము కలవారు. వీరు రచించిన గ్రంధములు రోమన్ సామ్రాజ్య పతనము, క్షాత్రకాలపు హింద్వార్యులు మొదలగునవి. హనుమంత రావుగారి రచన సలక్షణము, సులభ సుందరము.

©KTBS NOT TO BE REPUBLISHED

# అభ్యాసాలు

## I కొత్త పదాలు

అశ్వారూఢుడు, విస్మయం, కటారు, ఆగంతకుడు, ఉనికిపట్టు, శ్లాఘించు.

## II పదాల కర్థాలు

ఎడము = దూరము; బడలిక = అలసట; కుక్షి = కడుపు, పొట్ట; విస్మయం = ఆశ్చర్యం; గుప్తం = రహస్యం; తటాలున = వెంటనే; ఆశ్రయం = నివాసస్థలం; రిత్తభ్రమ = లేని భ్రమ; సమయోచితం = సమయానుకూలం; కంఠం = గొంతు; మందహాసం = చిరునవ్వు; తతి = సమూహం, గుంపు; కంటకం = ముల్లు; కృతజ్ఞులు = చేసిన మేలును మరవనివారు; కటారు = కత్తి; కుత్తుక = గొంతు, మెడ; రౌతు = గుఱ్ఱముపై స్వారీ చేయువాడు; అమలినము = స్వచ్ఛమైనది; శ్లాఘించు = కీర్తించు, పొగడు.

## III వివరణ :

త్రిలింగ దేశము : శ్రీశైలము, దాక్షారామము, కాళేశ్వరము క్షేత్రాలలో గల లింగాలను త్రిలింగాలంటారు. ఈ మూడులింగాల మధ్యగల ప్రదేశమును త్రిలింగ దేశమనేవారు.

## IV నానార్థాలు:

కరము = చేయి, మిక్కిలి, ఏనుగు తొండము

ఈశ్వరుడు = పరమేశ్వరుడు, అధిపతి

నామము = పేరు, నుదుటదిద్దు కొనెడి గీత

## V పర్యాయపదాలు:

ఎడము = దూరము, వ్యవధి

కుత్తుక = గొంతు, మెడ

కటారు = కత్తి, ఖడ్గము, ఖరాసి

గుఱ్ఱము = అశ్వము, హయము

తతి = సమూహము, గుంపు

భర్త = మగడు, పతి, ప్రభువు

## VI వ్యతిరేక పదాలు:

ఉత్సాహము X నిరుత్సాహము

దూరము X దగ్గర

ఉచితం X అనుచితం

కృతజ్ఞుడు X కృతఘ్నుడు

దోషి X నిర్దోషి

భయము X నిర్భయము

సాధ్యము X అసాధ్యము

కొత్త X పాత

©KTBS NOT TO BE REPUBLISHED

## VII ప్రకృతి - వికృతులు:

| | | |
|---|---|---|
| ఆజ్ఞ | - | ఆన |
| హృదయము | - | ఎద, ఎడద, డెందము |
| ముఖము | - | మొగము |
| ముత్యము | - | ముత్తియము, ముత్తెము |

## VIII సంధులు:

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ప్రాణేశుడు | = | ప్రాణ | + | ఈశుడు | = | గుణసంధి |
| వైభవోపేతము | = | వైభవ | + | ఉపేతము | = | గుణసంధి |
| నట్టనడుమ | = | నడుమ | + | నడుమ | = | ఆమ్రేడిత సంధి |
| తుట్టతుద | = | తుద | + | తుద | = | ఆమ్రేడిత సంధి |
| అంతర్మందిరము | = | అంతః | + | మందిరము | = | విసర్గసంధి |
| గత్యంతరము | = | గతి | + | అంతరము | = | యణాదేశసంధి |
| ముద్దరాలు | = | ముద్ద | + | ఆలు | = | రుగాగమసంధి |
| ప్రత్యుత్తరము | = | ప్రతి | + | ఉత్తరము | = | యణాదేశసంధి |
| గ్రామోన్ముఖులు | = | గ్రామ | + | ఉన్ముఖులు | = | గుణసంధి |

## IX సమాసాలు

| | | | | |
|---|---|---|---|---|
| కోమలకంఠము | - | కోమలమైన కంఠము | - | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| వృక్షతతి | - | వృక్షముల యొక్కతతి | - | షష్ఠీ తత్పురుష సమాసం |
| నలుదెసలు | - | నాలుగైన దెసలు | - | ద్విగు సమాసం |
| కన్నీరు | - | కంటియందలి నీరు | - | సప్తమీతత్పురుష సమాసం |
| చింతా సముద్రం | - | చింతయనెడి సముద్రం | - | రూపక సమాసం |
| మహారణ్యము | - | గొప్పదైన అరణ్యము | - | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |

@KTBS NOT TO BE REPUBLISHED

అంబాల పట్టణము - అంబాల అనుపేరుగల
పట్టణము - సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం

క్రోధావేశములు - క్రోధము మరియు
ఆవేశము - ద్వంద్వ సమాసం

గ్రుడ్డి వెన్నెల - గ్రుడ్డిదైన
వెన్నెల - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

## X కింది వాటిని సొంత వాక్యాలలో ఉపయోగించండి

నిరుత్సాహము, విస్మయం, మందహాసం, సమయోచితం, తటాలున, గుండెరాయి చేసుకొను, దేదీప్యమానము, ప్రత్యుపకారము, నిర్భయము.

## XI కింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానా లివ్వండి.

1. పల్లకి ఎక్కడ నుండి ఎక్కడకు వచ్చుచుండెను?
2. పల్లకిని నిలిపిన దొంగ లెట్లుండిరి?
3. రుద్రమదేవి అరణ్యమునకు వచ్చుటకు గల కారణమేమి?
4. కాకతీయ రాజుల రాజధాని నగరమేది?
5. ఆశ్వికుడుగా నున్న రుద్రమదేవి అప్రయత్నముగా చేసిన కార్యమేమి?
6. ప్రతాపుడు ఆశ్వికున కెట్లు కృతజ్ఞతలు తెలిపెను?
7. ఆశ్వికుడు ప్రతాపు నేమి కోరెను?
8. యమున పలికిన పరుష వాక్యము లేవి?

## XII కింది ప్రశ్నలకు వివరంగా సమాధానాలు రాయండి.

1. ప్రతాపుడు భార్యయున్న పల్లకికి దూరమైన పరిస్థితిని దెలుపునది.
2. రుద్రమ దేవి యమునను రక్షించిన వృత్తాంతమును వివరింపుము.
3. ప్రతాపుని జీవన స్థితిని తెలుపుము.
4. ప్రతాపుడు అనుమానముతో పొందిన వ్యథ యెట్టిది?
5. భర్తయొక్క అనుమానమును కనిపెట్టిన యమున ఏమని విలపించెను?
6. ఆశ్వికుడు తన ఇంటికి వచ్చినప్పుడు యమున పొందిన క్షోభ ఎట్టిది?

NOT TO BE REPUBLISHED ©KTBS

## XIII సందర్భ సహిత వ్యాఖ్యలు:

1. మమ్ము వేధించుట నీకు న్యాయమా?
2. నాకును నలుగుర బోషింప దగు స్థితిగలదు
3. పురుషుల హృదయము బహు సులభముగ సందియములకు తావొసగును.

## XIV ఖాళీలను పూరింపుము.

1. భానుడు తుట్టతుదకు పశ్చిమ ________________ అంతర్హితుండయ్యెను.
2. పల్లకి యందున్న యువతి ప్రాయశః ________________ వసంతర్తువులు జూచి యుండవచ్చును.
3. ఆ ప్రయాణికుల కెంతయు ________________ నుండెను.
4. ఆతని కంఠమున బాహులతలువైచి వెక్కి వెక్కి ________________
5. నీ దుశ్చేష్ట మూలముగ నా పచ్చని ________________ పాడైపోవు దినము దెచ్చితివి.

## XV విద్యార్థులకు సూచనలు:

తెలుగు సాహిత్యంలో ఉత్తమ కథా రచయితల కథలను చదివి ఆనందంతో పాటు విజ్ఞానాన్ని కూడా పొందండి. మంచికథలను చదవడం వల్ల మానసిక వికాసం కల్గుతుంది.

## XVI ఉపాధ్యాయులకు సూచనలు:

విద్యార్థులకు తెలుగు సాహిత్యంలోని ఉత్తమ కథా రచయితలను గురించి తెలియ జేసి, వారు రాసిన కథలను తెలియ జేయండి.

## XVII కార్యాచరణం

రుద్రమదేవిలాంటి వీర నారీమణుల చరిత్రలను సేకరించి రాయండి.

*********

@KTBS NOT TO BE REPUBLISHED

# 4. రంగస్థలంపై సమయస్ఫూర్తి

- స్థానం నరసింహారావు

R8Y1J2

( "కావ్యేషు నాటకం రమ్యమ్" అన్నట్లుగా కావ్యాలలో నాటకం రమ్యమైనది. అనాదిగా నాటకాలకు మన భారత దేశము ప్రసిద్ధి కెక్కింది. సమాజంలో కనిపించెడి లోటుపాట్లను ఎత్తిచూపుతూ, నవసమాజ నిర్మాణానికి అనుగుణంగా నాటక ప్రదర్శన గావించడమే నాటక రచయితల ముఖ్యోద్దేశము.

ఈ నాటకములు సాంఘిక, జానపద, పౌరాణిక ఇతివృత్తాల్ని కలిగి ఉంటాయి. పాత్రధారులు ఇతివృత్త ప్రధానంగా వేషధారణ గావించుకొని ప్రదర్శన ఇవ్వడము జరుగుతున్నది.

వేషధారణగావించి నాటక ప్రదర్శన గావించు నపుడు నటునకు సమయ స్ఫూర్తి చాలా అవసరము. మహా నటులు బళ్ళారి రాఘవ, జోళదరాశి దొడ్డన గౌడు, స్థానం నరసింహారావు, బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి మొదలగు వారు నాటక ప్రదర్శనా సమయంలో అనుకోకుండా సంభవించిన పొరబాట్లవల్ల ప్రధాన కథకు ముప్పు వాటిల్లకుండా సమయస్ఫూర్తితో చక్కగా నాటకము ప్రదర్శించి జనుల మెప్పు పొందారు. స్థానం నరసింహారావుగారు నాటక ప్రదర్శనా సమయంలో సంభవించిన పొరబాట్లను సమయస్ఫూర్తితో కప్పిపుచ్చిన ఘట్టాలను కొన్నింటిని ఈ పాఠ్య భాగంలో తెలుసు కోవచ్చు.)

నాటక ప్రదర్శన కాలంలో అప్పుడప్పుడు పొరబాట్లు గాని, తప్పిదాలు గాని ఉత్పతిల్లుతూ ఉంటాయి. ఇవి ఆ నాటక సంఘాలవారి అతి శ్రద్ధవల్లగాని, లేక భయం వల్లగాని, అశ్రద్ధవల్లగాని ఇలాంటివే మరికొన్నింటి వల్లగానీ కలుగుతూ ఉంటాయి. వాటిని ఆ నాటక కథానుగుణ్యంగా నటులు సరిదిద్దు కొంటూ ఉంటే, ఔచిత్యానికి భంగం కలగకుండా ఉంటుంది. రస స్ఫూర్తికి దోహదమవుతూ ఉంటుంది. వాటిని ఉపేక్షించడం గాని, విస్మరించడం గాని జరిగితే అది నటుల లోకజ్ఞానానికి గొడ్డలిపెట్టు లాంటి దవుతుంది. సాధ్యమైనంత వరకూ వాటిని వెంటనే సరిదిద్దుకోవలసిన బాధ్యత పాత్రధారులైన నటులపై ఎంతయినా ఆధారపడి ఉంటుంది. ఇలాంటివి, నా నాటక జీవితంలో రంగస్థలాన కొన్ని జరిగాయి. వాటిని ఏ విధంగా సరిదిద్దు కోవలసి వచ్చిందో పాఠకులకు తెలియ జేస్తాను.

బాపట్లలోని ప్లీడరు గుమాస్తాల నాటక సంఘంలో హరిశ్చంద్ర నాటకంలో చంద్రమతి వేషం ప్రథమంగా నేను ధరించ వలసి వచ్చింది ఆపద్ధర్మంగా. పోర్షను సరిగా రాదు. భయం ఆపాదమస్తకం ఆవరించింది. హరిశ్చంద్రుడు వేటకు భార్యాసుత సమేతుడై బయలుదేరినట్లుగా రంగస్థలానికి వస్తాడు. ముందుగా ఆయన వచ్చాడు. వేటకు సంబంధించిన ఒక పద్యం చదివాడు. తన భార్యకొరకు చూచాడు. అప్పుడు చంద్రమతి వేషంలో నున్న నేను రావాలి. ఓ ప్రక్కగా ప్రేక్షకుల వైపు తొంగి చూచాను. భయం కళ్ళకు కప్పేసింది. రాలేక నిలబడి పోయాను ఆ సైడువింగులో. అప్పటికే రెండు మూడు నిమిషాల ఆలస్యం అయింది. ముందడుగు వేయటానికి తటాపటాయిస్తున్నాను. వెనుక నుంచి ఆ కంపెనీ

NOT TO BE REPUBLISHED @KTBS

మేనేజరు కీ.శే.గంగవరపు కృష్ణయ్యగారు నన్ను ముందుకు నెట్టారు. కాలికేదో రాయి తగిలితే ముందుకు పడబోయి నట్లుగా రంగస్థలం ప్రవేశించాను. బిత్తరబోతూ నిలుచున్నాను. నాభయాన్ని గమనించిన ఆనాటి హరిశ్చంద్ర పాత్రధారి కీ.శే.చోరగుడి హనుమంత రావుగారు పుస్తకంలో లేని తన సొంత మాటలతో దేవీ! ఇది మహారణ్య ప్రాంతము. రాయి రప్పా కాలికి తగులు చుండును. ముందు మంచి దారి చూచుకొనుచు అడుగెయ్యవలసినది. అటుల బిత్తర పోయెద వేమి బేలా! ధనుర్బాణ పాణినై నీచెంత నేనుంటిని గదా, నీకేల భయము? అని నావీపు తట్టి, భయాన్ని కొంత తగ్గించారు. ఆనాటి ఆయన సమయస్ఫూర్తి నాముందు నాటక జీవితంలో కొంత ఒరవడి దిద్ది పెట్టింది.

ఒకనాడు అనకాపల్లిలో కృష్ణతులాభారం నాటకం ప్రదర్శిస్తున్నాము. నేను సత్యభామగానూ, కె.గోవిందరావు రుక్మిణిగానూ నటిస్తున్నాము. చివర రంగంలో త్రాసులో కూర్చున్న కృష్ణుణ్ణి రుక్మిణి వచ్చి భక్తితో ఒక తులసిదళం వేసి తూస్తుంది. అది సమానం కంటే హెచ్చుగా, త్రాసూ తక్కడా పైకి లేవాలి. ఇందులకు అలవాటు పడిన ఒక పద్ధతిని ఆచరణలో పెట్టాము. అదేమంటే కృష్ణుడు కూర్చున్న త్రాసు యొక్క దండెకు చివరి భాగంలో ఒక సన్నని ఇనుపతీగె కట్టాము. దాన్ని రంగస్థలం పైభాగానికి తీసికెళ్ళి పైన ఒక చక్రం ద్వారా ఒక సైడువింగు ప్రక్కకు జార్చి దానిని నలుగురు బలాఢ్యులు కిందికి గుంజితే కృష్ణుడు కూర్చున్న ఆ తక్కెడ పైకి లేస్తుంది. దీనిని నాటకం ప్రారంభించే ముందు గానే సరిగ్గా ఉన్నదో లేదో చూచుకొన్నాం. అప్పుడది బాగానే ఉంది. కాని ఇప్పుడు అనుకొన్న విధంగా జరగ లేదు. ఏమయిందంటే రుక్మిణి ఒక తులసిదళం వేసుకువచ్చి భక్తి భావంతో

ఆ॥ "ఫలమొ ఘనరసంబొ పత్రమో పుష్పమో
గొనుచు భక్తి నిన్ను గొలుచువారి
కీవు వశుడ వగుటయే సత్యమేని ఈ
తులసి దళము నిన్ను తూచుగాక!" అని

ఒక పద్యం చదివి కృష్ణుడు కూర్చున్న తక్కెడలో గాక రెండవదానిలో తులసిదళం ఉంచింది. కాని మా ఏర్పాటు ప్రకారం కృష్ణుడున్న త్రాసుపైకి లేవలేదు. జనం ఘొల్లున నవ్వుతున్నారు. రంగ స్థలం మీదున్న నారదుడు, కృష్ణుడు, రుక్మిణి, నళిని, వసంతకులు సత్యభామతో సహా అంతా నిలువు గ్రుడ్లేసుకుని పైకి చూస్తున్నారు. కారణం తెలియక నటనలో ఆరాటపడుతూ నేనొక ప్రక్క సైడువింగ్ వద్ద నిలబడి ఏమిటిట్లయిందనే భావనతో లోనికి చూచాను. క్రిందకు లాగే తీగ, పైనున్న కప్పీగిలక ప్రక్క సందులో ఇరుక్కు పోయిందట. ఒకడు స్తంభంపై కెగబ్రాకి సరి జేస్తున్నాడట. చెవిలో ఊదాడు ప్రాంప్టరు. గ్రహించు కున్నాను. అది సరిచేసేటప్పటికి అయిదు నిమిషాలు పట్టేటట్టుంది. ఈ ఆలస్యాన్ని కప్పిపుచ్చే సేందుకు నాకో ఆలోచన తట్టింది. చప్పున రుక్మిణి వేషధారి వద్ద కెళ్ళాను. "అక్కా, రుక్మిణి దేవీ! మన భర్తకు ఇలాంటి పరిస్థితి పట్టినది గదా అన్న ఆవేదనలో, నీ ధ్యానము నిలుకడ తప్పినట్లుంది. మరల

© KTBS NOT TO BE REPUBLISHED

నీమనస్సును భక్తి, ధ్యాన మందే లగ్నంజేసుకొని త్రాసునందు ఆ తులసీదళం ఉంచుము తల్లీ!'' అంటూ రహస్యంగా ఆ పద్యాన్నే మరల చదవవలసినదని చెవిలో చెప్పాను. అతడు ''ఫలమొ ఘనరసంబొ'' అనే పద్యాన్ని కన్నులు మూసుకొని మరల చెప్పడం ప్రారంభించాడు. ఆ పద్యం పూర్తిగాక ముందే పై కప్పీలో ఇరుక్కున్న తీగె సవరించ బడింది. పై కెక్కిన వ్యక్తి మా సమాజంలోని వాడు గాక పోవడం వల్ల తీగెను లాగెయ్యమని క్రిందివారికి సైగజేశాడు. వెంటనే కొందరు తీగెను కిందికి బలంగా గుంజేశారు. త్రాసు పద్యం పూర్తి కాక ముందే పైకి లేచిపోయింది. అసలు ఆత్రాసులో రుక్మిణి దళం ఉంచి నప్పుడు మాత్రమే అదిపైకి లేవాలి. ఇది మరొక రసాభాసం. అప్పుడు రుక్మిణి పద్యాన్నంతా చదివి కన్నులు తెరిచి ఆ దళాన్ని అందులో ఉంచబోయింది. అప్పుడు కూడా నేను మరల సమర్థించ వలసి వచ్చింది. రుక్మిణి చెయ్యిపట్టుకొని ఆపి ''అక్కా ఇప్పుడు నీ భక్తి మధ్యలోనే పరాకాష్ఠను పొందుట చేత దళంవేయకుండానే కృష్ణుడు కూర్చున్న తక్కెడ పైకి లేచిపోయింది. ఇంక ఆ దళమే వేస్తే మన కృష్ణుడు మన కందకుండా అంతరిక్షంలోనికి ఎగసి పోతాడేమో, గనుక వేయవద్దు'' అని వారించాను.



మరోమాటు ఓ రసాభాసం జరిగింది. కీ.శే కొప్పరపు సుబ్బారావుగారి 'రోషనార' నాటకాన్ని గుంటూరులో ప్రదర్శిస్తున్నాము. సుబ్బారావుగారు కూడా స్టేజిలోనే ఉన్నారు. ఆ నాటకంలో శివాజీచే తిరస్కరింప బడిన రోషనార శివాజీ పై పగసాధించే పట్టుదలతో దక్కను ప్రాంతాలకు అధికారిగానున్న మోఅజీమ్ వద్దకు పురుష వేషంలో వస్తుంది. అతని కొలువులోనే ప్రధానోద్యోగిగా ఉన్న మీర్ జుమ్లాతో తన పగను చెప్పు కొంటుంది. మొదటినుంచీ శివాజీని, మో అజీమ్‌నూ అసహ్య భావంతో చూస్తూన్న మీర్ జుమ్లా మద్యపానుడై తూలుతూ ఇరువురు నాట్యకత్తెలతో, సూరత్ సారాయినీ మోఅజీమ్‌ను స్నేహంతో స్వాధీనం చేసుకొనే దురుద్దేశంతోనే శివాజీ పంపిస్తాడు. ఇది ఆ నాటకంలోని ఒక భాగం. ఆ నాట్యకత్తెల పాట, ఆట అయిన చాలా సేపటికి గాని రోషనార రంగ స్థలం మీదకు రాకూడదు. కాని రాక తప్పింది కాదు.

ఆ నాట్యకత్తెల వేషాలను ఇరువురు పురుషులు ధరించారు. అందులో ఒకరు మాస్టరు బసవలింగం. ఈతని నృత్యానికి ముగ్ధులు కాని ప్రేక్షకులుండేవారు గాదు. ఆరోజుల్లో అతని నవ్వే రంగ స్థలంలో వెన్నెల విరిసినట్లుండేది. ఈ ఇరువురూ నృత్యం చేస్తున్నారు. సభ్యులంతా ఆనంద పరవశులై చూస్తున్నారు. ఆ సమయంలో ఒక ఘోరమైన తప్పిదం జరిగింది. బసవలింగం గాక మరో మగవాడు వేసుకున్న ఆడవేషంలో పెట్టుకున్న తలవిగ్గు జడ బరువై వెనక్కు జారింది. అతని తల యొక్కముందు క్రాపింగ్ జుట్టు ఆ విగ్గులోంచి ముందుకు వచ్చేసింది. ఒక్క నిముషంలోనే సగం క్రాపింగ్ బయట పడింది. ఆ నృత్య మైకంలో అతనికది తెలియలేదు. జన మంతా పగలబడి నవ్వుతూ ఈలలు వేస్తూ గోల చేస్తున్నారు. సైడువింగులో ఉన్న నాకు ఆ రసాభాసం అర్థం అయింది. చట్టున రంగస్థలానికి వచ్చేశాను. నృత్యం ఆపించాను. మీర్ జుమ్లాను పిలిచాను. అతడొచ్చాడు. ''చూచితివా మీర్ జుమ్లా! శివాజీ ఎంతటి మోస గాడో! మగాళ్ళకు ఆడవేషాలు వేయించి మో అజీమ్ కళ్ళకు గంతలు కట్టాలని పంపించాడు. ఇదిగో చూడు, వీని తలకట్టు'' అంటూ ఆ జారిపోతున్న విగ్గు యొక్క జడ పట్టుకున్నాను. అది మొత్తమంతా ఊడి చేతిలోకి వచ్చేసింది. చీరకట్టు బోడిక్రాపింగ్ తలతో బిత్తర పోయి నిలబడ్డాడు ఆపురుషుడు. రెండవవాని (బసవలింగం) జడను కూడా పట్టుకొని 'ఏమిరా నీవూ మగవాడివేనా అవునా? కాదా?' అని గద్దించాను. ఇవన్నీ పోర్షనులో లేని ముక్కలు. వానికి ఏమి సమాధానం చెప్పాలో తోచలేదు. నేనే రహస్యంగా చెప్పాను వానితో ''మగవాడినే'' అని చెప్పమని. వాడు భయపడుతూ అట్లే అన్నాడు. భేష్! నీవు నిజం ఒప్పుకున్నందున నీజుట్టు లాగెయ్యకుండా నిన్ను క్షమించి వదిలాను అంటూ మీర్ జమ్లాతో ''వీరిరువురను బందిఖానాలో బంధించండి'' అని ఆజ్ఞ యిచ్చి నాటక కథలో ప్రవేశించాను. ఆ రసాభాసానికి ప్రతిగా నేను జేసిన మరింత రసాభాసం సమయ స్ఫూర్తితో సమసి పోయింది. ఇలాంటివే ఎన్నో నా నాటక రంగ జీవితంలో--శలవు.

## రచయిత పరిచయము

రంగస్థలముపై సమయ స్ఫూర్తి అను వ్యాసాన్ని స్థానం నరసింహారావుగారు రచించారు. ఈ వ్యాసం కృష్ణ పత్రిక వజ్రోత్సవ సంచికలో ప్రచురించబడింది.

స్థానం నరసింహారావు గారు గుంటూరు జిల్లా బాపట్లలో 1902 లో జన్మించారు. 38 సంవత్సరాలు తెలుగు నాటక రంగం మీద దేదీప్య మానంగా వెలుగొంది, 1500 మించి నాటక ప్రదర్శనలలో పాల్గొన్నారు. చిత్రాంగి, మధురవాణి, రోషనార మొదలైన స్త్రీ పాత్రలు వీరి సొమ్ము.

స్థానం నరసింహారావుగారు బళ్ళారి రాఘవ, ధర్మవరపు కృష్ణమాచార్యుల సమకాలికులు. వీరు విమర్శకులు, రచయితలు కూడ. స్థానం నరసింహారావుగారు అద్భుతమైన నటనా చాతుర్యము కలవారు. వీరినటనను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ బిరుదాన్నిచ్చి సత్కరించింది. వీరు 1971 లో మరణించారు.

©KTBS NOT TO BE REPUBLISHED

# అభ్యాసాలు

## I కొత్తపదాలు.

ఉప్పతిల్లు, ఔచిత్యం, ఆపద్ధర్మం, సైడువింగు, కప్పీచక్రం, పరాకాష్ఠ, బందిఖానా, గొడ్డలి పెట్టు.

## II పదాల కర్థాలు.

ఉప్పతిల్లు = జరుగు; ఔచిత్యం = తగిన విధం; రసస్ఫూర్తి = రసానుభవం కలిగించడం; దోహదం = తోడ్పాటు; ఉపేక్షించు = నిర్లక్ష్యంచేయు; విస్మరించు = మరచిపోవు; గొడ్డలి పెట్టు = పెద్ద దెబ్బ; బిత్తర పోవు = బెదరి పోవు; ఆవరించు = చుట్టుకొను; తటపటాయించు = సందేహించు; పాత్రధారి = నటుడు; ఘనరసము = నీళ్లు; రసాభాసం = గందర గోళం; పరాకాష్ఠ = అత్యున్నత స్థితి; గుంజు = లాగు; స్వాధీనం = ఆధీనం; తలకట్టు = క్రాపింగు; బందిఖానా = జైలు, చెరసాల; సమసిపోవు = తొలగిపోవు.

## III నానార్థాలు.

| | | |
|---|---|---|
| ఫలము | = | పండు, ఫలితము |
| స్నేహము | = | నూనె, చెలిమి, మైత్రి |

## IV పర్యాయ పదాలు.

| | | |
|---|---|---|
| బందిఖానా | = | జైలు, చెరసాల, కారాగృహం |
| నీరు | = | జలము, అంబువు |
| ప్లీడరు | = | వకీలు, న్యాయవాది, లాయరు |
| భార్య | = | ఇల్లాలు, గృహిణి, అర్ధాంగి |
| స్త్రీ | = | ఇంతి, నారి, మగువ, మహిళ |

## V వ్యుత్పత్త్యర్థాలు.

| | | |
|---|---|---|
| పాత్రధారి | = | పాత్రను ధరించిన వాడు (నటుడు) |
| ఔచిత్యం | = | ఉచితత్వంతో కూడినది |

## VI వ్యతిరేక పదాలు.

| | | |
|---|---|---|
| శ్రద్ధ | × | అశ్రద్ధ |
| భయం | × | నిర్భయం |

@KTBS NOT TO BE REPUBLISHED

| | | |
|---|---|---|
| ఔచిత్యం | × | అనౌచిత్యం |
| జ్ఞానం | × | అజ్ఞానం |
| దురుద్దేశం | × | సదుద్దేశం |
| ముందు | × | వెనుక |

**VII ప్రకృతి - వికృతులు.**

| | | |
|---|---|---|
| భక్తి | - | బత్తి |
| స్తంభము | - | కంబము |
| వేషము | - | ఏసము |
| ఆజ్ఞ | - | ఆన |
| పద్యము | - | పద్దెము, పద్దియము |

**VIII సంధులు.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| కథానుగుణము | = | కథ | + | అనుగుణము | = | సవర్ణదీర్ఘ సంధి |
| రసాభాసము | = | రస | + | ఆభాసము | = | సవర్ణదీర్ఘ సంధి |
| ఏమయ్యింది | = | ఏమి | + | అయ్యింది | = | ఇకార సంధి |
| ముందడుగు | = | ముందు | + | అడుగు | = | ఉకార సంధి |
| అప్పుడప్పుడు | = | అప్పుడు | + | అప్పుడు | = | ఉకార సంధి |
| మహారణ్యం | = | మహా | + | అరణ్యం | = | సవర్ణదీర్ఘ సంధి |
| నీకేల | = | నీకు | + | ఏల | = | ఉకార సంధి |
| ప్రధానోద్యోగి | = | ప్రధాన | + | ఉద్యోగి | = | గుణ సంధి |

**IX సమాసాలు.**

| | | | | |
|---|---|---|---|---|
| మహారణ్యము | - | గొప్పదైన అరణ్యము | - | విశేషణ పూర్వ పద కర్మధారయ సమాసం |
| తులసీదళం | - | తులసి యొక్క దళం | - | షష్ఠీ తత్పురుష సమాసం |
| చీరకట్టు | - | చీరయొక్క కట్టు | - | షష్ఠీ తత్పురుష సమాసం |
| రాయీరప్పా | - | రాయియు మరియ రప్పయు | - | ద్వంద్వ సమాసం |

@KTBS NOT TO BE REPUBLISHED

**X కింది వాటిని జతపరచుము.**

| అ | ఆ |
|---|---|
| కృష్ణుడు | ఆడవేషం |
| హరిశ్చంద్రుడు | తులసీదళం |
| రుక్మిణి | త్రాసు |
| బసవలింగం | వేట |

**XI కింది వాటిని సొంత వాక్యాలలో ఉపయోగించండి.**

పొరబాటు

అశ్రద్ధ

బాధ్యత

మోసగించు

సమర్థించు

పరాకాష్ఠ

బిత్తర పోయి

@KTBS
NOT TO BE REPUBLISHED

**XII కింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానా లివ్వండి.**

1. నాటకాల్లో తప్పులు దొర్లడానికి కారణమేమి?
2. 'రోషనార' నాటకంలోని పాత్రల పేర్లను తెలపండి.
3. హరిశ్చంద్రుని భార్య పేరేమి?
4. రుక్మిణీ త్రాసులో ఏమి వేసింది?
5. మోఅజీమ్ వద్దకు పురుష వేషంలో ఎవరు వచ్చారు?

**XIII కింది ప్రశ్నలకు వివరంగా సమాధానాలు రాయండి.**

1. నాటక ప్రదర్శనలో నటులకుండ వలసిన మెలకువలు ఎట్టివి?
2. హరిశ్చంద్ర నాటకంలో చోరగుడి హనుమంతరావు చూపిన సమయ స్ఫూర్తి ఎటువంటిది?
3. కృష్ణతులాభారం నాటకంలో రసాభాసకు కారణం ఏమిటి?
4. రోషనార నాటకంలో రసాభాస పరిస్థితిని స్థానం వారు ఎలా సరిదిద్దారు?
5. మీ నిజ జీవితంలో సమయ స్ఫూర్తిని ప్రదర్శించిన సన్నివేశాన్ని తెల్పండి.

## XIV సందర్భ సహిత వ్యాఖ్యలు.

1. దేవీ! ఇది మహారణ్య ప్రాంతము. రాయారప్పా కాలికి తగులు చుండును.
2. అక్కా, రుక్మిణి దేవీ! మన భర్తకు ఇలాంటి పరిస్థితి పట్టినది గదా అన్న నీ ఆవేదనలో, నీ ధ్యానము నిలకడ తప్పినట్లుంది.
3. ఇంక ఆదళమే వేస్తే మన కృష్ణుడు మనకంద కుండా అంతరిక్షంలోనికి ఎగసి పోతాడేమో
4. చూచితివా మీర్ జుమ్లా! శివాజీ ఎంతటి మోసగాడో!
5. ఏమిరా నీవూ మగ వాడివేనా అవునా? కాదా?
6. భేష్! నీవు నిజం ఒప్పుకున్నందున నీజుట్టు లాగెయ్య కుండా నిన్ను క్షమించి వదిలాను.

## XV ఖాళీలను పూరింపుము.

1. హరిశ్చంద్రుడు వేటకు ______________ సమేతుడై బయలువేరి నట్లుగా రంగస్థలానికి వస్తాడు.
2. బేలా! ధనుర్బాణ పాణినై నీచెంత నేనుంటిని గదా, నీకేల______________
3. రుక్మిణి భక్తి భావంతో ______________ తెచ్చి కృష్ణుడు కూర్చున్న తక్కెడలో గాక రెండవ దానిలో ఉంచింది.
4. రోషనార ______________ పై పగ సాధించే పట్టుదలతో మో అజీమ్ వద్దకు పురుషవేషంలో వస్తుంది.
5. వీరిరువురను ______________ లో బంధించండి.

NOT TO BE REPUBLISHED @KTBS

## XVI విద్యార్థులకు సూచనలు.

వివిధ సాంఘిక, పౌరాణిక నాటకాలను గురించి తెలుసు కోండి. ఆ నాటకాల్లోని మీకు నచ్చిన పాత్రలను అభినయించడం అలవాటు చేసుకోండి.

## XVII ఉపాధ్యాయులకు సూచనలు.

తిరుపతి వేంకటకవులు, గురజాడ, కాళ్ళకూరి నారాయణ రావు, పానుగంటి లక్ష్మీ నరసింహారావు మొదలైన గొప్ప నాటక రచయితల గురించి, వారు రాసిన నాటకాల గురించి విద్యార్థులకు తెలియ జేయండి.

## XVIII కార్యాచరణం

శ్రీకృష్ణరాయభారం నాటకంలో పాత్రలను సేకరించి, నాటకాన్ని ప్రదర్శించండి.

*********

# 5. జానపద కళారూపాలు

డాక్టర్ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

L1S2J2

( జానపద సంస్కృతి చాలా ప్రాచీన మైంది, ఉన్నత మైంది, కళాత్మకమైంది. రానురాను మనలో నాగరికత పెరిగి జానపద కళలమీద మక్కువ తగ్గింది.

ఇందువల్ల సరళ సుందరమైన ఎన్నో జానపద కళలు నేడు నామమాత్రంగా మిగిలి పోయాయి. ఇప్పుడిప్పుడే మళ్ళీ వీటి విలువ గుర్తించబడి, వీటి పునరుజ్జీవనానికి కృషి జరుగుతోంది. వివిధ జానపద కళల గురించి ఈ పాఠం ద్వారా తెలుసుకుంటారు.)

తెలుగు దేశంలో ఉన్నన్ని జానపదకళారూపాలు భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేవని చెప్పడం అతిశయోక్తికాదు.

జనపదం అంటే జనులు నివసించే పల్లెటూరు. యుగయుగాలుగా వారుపాడుకునే పాటలని జానపద గేయాలనీ, వారు ప్రదర్శించే కళారూపాలను జానపద కళారూపాలనీ పెద్దలు నిర్వచించారు.

75 సంవత్సరాల క్రితం ఏర్పడి, ప్రజాజీవితంలో పూర్తి స్థానాన్ని సంపాదించిన సినిమారంగము, అంతకు నూరు సంవత్సరాలకు పూర్వమే ఏర్పడి అజరామరంగా వెలుగొందిన నాటక రంగానికి పూర్వ రూపాలైన జానపద కళారూపాలు ఆయారాజుల పరిపాలనలో జానపద ప్రజాసామాన్యాన్నంతా అలరించి వారిని సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానికంగా తీర్చిదిద్ది వారిజీవితంలో పెనవేసుక పోయినది నాటి నేటి జానపద కళారూపాలే.

**కురవంజి :**



© KTBS NOT TO BE REPUBLISHED

ఆంధ్రుల మొట్టమొదటి కళారూపం, దృశ్యకావ్యం, కురవంజి. అరణ్యాలలో నివసించే చెంచులు, కోయలు, కురవలు ఈ ప్రదర్శనాన్ని ప్రదర్శించేవారు. కురవంజి అనగా ఒక నృత్యవిశేషంతో కూడిన అడుగు. కురవలనే వారి అడుగు కాబట్టి దానిని కురవంజి లేక కొరవంజి అనిపిలుస్తూ, వచ్చారు. పుణ్యక్షేత్రాలుగా ఉన్న తిరుపతి, మంగళగిరి, శ్రీశైలం, భద్రాద్రి, సింహాచలం మొదలైన యాత్రాస్థలాల్లో యాత్రికుల వేడుకార్థం పురాణాలు పుణ్యక్షేత్రాలు, మహాత్మ్యాలు ప్రదర్శించేవారు.

**యక్షగానం :**



మన ప్రాచీన కళారూపాల్లో అతి ప్రాచీనమైనది యక్షగానం. జక్కులనేవారు ఈ యక్షగానాలను ప్రదర్శించడం వల్ల జక్కు శబ్దం యక్షుగా మారి జక్కులవారి ప్రబంధానికి యక్షగానం అనిపేరు వచ్చింది. దక్షిణ దేశంలో యక్షగానాలు వర్ధిల్లాయని పాల్కురికి సోమనాథుడు ''పండితారాధ్య చరిత్ర''లో ఉదాహరించాడు. యక్షగానాలు కాకతీయ సామ్రాజ్యంలో బహు జనాదరణ పొందాయి. 14వ శతాబ్దం చివరలోనూ, 15వ శతాబ్దం ప్రారంభంలోనూ ఉన్న యక్ష గానాలను గురించి శ్రీనాథుడు పొగిడాడు. విజయనగర రాజుల కాలం లోనూ తంజావూరు ఆంధ్ర రాజుల కాలంలోనూ ఈ యక్షగానాలు వర్ధిల్లాయి. ఈ నాటికీ తంజావూరు సరస్వతీ మహల్‌లో 400 యక్షగానాలు తాళపత్రాల మీద ఉన్నాయి.

**వీధినాటకాలు:**

ఒకే పాత్ర ఆడుతూ, పాడుతూ, కథవినిపించే దశ నుంచి ఒక్కొక్క పాత్రను ఒక్కొక్కవ్యక్తి ధరించి, నటించే దశకు పరిణతి చెందిన యక్షగాన ప్రబంధ రూపాంతరమే వీధి నాటకం. దీనిని యక్షగాన నాటకమని, వీధి భాగవతమని, బయలాటని కూడ అంటారు. ఇది సంగీత నృత్య నాటకం. 16వ

NOT TO BE REPUBLISHED

శతాబ్దం లోనే వీధినాటకాలు ప్రారంభ మయ్యాయి. యక్షగానం రూపాంతరమే వీధినాటకం. కాకతీయుల కాలంలో ప్రదర్శించిన క్రీడాభిరామం వీధినాటకమే. వీధి నాటకాన్ని ఎక్కువ ప్రచారంలోకి తీసుకువచ్చిన వారు విజయ నగరంలోనూ, తంజావూరులోనూ వీధి నాటకాలను విరివిగా ప్రదర్శించేవారు. మేలటూరు, శూల మంగళం, అచ్యుతాపుర అగ్రహారం మొదలైన ప్రాంతాల్లోను, రాయలసీమలో కోటకొండ, కపట్రాళ్ళ కళాకారులూ, గోల్కొండ నవాబుల కాలంలో ఉన్న అక్కన్న , మాదన్న భాగవత దళం వీధినాటకాలను విరివిగా ప్రచారం చేసింది. ఆంధ్రప్రదేశమంతటా కూచిపూడి వారి వీధి నాటకాలు ప్రదర్శించ బడ్డాయి.

### తోలుబొమ్మలాటలు:

ఒక దేశ సంస్కృతి మరో దేశానికి వ్యాపించినట్లు ఈ తోలుబొమ్మలాటలు ఆంధ్ర దేశానికి మహారాష్ట్రదేశం నుంచి దిగుమతి అయినాయి. ఈ తోలుబొమ్మలాటలు తూర్పు చాళుక్య రాజుల కాలంలోనూ, పల్నాటి వీరుల కాలంలోనూ, రాయల కాలములోనూ ఎక్కువగా అభివృద్ధి పొందాయి. బొమ్మలాటలను జంగంవారు , దేవాంగులు, అరకాపులు మొదలైనవారు ఈనాటివరకు ఆడుతున్నారు. బొమ్మలాటలలో రామాయణం, మహాభారతం, ఉషాపరిణయం, హరిశ్చంద్ర, గయోపాఖ్యానం, రంగనాథ రామాయణం మొదలైనవి ఎంతో జనరంజకంగా ప్రదర్శింపబడుతాయి. లలిత కళలన్నీ ఈ కథలో ఇమిడి ఉన్నాయి. తెల్లని తెరవెనుక ఆముదపు దీపాల వెలుతురులో రంగులతో చిత్రించిన తోలు బొమ్మలను ఆడిస్తూ, పాడుతూ, కథ చెబుతూ, మధ్య మధ్య హాస్యాన్ని పురికొలిపే జుట్టు పోలిగాడు, బంగారక్క, అల్లాటప్పగాడు, కేతిగాడు, మొదలైన హాస్యపాత్రల ద్వారా కడుపుబ్బ నవ్విస్తారు. ఈ విధంగా తోలు బొమ్మల గురించి ఎంతైనా రాయవచ్చు.

### పగటి వేషాలు:

ఒకనాడు భారత దేశంలో సామంతరాజులు, స్వతంత్ర హిందూ, ముస్లింరాజుల పాలనలో గూఢచారులుగా వేషాలు ధరించడం, కోటలో జొరబడి రాజులను వంచించడం, చీరల వర్తకులుగాను, గాజులశెట్టి వేషాలతోను కురవంజి వేషాలతోను ప్రవేశించి, రాజుల గుట్టు రట్టుల తెలుసుకొని యుద్ధం ప్రకటించేవారు. పగటి వేషాల ద్వారా సంఘంలో ఉండే మూఢ నమ్మకాలనూ, దోపిడీ గాండ్లనూ, లంచగొండులనూ హాస్య ధోరణిలో బట్ట బయలు చేసేవారు. వీరు పగలే వేషాలు ధరించి, బజారులు తిరుగుతూ కూడలిలో నిలబడి వారి ప్రజ్ఞాపాటవాలను వివరించేవారు.

### జంగం కథలు

ఈ నాటికీ ప్రచారంలో ఉన్న బుర్రకథ కళా రూపానికి పూర్వ రూపం తందాన కథలనీ, డక్కీ కథలనీ, జంగం కథలనీ, మరాఠీ కథలనీ, తుంబుర కథలనీ, బుర్రకథలనీ ప్రచారంలో ఉండేవి. ధేనువుకొండ వెంకయామాత్యుడు రచించిన పౌరాణిక కథలను దొడ్డాగపు వెంకటస్వామి ఎంతో ప్రచారంలోకి తీసుకు వచ్చాడు.

NOT TO BE REPUBLISHED ©KTBS

### హరికథలు :

ఒకే వ్యక్తి  మూడు గంటల కాలం కథాకాలక్షేపంతో ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేసే అత్యుత్తమ కళారూపం హరికథ. కళారూపాలన్నిటిలోనూ ప్రముఖ స్థానాన్ని అలంకరిస్తున్న హరికథలో మధురగానం, లయ, తాళం, నృత్యం, వాచకం, అభినయం మొదలైనవి తాండవిస్తూ ఉండేవి. ఈ కథా కాలక్షేపానికి పితామహుడు శ్రీ అజ్జాడ ఆదిభట్ల నారాయణ దాసుగారు. ఈనాడు ఆయన ఏకలవ్య శిష్యులైన దాదాపు 50 మంది హరికథకులున్నారు. హరికథా నిర్వహణ అష్టావధానం లాంటిది.

### కోలాటనృత్యం

తెలుగు దేశపు జానపద కళారూపాలలో కోలాటం అతి ముఖ్యమైనది. పాల్కురికి సోమనాథుడు ఈ కోలాటాన్ని గురించి ''కోలాట గొడియ'' అని వర్ణించాడు. భక్తిరస ప్రధానమైన ఈ కళారూపంలో కూర్చొని, నిలబడి, ఎగురుతూ, గిర్రుగిర్రున తిరుగుతూ ఒకే రంగు తలపాగా చుట్టి, నడుముకు కట్టు బిగించి, పంచలు ఎగగట్టి, కాళ్ళకు గజ్జెలు కట్టి కోలాటపు చిరుతలతో అత్యద్భుతంగా గుండ్రంగా తిరుగుతూ కోలాటం వేస్తారు.

### చెక్క భజన:

పల్లెల్లో పనిపాటలు లేని తీరిక సమయాల్లో దేవుని స్తంభాలు పట్టుకుని భక్తి తత్వంతో భజనలు చేస్తారు. దాదాపు 20 మందిగల ఈ బృందం పాడుతూ, ముఖంలో అభినయాన్ని, చెక్కలతో తాళాన్ని గజ్జలు కట్టిన తాళ్ళతో నృత్యాన్నీ ఉద్ధృతంగా నడుపుతారు.

పిచ్చికుంటలవారు:

ఆయా వంశాల గోత్ర నామాలను వల్లించే వీరు పల్నాటి వీరచరిత్ర, కాటమరాజు చరిత్ర, ఖడ్గ తిక్కన మొదలైన వీరకథలను చెబుతూ ఉంటారు. వీరి కథల్లో శృంగారం, వీర, కరుణ రసాలకు ఎక్కువ అవకాశం ఉంది. హుందా తలపాగాలతో ఒక చేతిలో కత్తిని మరో చేతిలో డాలునూ, కాళ్ళకు గజ్జెలనూ ధరించి, వీరణ వాయిద్యాలతో పాటు శృతి, తిత్తి ఉంటాయి. ఈ కథలు ఎక్కువ వీరరస ప్రధానాలైనవి.

ఈ విధంగా తెలుగువారి ప్రజా జీవితంలో అనేక రూపాలు పుట్టి పెరిగాయి. ఆంధ్రుల కళా సంస్కృతులకు పట్టు కొమ్మలై మెరిశాయి. పైన ఉదహరించినవే కాకుండా, రమారమి నూరు పైన ఇతర కళారూపాలు వేరువేరు కాలాల్లో అభివృద్ధి చెందాయి.

### రచయిత పరిచయం:

ఈ వ్యాస రచయిత డాక్టర్ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి గారు గుంటూరు జిల్లా లింగాయపాలెం గ్రామంలో 1916 లో వెంకయ్య, సౌభాగ్యమ్మలకు జన్మించారు. వీరు జాతీయోద్యమాల్లో పాల్గొని చాలాసార్లు జైలుశిక్ష అనుభవించారు. ప్రజానాట్యమండలి స్థాపకుల్లో ఒకరైన వీరు బుర్రకథ, జముకులకథ, హరికథ, వీధి నాటకం మొదలైన జానపద కళల్లో చక్కని శిక్షణ పొంది ఆంధ్రదేశ

© KTBS NOT TO BE REPUBLISHED

మంతటా, ఆంధ్రేతరప్రాంతాల్లో కూడా వందలకొలదీ ప్రదర్శనలు ఇచ్చారు. రంగస్థల కళాకారులు గానేకాదు సినిమా నటులుగా కూడా వీరి పాత్ర తక్కువేమీ కాదు. వీరు జానపద నాటక కళల గురించి 200 పైగా వ్యాసాలు రాశారు. ''ఆంధ్రనాటకరంగ చరిత్ర'' ఆంధ్రప్రదేశ ప్రభుత్వంవారి బహుమతి పొందింది. కళాప్రపూర్ణ, గౌరవ డాక్టరేట్, తెలుగు భాషాసమితి అవార్డు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, సంగీత నాటక అకాడమీ అవార్డులతో పాటు అనేక గౌరవ పురస్కారాలు వీరికి దక్కాయి.

## అభ్యాసాలు

### I కొత్తపదాలు:

జానపదం, కళారూపాలు, యక్షగానం, తాళపత్రాలు, వీధినాటకం, అజరామరం, కురవంజి, తోలుబొమ్మలాట, పగటివేషం, మూఢనమ్మకం, అష్టావధానం, పట్టుగొమ్మ, బట్టబయలు, దేశదిమ్మరులు, నృత్యం, కాలక్షేపం.

### II అర్థాలు:

అతిశయోక్తి = గొప్పగా చెప్పడం; పుణ్యక్షేత్రం = పుణ్యస్థలం; తాళపత్రాలు = తాటాకులు; నృత్యం = నాట్యం; నిర్వచించుట = చెప్పుట; అజరామరం = శాశ్వతం; వేడుకార్థం = సంతోషానికి.

### III క్రింది ప్రశ్నలకు ఒకటి, రెండు పంక్తుల్లో జవాబులు రాయండి.

1. జానపదం అంటే ఏమిటి?
2. జానపద కళలు ప్రజానీకాన్ని ఎలా తీర్చిదిద్దాయి?
3. దేన్ని కురవంజి అంటారు?
4. ఏ కళ కాకతీయుల కాలంలో జనాదరణ పొందింది?
5. వీధి నాటకం అంటే ఏమిటి?
6. వీధి నాటకాన్ని ఎక్కువ ప్రచారంలోకి తెచ్చింది ఎవరు?
7. మహారాష్ట్రం నుంచి దిగుమతి అయిన జానపద కళలేవి?
8. ఈనాటికీ తోలుబొమ్మలాటలను ఎవరు ఆడుతున్నారు?
9. తోలు బొమ్మలాటలోని హాస్యపాత్రలేవి?
10. జంగమ కథల కున్న ఇతర పేర్లేవి?
11. హరికథకు పితామహుని లాంటివారు ఎవరు?

© KTBS NOT TO BE REPUBLISHED

**IV కింది ప్రశ్నలకు రెండు, మూడు వాక్యాలలో జవాబులురాయండి.**

1. వీధినాటకాల గురించి రాయండి.
2. తోలుబొమ్మలాటల్లో ఏయే కథలను ప్రదర్శించే వారు?
3. చెక్క భజన గురించి రాయండి.
4. పిచ్చికుంటుల వారి వేషధారణ గురించి తెల్పండి.

**V కింది ప్రశ్నలకు పది పంక్తుల్లో జవాబులు రాయండి.**

1. హరికథ, కోలాట నృత్యం గురించి రాయండి.
2. వీధి నాటకాలు, పగటి వేషాల గురించి రాయండి.

**VI కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. జానపదం అంటే ________________ నివసించే పల్లెటూరు.
2. ఆంధ్రుల మొట్ట మొదటి కళారూపం ________________
3. ________________ ప్రబంధ రూపాంతరమే వీధినాటకం.
4. ఒకేవ్యక్తి ________________ గంటల పాటు కథాకాలక్షేపం చేసే అత్యుత్తమ కళారూపం ________________
5. ఈ కథా కాలక్షేపానికి పితామహుడు ________________

**VII కింది వాటిని జతపరచండి.**

| అ | ఆ | |
|---|---|---|
| 1. శ్రీశైలం | ఆదిభట్ల నారాయణదాసు | (   ) |
| 2. యక్షగానం | వీధినాటకము | (   ) |
| 3. హరికథాపితామహుడు | పండితారాధ్యచరిత్ర | (   ) |
| 4. క్రీడాభిరామము | పుణ్యక్షేత్రం | (   ) |
| 5. పాల్కురికి సోమనాథుడు | జక్కులవారి ప్రబంధం | (   ) |

**VIII నానార్థాలు**

వాణి = సరస్వతి, పలుకు

క్షేత్రం = పుణ్యస్థలం, పొలం

యుగం = జంట, కృతాదియుగాలు

దళం = గుంపు, ఆకు

@KTBS NOT TO BE REPUBLISHED

**IX పర్యాయపదాలు**

సరళం - సులభం, తేలిక

రాజు - ప్రభువు, భూపతి

ఉక్తి - పలుకు, మాట

నూరు - శతం, వంద

**X ప్రకృతి - వికృతి**

శబ్దం - సద్దు

వేషం - వేసం

స్తంభం - కంబం

శృంగారం - సింగారం

**XI గుంపునకు చెందని పదాన్ని గుర్తించండి**

1. కురవంజి యక్షగానం వీధినాటకం సినిమా

2. శ్రీశ్రీ అక్కన పోతన శ్రీనాథుడు

3. నవ్వు లయ తాళం రాగం

XII కింది పదాలను సొంతవాక్యాల్లో ఉపయోగించండి.

అలంకరించు, ప్రదర్శించు, జనరంజకం, పురికొల్పు, బట్టబయలు, పట్టుకొమ్మ

**XIII వ్యతిరేక పదాలు**

ప్రాచీనం x అర్వాచీనం

ఉత్తమం x అధమం

పుణ్యం x పాపం

**XIV వివరణ**

అష్టావధానం-ఇదొక అపురూప సాహిత్య ప్రక్రియ

ఒకే కాలంలో ఎన్నో అంశాలపైన మనస్సును ఏకాగ్రతలో ఉంచడమే 'అవధానం.' ఒక వ్యక్తి ఎనిమిది మంది పృచ్ఛకులు అడిగే ప్రశ్నలకు ఆశువుగా పద్యరూపంలో తగిన సమాధానాలు ఇవ్వడమే అష్టావధానం.

NOT TO BE REPUBLISHED ©KTBS

**XV కింది పదాలను విడదీయండి.**

| | |
|---|---|
| అజరామరం | జాతీయోద్యమం |
| బయలాట | అత్యుత్తమ |
| దేవాంగులు | క్రీడాభిరామం |
| గయోపాఖ్యానం | భద్రాద్రి |

**XVI కిందిపదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసాల పేర్లు తెల్పండి.**

| | |
|---|---|
| జానపద గేయాలు | బయలాట |
| కళారూపాలు | దేశభక్తి |
| పుణ్యక్షేత్రం | హాస్యపాత్రలు |

**XVII విద్యార్థులకు సూచనలు.**

* విద్యార్థులు జానపద కళారూపాలను చూడటం అలవాటు చేసుకోవాలి. వాటిని గౌరవించాలి.
* జానపద గేయాలను సేకరించి పాడుకోవాలి.

**ఉపాధ్యాయులకు సూచనలు**

* జానపద కళారూపాలను ప్రదర్శించడానికి వీలు కల్పించి విద్యార్థులు చూసేందుకు అవకాశం కల్పించాలి.
* అష్టావధానం గురించి తెలపాలి. అవధానం జరిగే చోటుకు విద్యార్థులను తీసుకెళ్ళాలి.

**XVIII కార్యాచరణం**

మీకిష్టమైన జానపద కళలను ఎన్నుకొని ప్రోత్సహించండి.

********

The powers of the mind should be concentrated and the mind turned back upon itself; as the darkest places reveal their secrets before the penetrating rays of the sun, so will the concentrated mind penetrate its own innermost secrets.

***- Swami Vivekananda***

© KTBS NOT TO BE REPUBLISHED